Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 13 Issue No :13 | బుధవారం Wednesday | డిసెంబర్ 10, 2025 10 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి

పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

కోల్‌కతా : వందేమాతరం గేయ రచయిత బకించంద్ర ఛటోపాధ్యాయని పార్లమెంటులో 'బంకిం దా' అని పిలిచి ప్రధాని మోడీ ఆయనను అవమానించారు. ఆయనను అవమానించినందుకు ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. ఆమె కూచ్ బెహార్ జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. 'దేశం స్వాతంత్ర్యం సాధించే సమయానికి ప్రధాని పుట్టలేదు.

- మిగతా 2లో..

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం



## రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటో మ్యుటేషన్

- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు.

సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

2 పేజీలో..

## ఓటు హక్కు వివాదంలో సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

పౌరసత్వం పొందకముందే ఓటర్ జాబితాలో సోనియా పేరు

- తప్పుడు పత్రాలతో ఓటుహక్కు పొందారని ఆరోపణ
- వివరణ ఇవ్వాలంటూ సోనియాకు ఢిల్లీ కోర్టు ఆదేశం



న్యూఢిల్లీ : భారత పౌరసత్వం రాకముందే కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ సోనియా గాంధీ ఓటు హక్కు పొందారన్న వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సోనియా గాంధీకి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సెషన్స్ కోర్టు నోటీసులు జారీ చేసింది. సోనియా గాంధీకి ఓటు హక్కు విషయంలో దాఖలైన పిటిషన్ విచారణకు స్వీకరించిన కోర్టు.. వివరణ ఇవ్వాలంటూ తాజాగా సోనియాను ఆదేశించింది.

భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే సోనియా గాంధీ ఓటరుగా నమోదు చేసుకున్నారని పిటిషనర్ ఆరోపించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. దీంతో తాజాగా సోనియా గాంధీతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన కోర్టు.. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

**ఏమిటీ వివాదం..** ఇటలీ పౌరురాలైన సోనియా గాంధీ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతో వివాహం తర్వాత భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని పొందారు.

2 పేజీలో..



## పరకామణి చోరీ కేసు

హైకోర్టుకు సిఐడి అదనపు నివేదిక

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారంపై హైకోర్టుకు సిఐడి అదనపు నివేదిక ఇచ్చింది. నిందితుడు రవికుమార్ విదేశీ కరెన్సీని చోరీ చేస్తూ అడ్డంగా దొరికిన కేసును లోక్ అదాలత్ వద్ద రాజీ చేయడంపై హైకోర్టుకు అదనపు నివేదిక సమర్పించింది.

- మిగతా 2లో..

## పీఆర్, ఆర్డీ ఉద్యోగులతో నేడు పవన్ భేటీ



- మంగళగిరిలో 'మాటామంతీ' కార్యక్రమం ఏర్పాటు
- అవినీతి రహిత పాలనపై ఉద్యోగులకు దిశానిర్దేశం
- గ్రామీణ సేవల మెరుగుకు సలహాలు స్వీకరించనున్న పవన్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఏపీ ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్యోగులతో నేరుగా చర్చించేందుకు సిద్ధమయ్యారు. నేడు (బుధవారం) మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్ (పీఆర్), గ్రామీణాభివృద్ధి (ఆర్డీ) శాఖల ఉద్యోగులతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ స్థాయిలో అవినీతికి తావులేని, పారదర్శకమైన పాలన అందించేందుకు ఉద్యోగులంతా సహకరించాలని ఈ సమావేశంలో ఆయన కోరనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో సుమారు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే.

2 పేజీలో..

## ఇండిగోపై కఠిన చర్యలు తప్పవు..



- నిబంధనలు పాటించని ఏ సంస్థను ఉపేక్షించేది లేదు
- మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇండిగో వైఫల్యాలపై కేంద్రం కఠిన వైఖరి
- ప్రణాళికా లోపాలను ఉపేక్షించేది లేదన్న మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఇప్పటికే ప్రయాణికులకు రూ.750 కోట్లకు పైగా రిఫండ్
- రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించిన డీజీసీఏ
- మంత్రి ప్రకటన తర్వాత సభ నుంచి విపక్షాల వాకౌట్

2 లో

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :

దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని, అయితే ప్రణాళికా లోపాల కారణంగా ప్రయాణికులకు కలిగించిన తీవ్ర ఇబ్బందులకు సంస్థను బాధ్యుల్ని చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలు పాటించని ఏ ఎయిర్‌లైన్స్ సంస్థను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ఈ సంక్షోభం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీ చేసిందని, దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని మంత్రి తెలిపారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇండిగో తన రోజువారీ సర్వీసుల్లో 5 శాతం కోత విధించాలని డీజీసీఏ ఆదేశించింది. షెడ్యూళ్లను సమర్థంగా నిర్వహించడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇప్పటికే ప్రయాణికులకు రూ. 750 కోట్లకు పైగా రిఫండ్ చేసినట్లు ఇండిగో తెలిపిందని రామ్మోహన్ నాయుడు సభకు వివరించారు.



## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

హెూం మంత్రి అనిత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత అన్నారు. మంగళవారం సచివాలయంలో హెూం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి అనిత భరోసానిచ్చారు.

## ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్
- విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు.

- మిగతా 2లో..



## అపరిశుభ్రతే అసలు జబ్బు... ప్రజల్లో చైతన్యం పెంచాలి

- స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్యనిపుణులతో టాస్క్‌ఫోర్స్
- ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు
- డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల
- సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో..

## అక్కడకు వెళ్లవద్దు

అయ్యప్ప భక్తులకు కేరళ అటవీ అధికారుల కీలక సూచన

- ఉరళ్‌కుళి జలపాదాన్ని సందర్శించవద్దని సూచన
- వన్యప్రాణుల దాడులు, తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్న అధికారులు
- భక్తుల భద్రత దృష్ట్యా సన్నిధానం సూచన జారీ చేసిన స్పెషల్ డ్యూటీ రేంజ్ ఆఫీసర్

కేరళ : శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లే స్వాములు, భక్తులకు కేరళ అటవీ శాఖ అధికారులు ముఖ్యమైన సూచనలు చేశారు. వన్యప్రాణుల దాడులు, ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నందున ఆలయం సమీపంలోని ఉరళ్‌కుళి జలపాతాన్ని సందర్శించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు, ఆ ప్రాంతంలోని భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, భక్తుల భద్రత దృష్ట్యా సన్నిధానం స్పెషల్ డ్యూటీ రేంజ్ ఆఫీసర్ అరవింద్ బాలకృష్ణన్ ఈ సూచనలు జారీ చేశారు.

వివరాలు 2లో..



# రెవెన్యూ సేవలు మరింత సులభతరం



మొదటి పేజీ తరువాయి

ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

**రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక**

ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం**

'మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

**రెవెన్యూ శాఖలో 86 శాతం వివాదాలు పరిష్కారం**

గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు ఉన్నాయని, ఎవరైనా అర్జీల పరిష్కారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తే... ఆ ఫిర్యాదులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తమ భూముల వివరాలు తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలు కాగా... ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు మాత్రం 22ఏ నుంచి తొలిగించనున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## సంపాదకీయం

# గుదిబండగా మారిన వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఝులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్



వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

## ఐటీ, మౌలిక సదుపాయాలకు

# మద్దతివ్వండి



ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.



# ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి

అయినప్పటికీ బెంగాల్‌లోని సాంస్కృతిక చిహ్నాలలో ఒకరిని ఉద్దేశించి సాధారణంగా ప్రసంగించాలని ఎంచుకున్నారు. మీరు అతనికి ఇవ్వాల్సిన కనీస గౌరవం కూడా చూపించలేదు. దీనికి మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

కాగా, సోమవారం వందేమాతరం గేయం 150వ వార్షికోత్సవం సందర్భంగా పార్లమెంటులో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభలో మాట్లాడుతూ ఆ గేయ రచయిత బకించంద్ర ఛటోపాధ్యాయని బంకిం దా అని సంబోధించారు. దీనికి సభలోనే టిఎంసి ఎంపి సౌగత రారు వ్యతిరేకించారు.

## ఇండిగోపై కఠిన

# చర్యలు తప్పవు...

ఈ నెల 5 నుంచి 15 వరకు రద్దయిన విమానాల రిఫండ్లు, బ్యాగేజీ సమస్యలు మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రయాణికులను ఆదుకోవడానికి విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధించిందని, ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా రీబుకింగ్‌లు చేశారని తెలిపారు. పైలట్లు, సిబ్బంది రోస్టరింగ్ నిబంధనల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మంత్రి ప్రకటన అనంతరం కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దేశంలో పటిష్ఠమైన, ప్రయాణికులే ప్రథమ ప్రాధాన్యతగా ఉండే విమానయాన రంగాన్ని



నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.



### పరకామణి చోరీ కేసు

## హైకోర్టుకు సిఐడి అదనపు

# నివేదిక

అయితే, దీనికి సంబంధించిన మరో 2 సెట్లను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్‌కు సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నివేదిక ఆధారంగా లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం చట్టబద్ధత అవునా, కాదా ? అని హైకోర్టు తేల్చనుంది. ఇందుకోసం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

# అక్కడకు వెళ్లవద్దు

మొదటి పేజీ తరువాయి

అయ్యప్ప సన్నిధానానికి అటవీ మార్గం గుండా వెళ్లే కొందరు భక్తులు ఉరళ్‌కుళి జలపాతం వద్ద స్నానం చేసి స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్నారని బాలకృష్ణన్ తెలిపారు. పండితవాళనికి సుమారు 400 మీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతం వద్ద ఇటీవల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం ఈ ప్రాంతంలోకి ప్రవేశం పూర్తిగా నిషేధించబడిందని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తూ ఉంటుందని, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఈ జలపాతానికి దూరంగా ఉండాలని భక్తులకు సూచించారు. జలపాతానికి వెళ్లే మార్గం జారే స్వభావం కలిగి ఉండటం వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి, శబరిమల వచ్చే భక్తులు ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### ఓటు హక్కు వివాదంలో సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

అంతకుముందే.. అంటే 1980 నాటికే ఢిల్లీ ఓటరు జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని పిటిషనర్, బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. భారత పౌరసత్వం పొందకముందే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ఎన్నికల చట్టాల ఉల్లంఘనేనని విమర్శిస్తున్నారు. ఓటు హక్కు కోసం సోనియా గాంధీ నకిలీ పత్రాలు సమర్పించి ఉండొచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 1980లో సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చిన తర్వాత తిరిగి 1982లో తొలగించారని, ఆపై 1983 జనవరిలో తిరిగి ఓటరు జాబితాలో చేర్చారని పిటిషనర్ ఆరోపించారు.



# పీఆర్, ఆర్డీ ఉద్యోగులతో నేడు పవన్ భేటీ



ఇదిలా ఉండగా, గ్రామీణాభివృద్ధి శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం పదోన్నతులు, వేతనాల పెంపుతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన సంవత్సర కానుకగా సంక్రాంతి నాటికి ఈ ప్రయోజనాలను వారికి అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ భేటీలో అన్ని కేడర్ల ఉద్యోగులతో పవన్ స్వయంగా మాట్లాడి, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎలాంటి విధానాలు అవలంబించాలనే దానిపై వారి అభిప్రాయాలు, సలహాలు తీసుకోనున్నారు. క్షేత్రస్థాయిలో పాలనను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# అపరిశుభ్రతే అసలు జబ్బు...ప్రజల్లో చైతన్యం పెంచాలి

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడినవారికి అందుతోన్న వైద్య సాయంపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని సీఎంకు అధికారులు వివరించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 కేసుల్లోనూ కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని... స్క్రబ్ టైఫస్ వల్లనే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆ 9 మంది చనిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. ప్రజలు స్క్రబ్ టైఫస్ భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని...వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని... ఈ వ్యాధికి సంబంధించిన కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిస్సాలలో 7 వేలు చొప్పున కేసులు ఉన్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.....స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ టాస్క్ ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**48 శాతం తగ్గిన సీజనల్ వ్యాధులు :** రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది కాలంగా తీసుకున్న ముందస్తు చర్యలతో సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో 5,555 డెంగ్యూ కేసులు రాగా....ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2,452 కేసులు మాత్రమే వచ్చాయన్నారు. ఈ మేరకు డెంగ్యూ కేసులు 56 శాతం తగ్గాయని తెలిపారు. గత ఏడాది 7,871 మంది మలేరియా బారినపడగా.....ఈ ఏడాది 7,010కి మలేరియా సోకిందన్నారు. మలేరియా కేసుల్లో 11 శాతం తగ్గుదల కనిపించదని వివరించారు. చికున్ గున్యా గత ఏడాది 266 కేసులు రాగా...ఈ ఏడాది 142 వచ్చాయని, చికున్ గున్యా కేసులు 46.5 శాతం తగ్గినట్లు అధికారులు వివరించారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ (%జీఈ%) కేసులు 11 నుంచి 2కు తగ్గినట్లు తెలిపారు. పరిశుభ్రత పెంపు, సీజనల్ వ్యాధులపై నిరంతర ప్రచారం, విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం, ముందు జాగ్రత్తలు కారణంగా సీజనల్ వ్యాధులు 48 శాతం మేరకు తగ్గినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**అపరిశుభ్రతే అసలు జబ్బు....ప్రజల్లో చైతన్యం పెంచాలి :** అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చని సీఎం తెలిపారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని....దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని సీఎం అన్నారు. అనేక వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను దూరం చేయాలని, ప్రజల్లో నిరంతరం చైతన్యం నింపాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా పాల్గొన్నారు.

# గోదావరి డెల్టాకు పూర్వవైభవం



-ఉభయగోదావరి జిల్లాల ముంపు నివారణకు లైడార్ సర్వే
-జగన్ హాయాంలో గోదారి డెల్టాకు తీవ్ర నష్టం
-డెల్టా ఆధునీకరణకు చర్యలు
-జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

గోదావరి డెల్టా ముంపు సమస్య పరిష్కరించడంతో పాటు, ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, దీని కోసం డెల్టా ప్రాంతంలో లైడార్ సర్వే కోసం రూ.13.4 కోట్ల రూపాయలు మంజూరు చేశామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. మంగళవారం అమరావతి సచివాలయంలో గోదావరి డెల్టా ఆధునీకరణ పనులపై సంబందిత ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ డిసెంబర్ కు గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య మరియు లాకులు, గేట్ల మరమ్మత్తులకు సమగ్ర డిపిఆర్ తయారు చేయాలని ఏజెన్సీని ఆదేశించారు.గత 5ఏళ్ళ వైసిపి పాలనలో గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ కు నిధులు ఉన్నా పనులు చేయకపోవడమే కాకుండా సగంలో ఉన్న పనులను ప్రీక్లోజర్ చేసి, 150 ఏళ్ళలో గోదావరి డెల్టాకు ఎవరూ చేయలేనంత ద్రోహం చేసి, డెల్టా అభివృద్ధికి, ఆధునీకరణ పనులకు సైంధవుడిలా జగన్ అడ్డుపడ్డారని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఆధునీకరణ పనులు మధ్యలోనే నిలిపేయడంతో ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ముంపు సమస్య తలెత్తడంతో పాటు లాకులు గేట్లు మరమ్మత్తుల పనులు, డ్రైన్ల లో పూడిక తీత పనులు, ఏటిగట్లను బలోపేతం చేసే పనులు నిలిచిపోయి, పంటలు నాశనమైపోయిన పరిస్థితి వచ్చిందని అన్నారు.

దీని కారణంగా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ధాన్యాగారంగా ఉన్న గోదావరి డెల్టా లో ఇప్పుడు మొదటి పంట వేయలేని పరిస్థతి వచ్చిందని, రెండో పంట మాత్రమే వేయాల్సి వస్తోందని, ఇలా డెల్టా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, గోదావరి డెల్టాకు పూర్వవైభవం తీసుకొచ్చేలా వెంటనే లైడార్ సర్వే పూర్తి చేసి, డెల్టా ఆధునీకరణ పనులు మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ప్రభుత్వంలో నిధులు ఉన్నా కూడా కాలువలు, డ్రైన్లలో మట్టితీయక పోగా, లాకులు షట్టర్ల కు కనీసం గ్రీజు పెట్టడానికి ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని, మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఇప్పటికే ధవళేశ్వరం బ్యారేజి కి కొత్త గేట్లను ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.150 కోట్లును మంజూరు చేశారని ఈసందర్భంగా గుర్తుచేశారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, గోదావరి డెల్టా సిస్టమ్ సిఈ, ఎస్ఈ,ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## గుత్తిలో కంపోస్ట్ యార్డును పరిశీలించిన డిఆర్ఓ రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి): గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుంతకల్లు రోడ్డు, నేమతాబాదు రోడ్డు పరిసర ప్రాంతంలో ఉన్న కంపోస్టు యార్డును మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ మేరకు గుత్తి మునిసిపాలిటీ పరిసరాల్లోని చెత్తను తరలించేందుకు అవసరమైన ఈ కంపోస్టు యార్డును ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ హనుమాన్ ప్రసాద్, డిఈఈ హేమచంద్ర , టిపిఓ మారుతి ప్రసాద్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ బాషా, ఏఈ గోవిందప్ప,మునిసిపల్ సర్వేవర్ దినేష్ రెడ్డి, టి.పి.బి.ఓ అప్పస్వామి, వి.ఆర్.ఓ సురేంద్ర, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెద్దకొత్తపల్లిలో ఇంటి పన్ను, నీటి పన్నుల చెల్లింపుపై అవగాహన

### క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహిస్తున్న పంచాయతీ కార్యదర్శి సుధాకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామంలో ఇంటి పన్ను, నీటి పన్ను, కులాయి పన్ను, లైసెన్స్ ఫీజుల చెల్లింపు విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ నిర్వహించారు. డాక్రా మహిళల సమావేశంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో పన్నులు డిజిటల్ పద్ధతిలో, ముఖ్యంగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా సులభంగా చెల్లించవచ్చని ఆయన వివరించారు గ్రామ ప్రజల్లో డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించడం, పారదర్శకతను పెంచడం, పన్నుల చెల్లింపు ప్రక్రియను సులభతరం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని కార్యదర్శి సుధాకర్ తెలిపారు. పన్నులు సమయానికి చెల్లించడం ద్వారా గ్రామ అభివృద్ధి పనులు సజావుగా ముందుకు సాగుతాయని, ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందుతాయని ఆయన పేర్కొన్నారు ఈ అవగాహన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సైతం పాల్గొని గ్రామస్తులను డిజిటల్ చెల్లింపుల వైపు ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని పెంచే దిశగా ఈ కార్యక్రమం మంచి స్పందనను రాబట్టింది.

## త్యాగానికి మారుపేరు సోనియా గాంధీ

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేముల

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ త్యాగానికి, పెద్దరికానికి, హుందాతనానికి ప్రతిరూపమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లి లో సోనియా గాంధీ 79వ పుట్టిన రోజును కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక, లౌకిక, సామ్యవాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ 19 సంవత్సరాల పాటు అధ్యక్షత వహించడం గర్వకారణం అన్నారు. రాయబరేలి, అమేది, బళ్లారి లోక్ సభ నియోజకవర్గాల నుంచి ఆరుసార్లు పార్లమెంటు సభ్యురాలుగా ప్రజల చేత ఎన్నుకోబడ్డారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలు. యూపీఏ చైర్ పర్సన్ గా ,నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్పర్సన్ గా క్రియాశీలక పాత్ర పోషించారు. జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం సోనియా గాంధీ మానస పథకాలని తులసి రెడ్డి వర్ణించారు. త్యాగానికి మరో పేరు సోనియమ్మ. 2004 నుండి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి పదవిని అధిష్టించే అవకాశం వచ్చినా తీసుకోలేదు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు, నిరాడంబరతకు, హుందాతనానికి , పెద్దరికానికి నిలువెత్తు నిదర్శనం. ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలురలో ఒకరుగా సోనియమ్మ అనేకసార్లు ఫోర్బ్స్ మేగజై న్, న్యూ స్టేట్స్ మ్యాన్ పత్రికలచే ఎంపిక చేయబడింది. సోనియమ్మ జీవితం, జీవన విధానం ,త్యాగశీలత, పెద్దరికం, హుందాతనం, ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, పిసిసి డెలిగేట్ అత్తింజేరి శ్రీనాథ్, సతీష్ , మనీ, విజయ్ కుమార్, అమర్నాథ్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు, నాగరాజు, వేమయ్య , బద్రి, వినయ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ఆధార్ తప్పనిసరి

### ఎం ఈ ఓ . ఎల్, చిట్టిబాబు

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి

ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆధార్ తప్పనిసరి అని ఆధార్ కార్డు ఉంటేనే తల్లికి వందనం తో సహా ఇతర ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు తెలిపారు. మంగళవారం మండలంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గౌరవరం ఎంపీ పీఎస్ మెయిన్ పాఠశాలలో ఆధార్ లేని విద్యార్థులు సయ్యద్ మాజ్ , మాషా, ల ఇళ్ళకు ఉపాధ్యాయులతో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎల్ చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కి ఆధార్ కార్డు తప్పనిసరి అని అన్నారు. ఆధార్ కార్డు లేకపోతే తల్లికి వందనం తో సహా ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందలేరని అన్నారు. పిల్లలకు ఆధార్ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.





## జగ్గయ్యపేటలో వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

### జగ్గయ్యపేట నియోజకవర్గంలో 60 వేల పైచిలుకు కోటి సంతకాల సేకరణ

### నేడు అటహాసంగా విజయవాడ పార్టీ కార్యాలయంకుతరలింపు

### జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి తలపెట్టిన కోటి సంతకాల స్వీకరణకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిందని జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్ సిపి ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణకు జగ్గయ్యపేటలో విశేష స్పందన లభించిందని అన్నారు. నియోజకవర్గంలో సుమారు 60 వేల సంతకాలను సేకరించినట్లు తన్నీరు నాగేశ్వరరావు వివరించారు. బుధవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి నియోజకవర్గ స్థాయిలో కోటి సంతకాల సేకరణ పత్రాలను ఒక ప్రత్యేకమైన వాహనాల ద్వారా నియోజవర్గ కార్యాలయం నుంచి జిల్లా కార్యాలయానికి పంపడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, నియోజకవర్గ పరిశీలికలు & వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల చల్లారావు , ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలియజేశారు.కోటి సంతకాల ర్యాలీకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, రైతులు, విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాక, రైతులకు ఎరువులు విత్తనాలు, పంట కొనుగోలు చేయలేక, నిరుద్యోగ భృతి అందక యువతి ఇబ్బంది పడుతున్నారు అన్నారు.కోటి సంతకాల సేకరణతో చంద్రబాబు సర్కారు నిర్ణయం తప్పని తేలిపోయింది అన్నారు. ప్రభుత్వం వైద్య కళాశాల ప్రైవేటుకరణం ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారని చెప్పారు, ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 50 వేల నుంచి 60వేల సంతకాలు సేకరణ అయినట్టు తెలిపారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలో 60 వేల పైచిలుకు సంతకాలు పూర్తయినట్టు తెలిపారు. ఈనెల 10 న నియోజవర్గ కేంద్రాల నుంచి 15న జిల్లా కేంద్రాల్లోనూ సంతకాల స్వీకరణ ర్యాలీ చేపడతామన్నారు. అనంతరం వాటిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 17న గవర్నర్ కి 175 నియోజకవర్గాల కోటి సంతకాలను అందజేస్తారని తెలిపారు.సుమారు రెండు నెలల పాటు నిర్వహించిన సంతకాల స్వీకరణకు విశేష స్పందన వచ్చిందని తెలిపారు .చంద్రబాబు తప్పుడు నిర్ణయాన్ని తిప్పికొట్టేందుకు వైఎస్ఆర్సిపి సిద్ధంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు మండవ శ్రీనివాస్, గింజుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర చేనేత విభాగ అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, ఆ సీనియర్ నాయకులు లాహోరి బద్దు నాయక్, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ మున్సిపల్ విభాగ అధ్యక్షులు అన్నేపాక మురళి, పట్టణ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు దారెల్లి మహేష్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నె అప్పారావు, 11వ వార్డు అధ్యక్షుడు సుంకర కేశవ, నవాబుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా నాగేశ్వరరావు, చింతల కాళేశ్వరరావు, మారిశెట్టి అనిల్, దారెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పథకంపై అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ సమీక్ష

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలో అమృత్ 2.0 మరియు యుఐడిఎఫ్ పథకం కింద మంజూరైన సుమారు 70 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే పనుల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నిర్వహించిన నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ఈఈ వెంకటేశ్వర రెడ్డి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పలువురు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ పథకం కింద పట్టణంలో నాలుగు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణం మరియు హెడ్ వాటర్ వర్క్స్ నుండి మెయిన్ పైప్ లైన్ మరియు పట్టణంలోని అన్ని వార్డులకు డిస్ట్రిబ్యూటర్ లైన్ల ఏర్పాటు తదితర పనుల గురించి ఈ సమీక్షలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు సైదేశ్వర రావు ఎస్ బుజ్జి బాబు తదితర కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు, డి ఈ శివ కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.





## బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలి..

### - ఆరోగ్య శిబిరాలను కూడా నిర్వహించాలి- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఎన్టీఆర్ జిల్లాలోని 16 బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేయాలని.. అదేవిధంగా వైద్య శిబిరాలు కూడా నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఆదేశించారు.మంగళవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. కలెక్టరేట్‌లో జువైనల్ జస్టిస్ రూల్స్ 41(8) ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి తనిఖీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 16,17న అన్ని బాలల సంరక్షణ కేంద్రాల్లో తనిఖీలు, వైద్య శిబిరాల నిర్వహణ, ఆధార్ లేని బాలలకు ఆధార్ కల్పించటం, బాలలను స్కూల్లో చేర్పించడం తదితరాలపై చర్చించారు.

అదే విధంగా కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ కేంద్రాలకు తుది రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. సమావేశంలో డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు జ్యోతి, డా. మాధవి, డా. రాఘవరావు, ఫ్రాన్సిస్ తంబీ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీసీపీయూ సిబ్బంది, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక సభ్యులు ప్రాజెక్టుల పర్యటన!



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

జనవరి 24న తిరుపతిలో జరుగుతున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రాంతీయ సదస్సు సందర్భంగా రా యల సీమ ప్రాజెక్టుల పర్యటన లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సభ్యులు మంగళవారం అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు వరప్రదాయని అయిన హంద్రీ-నీవా ప్రాజెక్టును సందర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 4 జిల్లాలలో 6,02,500 వేల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి జనాభాకు త్రాగునీరు అందించాలనన్నారు. కూటమి ప్రభుత్వం 3850 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను వెడల్పు, రెండవ దశను లైనింగ్ చేయడం వల్ల ఆ లక్ష్యం నెరవేరదని పర్యటన వల్ల తేటతెల్లమయిందన్నారు. ఎందు కంటే ఐదు నెలలుగా మల్యాల వద్ద పంపిణీ చేస్తున్న ఇప్పటి వరకు జిల్లాకు చేరింది కేవలం 20 టీఎం సీలు మాత్రమే అన్నారు. దీనిని బట్టి కృష్ణ నది వరద కాలం 49 రోజులలో 40 టీఎంసీలు తీసుకురావడానికి వీలుపడదని తేటతెల్లమైందన్నారు. ఆ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినారే తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదన్నారు.

అందులోనూ రెండవ దశలో లైనింగ్ చేయడం వల్ల కనీసం భూగర్భ జలాలైనా మాకు మిగలలేదని ఆ ప్రాంత రైతులు వాపోతున్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం కొత్త కొత్త ప్రాజెక్టుల పేరు మీదుగా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం, అమరావతి అభివృద్ధే దేశ అభివృద్ధి గా భావించి ప్రజాధనాన్నంతా కేంద్రీకరింపజేయడం సరైనది కాదన్నారు. రాయలసీమ ప్రాంతంలో 30 వేల కోట్లు ఖర్చుపెడితే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి అయితాయన్నారు. ఈ విషయాలన్నీ తిరుపతి ప్రాంతీయ సదస్సులో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయం చేసి పోరాటాలు చేస్తామని తెలపడం జరిగిందన్నారు. వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద లిఫ్ట్ పరిశీలన, స్థానిక ఇంజనీర్ తో మాట్లాడుతున్న దృశ్యం, ఏడు పంపులు పనిచేస్తున్న దృశ్యం, నీటిని పరిశీలిస్తున్న దృశ్యం, వెడల్పు చేసిన కాలువలు పరిశీలిస్తున్న దృశ్యం, రాప్తాడు నియోజకవర్గం పంపనూరు వద్ద లైనింగ్ చేసిన కాలువను వీటిని అన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ కడప, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్, కుమార్ రెడ్డి తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు నూర్ మహమ్మద్, జాతీయ బహుజన సమాజ్ పార్టీ నాయకులు చాకలి శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ సామ్రాట్ మధు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 10, డిసెంబర్ 2025


స్మార్ట్ రేషన్ కార్డులు 15 లోపుగా తీసుకోపోతే

## రూ.200 ఫైన్ చెల్లించాల్సిందే




**ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు**

ప్రజలకు ప్రభుత్వం విధించిన గడువైన డిసెంబరు 15లోపు స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి. లేకపోతే రూ.200 రుసుం చెల్లించి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా రేషన్ సరకులు అందించడానికి స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టిన సంగతి అందరికీ విధితమే తద్వారా పేదలకు చౌకదుకాణాల సరకులు తీసుకోవడంలో పంపిణీ వ్యవస్థ సులభద్రమౌతుంది.ఈక్రమంలో అక్రమాలకు కళ్లెం వేసేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం రూపొందించి ప్రజలకు అందిస్తుంది. ఈ కార్డులను లబ్ధిదారులకు ఆగస్టు నుంచే పంపిణీకి శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా ఆయా గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించిన అధికారులు పంపిణీ చేపట్టి ఇంటింటికి అందించారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డు తీసుకొని వారు ప్రభుత్వం విధించిన గడువు ఈనెల 15 లోపు స్మార్ట్ రేషన్ కార్డులను పొందాలి.ప్రజలు ఎవరు కార్డులను రద్దు చేస్తారన్న ఆందోళన అవసరం లేదు.దగ్గర్లోని సచివాలయాల్లో రూ.200 రుసుం చెల్లించి, చిరునామాతో సహా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.తర్వాత సదరు చిరునామాకు కమిషనరేట్ నుంచి నేరుగా లబ్ధిదారుకు పంపుతారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి కార్యక్రమం.

–ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.**

వేలేరుపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ' జనవాణి ' కార్యక్రమం జనసందోహంతో కిక్కిరిసింది. మండల వ్యాప్తంగా వచ్చిన సమస్యలను ప్రత్యక్ష వేదికపై స్వీకరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ప్రతి ఫిర్యాదుదారుని వ్యక్తిగతంగా కలుసుకుని వినిపించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చేపట్టనున్నట్లు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించాం" అని తెలిపారు.జనవాణి కార్యక్రమం నిర్వహణపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ "సమస్యను వినిపించడానికి ఇక కార్యాలయాలు తిరగాల్సిన అవసరం లేకుండా, ప్రజలకు అందుబాటులోకి వచ్చి పరిష్కార మార్గం చూపుతున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సేవలు ప్రశంసనీయం" అంటూ హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోడే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, వివిధ శాఖల అధికారులు,, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన




**ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు.**

మండల కేంద్రమైన వెలేరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అనేక సమస్యలతో సతమతమవుతున్న వేలేరుపాడు మండల ప్రజలకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమం కొత్త ఆశలను రేకెత్తించింది. పోలవరం పుణ్యమా అని గత కొన్నిళ్ళుగా రకరకాల సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. ఆ విధమైన సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే వందలసార్లు అధికారుల, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి అర్జీలు సమర్పించేందుకు సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యే నిర్వహించిన ఈ ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తప్పక పరిష్కరించబడతాయన్న కొండంత ఆశతో మండల ప్రజలు ఉన్నారు. ఏ విధంగా పరిష్కరించబడతాయో వేచి చూచేందుకు ఎన్ని నెలలు పడతాయో ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## సిపిఐ ఆధ్వర్యంలో జరిగే నిరసనను విజయవంతం చేయండి

**ప్రజాభూమి ప్రతినిధి–కుకునూరు**



రాష్ట్రంలో అన్నదాతలు ఎదుర్కొంటున్న పాలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఏపీ రైతు సంఘం సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద నేడు తలపెట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు నిరసనకు సిపిఐ మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు.

# పారిశ్రామిక పార్కులకు ప్రాధాన్యం

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**



దేశవ్యాప్తంగా మొత్తం 4,597 పారిశ్రామిక పార్కులు ఉండగా, అందులో అత్యధికంగా 638 పారిశ్రామిక పార్కులు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని పారిశ్రామిక పార్కుల వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. ఆయా రాష్ట్రాల విధానాలకు అనుగుణంగా వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబడుతున్నాయని, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే విధంగా కేంద్ర ప్రభుత్వం, పరిశ్రమలు మరియు అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు ద్వారా కేంద్రం తన వంతు తోడ్పాటు అందిస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఏర్పాటు చెయ్యబడ్డ పారిశ్రామిక పార్కుల వివరాలను మంత్రి సభకు వెల్లడించారు. కేంద్ర మంత్రి రాతపూర్వకంగా పార్లమెంటుకు సమర్పించిన వివరాల ప్రకారం 638 పారిశ్రామిక పార్కులతో ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, 527 పారిశ్రామిక పార్కులతో మహారాష్ట్ర రెండో స్థానంలో, 460 పారిశ్రామిక పార్కులతో రాజస్థాన్ మూడో స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం తెలంగాణ (వరంగల్) సహా దేశంలోని ఏడు రాష్ట్రాల్లో మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ రీజియన్ అండ్ అప్పెరల్ పార్కుల ఏర్పాటు జరుగుతోందని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

## అభయాంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



**ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు**

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.నూలు నరసింహారావు హనుమాన్ జంక్షన్ వాస్తవ్యుల ధన సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు.ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

# అమ్మవార్ల జాతర ఏర్పాట్లు పై సమీక్ష సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏలూరు టౌన్ లో అమ్మవార్ల జాతర ఏర్పాట్ల పై జిల్లా అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏలూరు వన్ టౌన్ పరిధిలోని తూర్పు వీధి, పడమర వీధి, దక్షిణ వీధి అమ్మవార్ల జాతర కమిటీ పెద్దలతో ఉన్నతాధికారులు కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే జాతర ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులకు పలు కీలక సూచనలు, దిశానిర్దేశం చేశారు.సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు, సూచనలు జాతర బౌండరీస్ (పరిధులు) నిర్ధారణ మూడు జాతర కమిటీల పెద్దలతో విడివిడిగా మాట్లాడి, ఆయా జాతరల పరిధులు మరియు ఉత్సవాల నిర్వహణ స్థలాల సరిహద్దులపై స్పష్టత ఇవ్వడం జరిగింది. దీనివల్ల సంఘర్షణలకు తావు లేకుండా ఉత్సవాలు నిర్వహించుకోవచ్చు.రూట్ మ్యాప్ (మార్గ పటం) తయారీ ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, శాంతి భద్రతల పర్యవేక్షణకు అనుగుణంగా ప్రతీ వీధి జాతర ఊరేగింపు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని కమిటీలకు అధికారులు సూచించారు.



సీసీ కెమెరాల ఏర్పాటు ఊరేగింపు సమయంలో మరియు జాతర పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి, పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని కమిటీలకు ఆదేశాలు చేశారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ: ఊరేగింపు సమయంలో లేదా జాతర సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు (అశ్లీల నృత్యాలు, అక్రమ మద్యం సేవించడం, పేకాట మొదలైనవి) నిర్వహించకూడదని, చట్టాన్ని అతిక్రమించకూడదని కమిటీలకు స్పష్టమైన సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యత జాతర ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా, కమిటీ సభ్యులు స్వయంగా పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోలినట్లు తెలిపారు.ఈ సమావేశం ద్వారా జాతర నిర్వహణలో కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధికారుల పాత్ర, మరియు చట్టపరమైన అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో, డి.ఎస్.పి, ఎమ్మార్వో, సీఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే విచారణ జరపాలి

- కేంబ్రిడ్జ్ విద్య సంస్థలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి
- ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు డి.శివ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు**




స్థానిక ఏలూరులో ఉన్న వన్ టౌన్ అగ్రహారం స్ట్రీట్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యసంస్థ యాజమాన్యం వారు అక్రమంగా విద్యార్థులు వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ సెలవు రోజుల్లో కూడా విద్యార్థులకు అధికంగా తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకొని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆదివారం రోజు కేంబ్రిడ్జ్ పాఠశాల కు వెళ్లి మీరు విద్యార్థుల పట్ల ప్రవర్తించేది అన్యాయమని విద్యార్థులను సెలవ రోజుల్లో కూడా మానసికంగా ఒత్తిడి చెయ్యడం సరికాదని అంటూ అడిగిన ఏఐఎస్ఎఫ్ నాయకులను కేంబ్రిడ్జ్ పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ అనే వ్యక్తి దుర్భష లాడుతూ నెట్టి వేయడం అనేది ఏఐఎస్ఎఫ్, సంఘం నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐఎస్ఎఫ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్ డిమాండ్ చేసారు.ప్రస్తుతం ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేటర్ ప్రైవేట్ విద్య సంస్థల్లో జరుగుతున్న ఫీజులు దోపిడీలను వెంటనే అరికట్టాలని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మరియు విద్యార్థులు పట్ల జరిగే అన్యాయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నామని తెలియచేసారు. చర్యలు తీసుకోలేని పక్షంలో జిల్లా విద్యా శాఖ అధికారి ( డీఈఓ ) కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు స్వీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏలూరు నాయకులు సిద్దు,సాయి, వెంకట్,పాల్గొన్నారు

## కొరగంటిపాలెం సెమి క్రిస్మస్ వేడుకల్లో కొడాలి వినోద్



**ప్రజా భూమి ప్రతినిధి–ముదినేపల్లి**

కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం కోరగంటిపాలెం గ్రామంలో ఇమ్మనియేలు చర్చ్ వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సంగస్థుల ఆహ్వానం మేరకు కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ కో కన్వీనర్ కొడాలి వినోద్ ముఖ్య అతిథిగా హాజరై సంగస్థులకు మరియు గ్రామ ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు దేసు కాశి, ముచ్చు ప్రదీప్,వీరికి వేణు,బండారి విష్ణు మరి యు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏఐ నైపుణ్యాలు..

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చొరవతో 2.5 కోట్ల సిఎస్ఆర్ నిధులు మంజూరు
- సి ఎస్ ఆర్ నిధులతో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రికార్డు.
- ఇటీవలే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి కోటి విలువైన వైద్య పరికరాలు.
- తాజాగా 2.5 కోట్ల ఓఎన్జిసి నిధులతో జిల్లాలో 11 ప్రభుత్వ కాలేజీలు/స్కూళ్ల విద్యార్థులకు ఏఐ కంప్యూటర్ నైపుణ్యాలు
- విద్యా, వైద్యం, పరిశ్రమలు, అభివృద్ధి అన్నింటిపై దృష్టి పెడుతూ ప్రశంసలు పొందుతున్న ఎంపీ.



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లాకు పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు కూడా నడుం బిగించారు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఎంపిక చేసిన ఉన్న 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం ప్రారంభించారు. ఈ 11 కాలేజీలు/పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేసేందుకు అయ్యే ఖర్చును భరించవలసిందిగా ఓఎన్జీసీ సంస్థతో మాట్లాడి ఒప్పించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఎంపీ విజ్ఞప్తి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద ఏఐ కంప్యూటర్ ల్యాబుల ఏర్పాటు కోసం రూ. 2.5 కోట్లు ఇచ్చేందుకు ఓఎన్జీసీ సంస్థ అంగీకరించింది. దీనితో ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ( ఓ ఆర్ ఆర్ సి) అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో 11 కాలేజీలు/పాఠశాలల్లో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, కైకలూరు, చింతలపూడి, బుట్టాయిగూడెం, నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఏలూరు, బుట్టాయిగూడెం, జంగారెడ్డిగూడెం, రాజవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వచ్చే జనవరి నాటికి ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు కానున్నాయి.ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగా మొదటి దశలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏఐ కంప్యూటర్ ల్యాబ్ ల వల్ల కళాశాల/పాఠశాలల్లో చదువుతున్న సుమారు 3000 మంది విద్యార్థులకు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ సంబంధిత నైపుణ్యం నేర్చుకుని, తద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతే కాకుండా అదే కళాశాల/ పాఠశాలలో చదివి, ఏఐ పట్ల ఆసక్తి ఉన్న పూర్వ విద్యార్థులకు కూడా స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఏఐ నైపుణ్యాన్ని నేర్పిస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

ఇదే సందర్భంలో, తన విజ్ఞప్తి మేరకు సీఎస్ ఆర్ కింద రెండున్నర కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ ల్యాబు పరికరాలు అందించిన ఓఎన్జీసీ సంస్థకు, తన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపకరించే ఈ ప్రాజెక్టులో భాగస్వామిగా పనిచేస్తున్న (ఓ ఆర్ ఆర్ సి) స్వచ్ఛంద సంస్థకు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరికొత్త నైపుణ్యాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో తెలిపారు.

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇబ్బందులను గమనించి ఇటీవలే గెయిల్ ఇండియా ద్వారా కోటి రూపాయల విలువైన వైద్య పరికరాలను అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, నేడు యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఏఐ టెక్నాలజీని తన ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల విద్యార్దులకు అందించాలనే లక్ష్యంతో 2.5 కోట్ల విలువైన ఏఐ కంప్యూటర్ పరికరాలను అందజేయటం పట్ల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా అభివృద్ధి కోసం కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, అందివచ్చే ఏ అవకాశాన్ని వదిలిపెట్టకుండా, వివిధ కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలను సంప్రదిస్తూ వారి నుంచి సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) కింద జిల్లాకు నిధులు తీసుకువస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై రాజకీయ, అధికార వర్గాల నుంచీ ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# తీపర్రులో స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా

- ఆర్టిఏ నిబంధనలకు అనుగుణంగా స్కూల్ బస్సులు లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్కూల్ యాజమాన్యాలకు హెచ్చరిక
- స్కూల్ బస్సులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ
- పిల్లల ప్రాణాలతో చెలగాటమాడతామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి-నిడదవోలు

పెరవలి మండలం తీపర్రులో స్కూల్ బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు. విజయవాడ పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ కు తీపర్రు గ్రామంలో ఏటిగట్టు పై నుండి ఉదయం తాడిపర్రు జ్యోతి కాన్వెంట్ స్కూల్ బస్సు బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడిందని తెలియగానే ఈ విషయంపై వెంటనే స్పందించి వాకబు చేసారు. అనంతరం స్వల్ప గాయాలతో స్కూల్ పిల్లలందరూ క్షేమంగా బయటపడ్డారన్న వార్త తెలియగానే ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే సంబంధిత యాజమాన్యంతో, అధికారులతో మాట్లాడారు. గాయపడిన చిన్నారులకు తక్షణ వైద్య సదుపాయం అందించాలని ఆదేశించారు. తక్షణమే అధికారులను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించమని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా వాహనాన్ని సకాలంలో మరమ్మతు చేయించాలని స్కూల్ యాజమాన్యానికి సూచించారు. స్కూల్ బస్సులు నాణ్యత ప్రమాణాలు పాటించే



లా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆర్టిఏ నిబంధనలకు అనుగుణంగా స్కూల్ బస్సులు లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని స్కూల్ యాజమాన్యాలను హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బయటకు వెళ్లడానికి ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు ఉండాలని, వాటి వాడకంపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రైవర్లకు సరైన శిక్షణ, నిర్దిష్ట రూల్స్ పాటించడం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.. పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సుల్లో ఏదైనా లోపం కనిపిస్తే సంబంధిత యాజమాన్యంపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు సైతం పిల్లల్ని స్కూలుకు బస్సుల్లో పంపించేటప్పుడు ఆయా బస్సుల పరిస్థితిని కూడా గమనించాలన్నారు. ఏదైనా లోపాలు ఉంటే సంబంధిత కళాశాలకు, పాఠశాలలకు వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. పిల్లల ప్రాణాలతో చెలగాటమాడతామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సారా బట్టీలపై దాడి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మండలంలోని తుపాకులగూడెం గ్రామం సరిహద్దు ప్రాంతాలలో బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ టి రామకృష్ణ తెలిపారు. నాలుగు వందల లీటర్ల సారా తయారీ ఉపయోగించు బెల్లపుటను మరియు డ్రమ్ములను ధ్వంసం చేయడం జరిగినది. ఇందులో తాళ్లపూడి ఎస్సై మరియు కానిస్టేబుల్ ఫణి మరియు ఎస్ బి కానిస్టేబుల్ రాజు యాదవ్ పాల్గొనడం జరిగినది.

## అధికారులు రానప్పుడు సమావేశాలు ఎందుకు..?

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి అధికారులు రానప్పుడు ఈసమావేశాలు ఎందుకని పలువురు ప్రజా నాయ కులు సమావేశానికి ఎదురు తిరిగారు , ఉప్పలగుప్తం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ దంగేటి వీర అచ్యుత జానకి అధ్యక్షతన మండల స్థాయి సర్వసభ్య సమావేశాన్ని నిర్వ హించారు, ఈ సమావేశానికి ప్రధాన శాఖలైన ఇరిగేషన్ , డ్రైయిన్స్ అధికారులు గైర్హాజయ్యారు, మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న పంట కాలువలు అధ్వానంగా మారాయని వలకట్లు ఏర్పాటుతో మురుగు నీరు కాలువలు నుంచి ఎందుకు కిందకు దిగడం లేదని కాలువలు ఆధునికరిస్తేనే సాగు చెయ్యడం సాధ్యం అవుతుందని పలువురు నేతలు తెలిపారు,నీటి సంఘాల చైర్మన్లు సొసైటీ చైర్మన్లు మంచెం బాలకృష్ణ, చిక్కం ఉమేష్ సమావేశంలో ఆందోళన చేపట్టారు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని అధికార పార్టీకి చెంది



న పలువురు నాయకులు నిలదీశారు, మిగతా సభ్యులంతా ఆందోళన చేపట్టారు ఇరిగేషన్ డ్రెయిన్స్ అధికారులు మండల స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండటం లేదని సమావేశానికి పిలిపించాలని సభ్యులు సభలో గందరగోళం నెలకొంది, ఎంపీడీవో కృష్ణ ఆయా శాఖల అధికారులను తక్షణమే సమావేశా నికి హాజరు కావాలని ఆదేశించారు , కోన్ని శాఖల కింది స్థాయి అధికారులు ఉద్యోగులను సమావేశాన్ని పంపించారు దీంతో సభ్యులంతా సమావేశం వాకౌట్ చేయడానికి సిద్ధమయ్యారు. ఎంపీడీవో వెంటనే స్పందించి రెండు మూడు రోజుల్లో అధికారులతో సాధారణ సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు, సమావేశంలో సభ్యులు శాంతించారు.

సర్పంచులు కడిమి చిన్నవ రాజు, బద్రి బాబ్జి జున్నూరి వెంకటేశ్వర రావు, ఎర్రంశెట్టి రామచంద్ర రావు ,కుంచే బుల్లయ్య, ఎంపిటిసి వంగా గిరిజకుమారి, కాట్రు ధనలక్ష్మి ,తాళ్ల లక్ష్మీనారాయణమ్మ, కోంకి ఏడుకొండలు, నీటి సంఘాల అధ్యక్షులు సొసైటీ చైర్మన్లు ఆయా శాఖల చెందిన అధికారులు పాల్గొన్నారు.

### మానసిక స్థితి బాలేని బాలికకు

## మంత్రి సుభాష్ 15 వేలు సాయం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అంగవైకల్యంతో పాటు మానసిక స్థితి సక్రమంగా లేని ఒక బాలికకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మానవతా దృక్పథంతో రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజవర్గం రంగాపురం గ్రామంకు చెందిన యనమదల పార్వతి కుమార్తె యనమదల సబిత గౌరీ (12 సంవత్సరాలు) అంగవైకల్యంతో పాటు, మానసిక స్థితి సక్రమంగా లేదు. ఆ బాలిక ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మంత్రి సుభాష్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకువచ్చారు. ఆ బాలిక దయనీయ స్థితిని చూసి చలించిన మంత్రి సుభాష్ తక్షణ సహాయంగా రూ.15 వేలు చెక్కును అందించారు. అలాగే సబిత గౌరీకు మెరుగైన వైద్యం అందేలా సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బాలిక సమస్య పట్ల వెంటనే స్పందించి సహాయం చేసిన మంత్రి సుభాస్ మానవత్వానికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా వ్యాప్తి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి- అమలాపురం

స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్క్రబ్ టైపస్ బ్యాక్టీరియా కీటకాలు వ్యాప్తిపై వైద్యాధికారులతో మంగళవారం స్థాని కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క బ్యాక్టీరియా పంట పొలాలు తేమ ఉన్న ప్రదేశాలలో వ్యాప్తి చెందుతుందని అదేవిధంగా పేడపురుగు నుండి లార్వాలు వ్యాప్తి చెంది కీటకాలుగా జనిస్తాయన్నారు. ఇది కుట్టిన వెంటనే 5 సార్లు జ్వరం రావడంతో పాటుగా తలనొప్పి బద్ధకంగా ఉంటుందన్నారు. అదేవిధంగా శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందన్నారు. ఇది కుట్టినచోట నల్లని మచ్చ ఏర్పడుతుందని సాధారణ యాంటీవైరస్ మందుల ద్వారా నివారించుకోవచ్చునన్నారు. వ్యక్తులు వ్యక్తిగత దుస్తులు ఒంటినిండా ధరించాలని సామాజిక పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత విధిగా పాటిం చాలన్నారు లోషన్ పోసుకొని నేలపై కాకుండా మంచం మీద నిద్రించాలన్నారు. ఇది కుట్టిన సమీపంలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. అండ్. హెచ్. ఓ. దుర్గారావు దొర అదనపు డి. ఎం. అండ్. హెచ్. ఓ. భరత లక్ష్మి, డి. సి. హెచ్. ఎస్. కార్తీక్ డాక్టర్ ప్రతాప్ రాపిడ్ రెస్పాన్స్ టీం డాక్టర్లు తిరుమల రావు అరుణకు మారి శ్రీనివాస్ జాన్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవం లేదు.... గౌరవ వేతనం లేదు

### వాకౌట్ చేసిన ఎంపిటిసి సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి మండల పరిషత్, గ్రామ పంచాయతీల పై పెత్తనం చేలాయిస్తున్నారని, పంచాయతీ, మండల పరిషత్ లను పాలించే సర్పంచులకు, ఎంపిటీసీలకు కనిస గౌరవం కలగటం లేదని, ఎమ్మెల్యే ఈ రెండింటి పరిపాలనలో కల్పించుకుని అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ఆరోపించారు. మంగళవారం తాళ్లపూడి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు అధ్యక్షతన జరిగింది. ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి గౌరవ వేతనం గురించి జిల్లా పరిషత్ సి.ఈ.ఓ దృష్టికి తీసుకు వెళతానని




చెప్పినా ఎంపీటీసీ సభ్యులు వ్యతిరేకించారు. సర్పంచులకు, ఎంపీటీసీలు కు గౌరవం ఎలా వున్నా, గౌరవ వేతనం కూడా చెల్లించడం లేదని వాపోయారు. ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి హాజరైన సమయం లో గౌరవ వేతనం రావటం లేదన్న విషయాన్ని విని విస్మయం చెందిన ఆయన సంవత్సరం దాటినా దాని వూసు ఎత్తటం లేదని, సర్పంచులు సైతం గౌరవ వేతనం నిధులు వస్తేనే డ్రా చేయాలని ఆదేశించడం ఏమిటని సర్పంచులు ఛాంబర్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి పరుసు రామారావు ఆరోపించారు. ఎంపిటిసి సభ్యులు గుంటి చిన్నబ్బాయి మాట్లాడుతూ గౌరవ వేతనం చెల్లింపు పై క్లారటీ వస్తేనే గాని సమావేశం జరగదని, వచ్చిన కొద్ది మంది సభ్యులు సమావేశాన్ని వాకౌట్ చేశారు. ఎన్నికల ముందు తీర్మానాలు చేసిన అభివృద్ధి పనులు కు నేటికి అడ్డంకి కల్పిస్తునే ఉన్నారని, ఎమ్మెల్యే జీతాలు ఒక్క సారి ఆపితే ఎంపిటిసి గౌరవ వేతనం ఇవ్వచ్చు కదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రతిపాదిస్తేనే అభివృద్ధా అని ప్రశ్నించారు. అధికారుల సమీక్ష కూడా అవసరం లేదని ఏ ఒక్క అధికారి కూడా ప్రోటోకాల్ పాటించటం లేదని సర్పంచులు, ఎంపిటీసీ లు అంటే అంత చులకనా అని ప్రశ్నించారు. మొత్తం మీద సభనుంచి వాకౌట్ చేయగా సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.

## పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించిన అదనపు కమిషనర్ కేటీ సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి -కాకినాడ

కాకినాడ నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం అదనపు కమిషనర్ కే.టీ సుధాకర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భానుగుడి, రేచర్లపేట, దుమ్ములపేట, రాజు గృహకల్ప సముదాయం సహా పలు ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను ఆయన సమీక్షించారు. దుమ్ములపేట రైల్వే గేట్ వద్ద ప్రధాన డ్రైనేజీ అవుట్‌లెట్‌ను పరిశీలించిన అదనపు కమిషనర్, చెత్తను తక్షణమే తొలగించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అవుట్‌లెట్ వద్ద పేరుకుపోయే చెత్తను ప్రతి రెండు రోజులకు ఒకసారి తప్పనిసరిగా తొలగించాలంటూ ఆయన సూచించారు. దుమ్ములపేట ప్రాంతంలో వాటర్ పైప్‌లైన్ లీకేజీ సమస్యను గుర్తించిన సుధాకర్, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా పారిశుధ్య, నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణలో అలసత్వం ఉండకూడదని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన ఉద్యోగులకు సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం నుండి వివిధ శాఖల, వివిధ హోదాలో పనిచేస్తూ బదిలీ అయిన, ప్రమోషన్ పొందిన అధికారులకు, సిబ్బందికి తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డిల అధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికలు అందించారు. తాళ్లపూడి ఎంపీడీఓ గా పనిచేసి కొవ్వూరు బదిలీ ఐన టి.బి.వి రమణ, డిప్యూటీ ఎంపీడీఓ లుగా పదోన్నతి పొందిన కె.వీరన్న, సత్యనారాయణ, గ్రేడ్ 5 కార్యదర్శులుగా నాగాంజనేయులు, భీమేశ్వరరావు, రామారావు లను టైపిస్టు ఎం. విజయరాజు తదితరులను, తాళ్లపూడి ఎంపీడీఓ గా వచ్చిన వేణుగోపాలరెడ్డి ని పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు.

# ప్రతిభకు ఎలాంటి అడ్డంకులు ఉండవు

### కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

విభిన్న ప్రతిభావంతులు తాము ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం ముందుకు సాగుతూ ప్రతిభను చాటుతున్నారని జిల్లా కలెక్టర్ ఆర్, మహేష్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు విభిన్న ప్రతిభావంతులకు గత నెల 29వ తేదీన స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు బ్యాడ్మింటన్ క్యారమ్స్ చదరంగం వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విభిన్న ప్రతిభావంతులకు బహుమతులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారికి సమాన అవకాశాలు, గౌరవం, సంక్షే మం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆదేశించారు దివ్యాంగులు ఎప్పుడూ బలహీనులు కాదని, స్వల్ప సహకారంతో వారు ఘన విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌలభ్యం. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీలు మైనారిటీలకు అందినట్టు ఆర్థిక సబ్సిడీలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. క్రీడలు, నిర్వహించడం ద్వారా క్రీడా ప్రతిభను చాటుతున్నారని సకలాం గులు మాదిరిగా విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ నందు నిర్వహించిన ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం లో ఆర్డీవో కే మాధవి ప్రసంగిస్తూ విభిన్న ప్రతిభావంతులకు హౌసింగ్ ప్రాజెక్టుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కేటాయించడం జరుగు తుందన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమాజంలో దివ్యాంగుల అభివృద్ధికి అడ్డంకులను తొలగించ డానికి ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం కోసం ఒక స్పష్టమైన, భావపూర్వ కమైన, స్ఫూర్తిదాయకమైన చర్చల ద్వారా దివ్యాంగులకు ప్రేరణగా నిలవాలని ఆమె సూచించారు. ప్రపంచ వికలాంగుల సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. మనిషి విలువలను గుర్తించే రోజు,ప్రతిభకు ఎలాంటి అడ్డంకులు ఉండవని ప్రపంచానికి చూపించే రోజన్నారు.స్వల్ప లోపం ఉన్నా,



సామర్థ్యం అపారమని గుర్తు చేసే రోజన్నారు మన సమాజంలో వివిధ రకాల ప్రతిభలు, సామర్థ్యాలు ఉంటాయని. కొందరికి చూపు ఉండక పోవచ్చు, కొందరికి వినికిడి లోపం ఉండవచ్చు, మరి కొందరికి శారీరక పరిమితులు ఉండొచ్చు. కానీ ఆసక్తి, పట్టుదల, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చునని వారి జీవితం మనకు నిరూ పిస్తుందన్నారు. వికలాంగత అంటే బలహీనత కాదనీ అది ఒక వేరైన జీవన విధానం, వేరైన శక్తి, వేరైన దృష్టికోణం మాత్రమేన న్నారు. భూమి అందంగా ఉండటానికి పూలు విభిన్న రంగుల్లో ఉండాలనీ అలాగే సమాజం అందంగా ఉండటానికి వ్యక్తులు విభిన్న ప్రతిభల్లో ఉండాలన్నారు. వికలాంగులు చదు వుకో వాలి, పని చేయాలి, ఎదగాలి అవన్నీ వారి హక్కులు అన్నారు.వారి ప్రతిభను గుర్తించడం, ప్రోత్సహించడం, ప్రపంచానికి పరిచయం చేయాలన్నారు. సరైనవాతావరణం, ప్రోత్సాహం కలిస్తే వికలాంగ కూడా విజయానికి దారితీస్తుందన్నారు సామర్థ్యాల ద్వారా అంచనా వేయాలని. సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంతో, సమానత్వంతో జీవించే వాతావర ణాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్డిఓ రుద్ర,మెప్మా అధికారి పెంచలయ్య స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో భారీ అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ 24 వ వార్షికోత్సవం సందర్భంగా మంగళ వారం భారీ అన్నదానం నిర్వహించారు. చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సొలస గాంధీ, సొలస విశ్వనాథన్, యువనాయకులు అల్లూరి తీర్థ ప్రసాదాలు విక్రమాదిత్య, నామా కొండబాబు, ఆర్.ఆర్. డా.రవికుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పార్లమెంట్‌లో వందే మాతరం 150 ఏళ్ల సందర్భంగా స్వాతంత్ర్య చరిత్రను ప్రస్తావించిన: ఎంపీ అంబికా

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

పార్లమెంట్ లో జరిగిన వందేమాతరం - 150 సంవత్సరాల వార్షికోత్సవ చర్చలో పాల్గొన్న పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ "వందే మాతరం" తల్లీ, నీకు వందనం -ఇది ఒక గీతం మాత్రమే కాదు భారత జాతీయ ఆత్మను ప్రతిబింబించే నినాదం. 1875లో బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన ఈ కీర్తిగీతం, అనంతరం ఆనందమఠం నవలలో చోటు దక్కుకుని, దేశవ్యాప్త స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా మారింది. రవీంద్రనాథ్ టాగోర్ స్వరపరిచిన ఈ గీతం 1896లో ప్రజల ముందు మొదటిసారి ఆలపించబడినప్పుడు, అది దేశవ్యాప్తంగా ఐక్యత, త్యాగం, స్వాతంత్ర్య సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందే మాతరంను జాతీయ గీతంగా గుర్తించి గౌరవించినప్పుడు, అది కేవలం పదాలను గౌరవించడం కాదు దేశాన్ని ఒకతాటిపైకి తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా



వందే మాతరం 150 సంవత్సరాల కార్యక్రమాలు జరుగుతుండగా, ఈ గీతం ప్రభావం రాయల సీమలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ఎంత లోతుగా నిలిచిందో గుర్తుచేసుకోవడం అత్యంత గౌరవకరం. అనంతపురం వందే మాతరం భావాన్నీ ఆచరణలో మలిచిన నేల మహాత్మా గాంధీజీ తాడిపత్రి, హిందూపురం, పెద్దవడుగూరు ప్రాంతాలను సందర్శించి ప్రజల్లో స్వాతంత్ర్య జ్యోతిని రగిలించారు. హిందూపురంలోని ప్రజా సభ స్థలం, ఈరోజు గాంధీచౌక్, ఆ చరిత్రకు నిశ్శబ్ద సాక్ష్యంగా నిలిచింది. కేశవ పిళ్ళై స్థాపించిన పాఠశాలలు దేశభక్తి చర్చలకు కేంద్రాలయ్యాయి. పరిగి లోని ఏ.ఎం. లింగన్న సేవాశ్రమం స్వచ్ఛంద సేవకులకు ఆశ్రయం ఇచ్చి ఉద్యమానికి తోడ్ప డింది. కొత్తలపల్లె (బిదపనకలు మండలం) స్వాతంత్ర్య చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించింది. 1946లో గ్రామస్తులు బ్రిటిష్ వారు అటవీ సంపద తరలించకుండా అడ్డుకోవడానికి వంతెనను ధ్వంసం చేయగా, 5,000 రూపాయల భారీ జరిమానా విధించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రభుత్వం ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చినప్పుడు, ప్రజలు ఆ డబ్బుతో ఒక పాఠశాలను నిర్మించడం ద్వారా శిక్షను విద్యగా మార్చించారు - ఇది వారి చైతన్యం, దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. ఆప్రచేరువు చెన్నప్ప, దామోదర్ సింగ్, భద్కర్ కేశవయ్య, పెద్దగొండ కొండప్ప వంటి స్థానిక నాయకులు స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన గొప్ప వ్యక్తులు. మన్యం వీరుడు, స్వర్గీయ అల్లూరి సీతారామరాజు యౌవన దశలోనే వందే మాతరం ప్రభావంతో దేశభక్తిని నింపుకుని, బ్రిటిష్ దోపిడీకి ఎదురు నిలబడి, అమరత్వాన్ని పొందిన మహోన్నత నాయకుడు. తెలుగువాడి పౌరుషం ఎలా ఉంటుందో తన ధైర్యంతో నిరూపించిన వీరుడు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి కి ఈ గౌరవనీయ సభలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హృదయ పూర్వక నివాళులు అర్పించారు. వందే మాతరం శక్తి కేవలం గీతంలో కాదు, దాన్ని కార్యరూపంలో చూపించిన అనంతపురం ప్రజల్లో, రాయలసీమ ధైర్యంలో, సాధారణ మనుషుల త్యాగాల్లో ఉంది. ఈ 150 సంవత్సరాల సందర్భంగా, ఐక్యత, త్యాగం, సేవ ఈ విలువలను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## సిఐటియూ మహాసభలపై విస్తృత ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విశాఖపట్నంలో ఈ నెల 31వ తేదీ నుండి 2026 జనవరి 4వ వరకు జరిగే అఖిల భారత సిఐటియూ 18వ మహాసభలు జయప్రదంలో భాగంగా నాయకులు హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణం లో విస్తృతంగా ప్రచారం చేస్తూ అంబేద్కర్ సర్కిల్, చిన్న మార్కెట్, సివిల్ సప్లై గోదాము, వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఎల్ఐసి, విద్యుత్, మున్సిపల్ కార్యాలయాలతో పాటు అన్ని బ్యాంకులు, ఆటో స్టాండ్ ల వద్ద గోడపత్రికలను అతికించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు కోట్లాదిమంది దేశవ్యాప్తంగా ప్రభుత్వ విధానాల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తు ఉద్యమానికి ఈ మహాసభలు వేదికగా మారుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలకుపై అధిక భారాలు మోపుతున్నాయని, ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికులకు కనీసం వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగస్తులకు సంబంధించి సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ అమలు చేయాలని, స్కీం వర్కర్లను రెగ్యులర్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోదారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలని, పెంచిన ధరలు తగ్గించాలని, అలాగే కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని తదితర అంశాలపై మహాసభల్లో తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కిరణ్, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రహదారి సౌకర్యం కల్పించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం ఆరవ వార్డు శ్రీనివాస నగర్ లో మాస్టర్ పాన్ కు అనుగుణంగా రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలను కోరారు. ఈ మేరకు మంగళవారం చైర్మన్, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహమత్ పుర సర్కిల్ నుండి సాయి శ్రీనివాస్ నగర్ కు వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని, పాఠశాల, అపార్టుమెంట్లు ఉండటం వల్ల ప్రమాదాల జరుగుతున్నాయన్నారు. గృహాలు వీధిలో పెరిగాయని అందుకు అనుగుణంగా రహదారులు లేదన్నారు. ఎంజీఎం హైస్కూల్ ప్రహరీ ఆనుకొని మాస్టర్ ప్లాన్ లో ఉన్న 40 అడుగుల రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు కోరారు. అదే విధంగా కాలనీలో కాలువలను ఏర్పాటు చేసి రహదారి సౌకర్యంతో పాటు విద్యుత్ సదుపాయం కల్పించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు మాట్లాడుతూ, తమ వద్ద ఉన్న రికార్డులు పరిశీలించి నిర్ణయాన్ని తెలియజేస్తామన్నారు. అయితే మౌలిక సదుపాయాలు కల్పనలో రాజీ పడకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితోపాటు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఇంతా ప్రచారం చేస్తాం

### గలిబి పల్లి, సోమిరెడ్డిపల్లి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ.

### మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహ్మద్

ప్రజా భూమి, లేపాక్షి



ఎన్డీఏ ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఇంటింటా ప్రచారం చేస్తామని మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధి లోని గలిబి పల్లి, సోమిరెడ్డిపల్లి గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ నిసార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డిలు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 18 మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరమైతే పేదలకు ఉన్నతమైన వైద్యం కరువవుతుందన్నారు. వెనుకబడిన వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అంధదన్నారు. ఈ విషయాన్ని ఇంటింటా ప్రచారం చేయడానికి కోటి సంతకాల ఉద్యమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మావతమ్మ, నాయకులు రామాంజి, ఆన్సర్, భాస్కర్ రెడ్డి, చలపతి, మంజునాథ్, అన్జినప్ప, ఈడిగ శ్రీనివాసులు, మంజునాథ్, నాగభూషణ్ రెడ్డి, నరసింహారెడ్డి, మహమ్మద్ గౌస్ తదితరులు ఉన్నారు.

## ఐదేళ్ళ లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలి-జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సురేష్ బాబు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అయిదేళ్ల చిన్నారులందరికి పోలియో చుక్కలు అందించడ అందరి బాధ్యతని, పోలియో రహిత భారత్ గా ప్రపంచ చిత్రపటములో నిలబెట్టడానికి ఆరోగ్య వ్యవస్థలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పోలియో సూపర్ వైజర్లకు ప్రభుత్వాసుపత్రిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నూరు శాతం చిన్నారులకు పోలియో చుక్కలు అందించాలని పేర్కొన్నారు. ఈ నెల 21 తేదీ నుండి 23 తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో తొలి రోజు బూత్ నిర్వహణ, ఆ తర్వాత రెండురోజులు గృహ సందర్శనల ద్వారా నిర్వహించాలని తెలిపారు. అలాగే ట్రాన్సిట్ ప్రాంతాలు, కొత్తగా వెలసిన ప్రాంతాల్లో పోలియో చుక్కలు అందించాలని సూచించారు. అవసరమైతే మొబైల్ బూత్ లద్వారా కూడా నిర్వహించా లని ఆదేశించారు. వ్యాక్సినేటర్ల, సమీకరణ, శిక్షణ కార్యక్రమాలు సకాలంలో ముగించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ వన్నప్ప, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## 11న ఏపీ ఎన్జీవో ఎన్నికలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం తాలూకా ఏపి ఎన్జీవో అసోసియేషన్ తాలూకా ఎన్నికలు 11వ తేదీ జరుగుతాయని ప్రస్తుత తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు బి.నరసింహులు, కే.వేణుగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఎన్నికలు ఉదయం 10. 30 గంటల నుండి ప్రారంభమవుతాయన్నారు. హిందూపురం తాలూకా పరిధిలోని హిందూపురం మున్సిపాలిటీ, హిందూపురం రూరల్, లేపాక్షి ,చిలమత్తూరు, పరిగి, గోరంట్ల మండలాల్లోని ఉద్యోగులు హాజరై ఏపీ ఎన్జీవో ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు.

# 50 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన పరిటాల శ్రీరామ్

- పొడరాళ్లపల్లిలో 14మంది దళితులకు దక్కిన భూమి
- దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను రాజీ మార్గంలో పరిష్కరించిన శ్రీరామ్
- యజమానుల సమ్మతంతో 14 మందికి ఇంటి పట్టాలు ఇచ్చిన శ్రీరామ్



ప్రజా భూమి, ధర్మవరం

50ఏళ్లుగా భూమి కోసం జరుగుతున్న వివాదానికి ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శాశ్వత పరిష్కారం చూపారు. ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లి గ్రామంలో కొందరు దళితులు 51సెంట్లలో గుడిసెలు వేసుకున్నారు. అయితే దీనిపై భూ యజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో సుమారు 50ఏళ్లుగా వివాదం నడుస్తోంది. భూమి కోసం ఇరు పక్షాల వారు కోర్టుకు వెళ్లినా పరిష్కారం కాలేదు. ఈ విషయాన్ని దళితులు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. 50ఏళ్లుగా ఎవరికీ చెందకుండా ఇబ్బందులు పడుతున్నామని ఇరు పక్షాల వారు శ్రీరామ్ వద్ద వాపోయారు. దీంతో



వారితో సుదీర్ఘంగా చర్చించి.. ఇద్దరి మధ్య రాజీ కుదిర్చారు. భూ యజమానాలకు 20సెంట్లు, దళితులకు 31సెంట్లు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చారు. దీనికి ఇరు పక్షాల వారు ఒప్పుకున్నారు. 31సెంట్లలో 10సెంట్లు రోడ్లు, డ్రైనేజీలకు పోనూ మిగిలిన 21సెంట్లలో 14మందికి ఇంటి పట్టాలు అందజేశారు. దళితులకు సంబంధించిన భూమిపై తమకు భవిష్యత్ లో ఎలాంటి హక్కు లేదని యజమానులు కూడా సంతకాలు చేశారు. అనంతపురంలోని తన నివాసంలో ఇంటి పట్టాలు అందజేయగా.. ఇటు దళితులు, యజమానులు శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. 50ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై కోర్టులకు వెళ్లి.. ఏళ్ల తరబడి ఇబ్బందులు పడవద్దని.. రాజీ మార్గంలో పరిష్కరించుకుంటే ఇరువురికి మేలు జరుగు తుందని ఈ సందర్భంగా శ్రీరామ్ సూచించారు. ఇలాంటి విషయాల్లో గ్రామంలో పెద్ద మనుషులు చొరవ తీసుకుంటే బాగుంటుందని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు....

# ఇది మాటల ప్రభుత్వం కాదు.. పేదల్ని ఆదుకునే ప్రభుత్వం

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

### 19మందికి రూ.11.23లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న సునీత

ప్రజాభూమి, ధర్మవరం



అధికారం ఉన్నన్ని రోజులు మాటలు చెబుతూ.. అధికారం పోయాక విమర్శలు చేసే ప్రభుత్వం మాది కాదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 19మంది లబ్ధిదారులకు, 11లక్షల 23వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత



మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ప్రజలకు ఎలాంటి జబ్బులు వచ్చినా వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కొన్నిసార్లు ఎన్టీఆర్ వైద్య సేవలు అందక, ఇతర ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్టు చెప్పారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. అంతేకాకుండా గతం కంటే మెరుగ్గా ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. వైసీపీ నాయకులు అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలు నిర్మించకుండా.. ఇప్పుడు ఆందోళనలు చేస్తున్నారన్నారు. పీపీపీ మోడల్లో ప్రభుత్వం నిర్మిస్తుంటే.. ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ఆందోళనతో వారు ఇష్టమొచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో సిఐ సత్యబాబు మంగళవారం పర్యటించారు. మండల పరిధిలోని మడుగు పల్లి, అరకటి వేముల గ్రామాలలో అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాలతో పి ఎస్ ఐ సురేష్ ఈ తో కలిసి శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాలు శక్తి యాప్ డౌన్లోడ్ మరియు యాప్ యొక్క ఉపయోగాలు, వాట్సాప్ డీపీ పెట్టుకోవడం వల్ల కలిగే ప్రమాదం గురించి మరియు ఇంస్టాగ్రామ్ లో రీల వల్ల జరిగే ప్రమాదాలు, తెలియని



వ్యక్తులతో ఫోటో దిగితే వారు ఫోటోను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు డైల్ 100,112,1098,181 నెంబర్ల గురించి అవగాహన కల్పించడం, డ్రగ్స్ గురించి అవగాహన, సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేయాలి అని తెలియజేశారు. ఆటో ఎక్కినప్పుడు డ్రైవర్ అనుమానితునిగా ఉంటే వారి నుండి ఎలా కాపాడుకోవాలో తెలియజేయడం జరిగినది. అలాగే గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించడం జరిగినది.

# కసాపురం దేవస్థానం హుండీ లెక్కింపు



### - రికార్డు స్థాయిలో రూ.1, 07,33,695 ఆదాయం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం లో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ లెక్కింపు ద్వారా మొత్తం ఒక కోటి 7 లక్షల 33 వేల 695 రూపాయల ఆదాయం లభించిందని ఆలయ డిప్యూటీ కమిషనర్, ఈఓ మేడిపల్లి విజయరాజు తెలిపారు. 106 రోజులకు హుండీలో భక్తులు ఆలయాలకు సమర్పించిన నగదు కోటి 6 లక్షల 88 వేల 365 రూపాయలు సమకూరిందన్నారు. అలాగే అన్న ప్రసాదం ద్వారా 45 వేల 330 రూపాయల నగదు మొత్తం సమకూరిందన్నారు. దేవస్థానం చరిత్రలో రికార్డు స్థాయిలో ఇంత మొత్తంలో భక్తులు హుండీలో సమర్పించిన ఆదాయం ఇదే ప్రప్రథమం అని ఆయన చెప్పారు. బంగారు 000-024 - 200లు, వెండి 001-450 - 000, 10 డాలరు -1, 1డాలరు -3, 5 దినామ్స్ -1 ఉందన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త కె. సుగుణమ్మ, అనంతపురం జిల్లా దేవాదాయ శాఖ అధికారి బోయపాటి సుధారాణి, ఆలయ సహాయ కార్యనిర్వాణాధికారి (ఏఈఓ) ఓంకారం వెంకటేశ్వరుడు, పర్యవేక్షకులు బి.రామ్మోహన్ రావు, పి. వెంకటేశులు, ఆలయ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆలయ సిబ్బంది, పొరుగు సేవల సిబ్బంది, పల్లకి సిబ్బంది, కసాపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటరమణ, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, స్టేట్ బ్యాంక్ సిబ్బంది (కసాపురం బ్రాంచి), కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చెందిన వివిధ జిల్లాల నుండి వచ్చిన వివిధ సేవా సంస్థల సేవకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 10 డిసెంబర్ 2025

# అరటిలో సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణ పై శిక్షణా కార్యక్రమం



ప్రజాభూమి,పులివెందుల టౌన్

కనంపల్లి బక్కన్నగారిపల్లి రైతు సేవా కేంద్రం నందు అరటి సాగు చేయుచున్న రైతు సోదరులకు సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణ చేపట్టవల సిన సస్యరక్షణ చర్యలు,గెలల యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమంలో అరటి పరిశోధనా స్థానం, కొవ్వూరు సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త రవీంద్ర కుమార్ , ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు పాల్గొన్నారు. శాస్త్రవేత్త డా. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అరటి పంటలో ఎరువులు వేయటం అనేది మొక్కలు నాటిన 20 రోజుల నుండి ప్రారంభించాలని, 7 నెలల వరకు అరటి కి వాడా ల్సిన ఎరువులలో 80 శాతం వేసుకోవాలని మిగ తా 20 శాతం గెల వేసిన తర్వాత వేసుకోవాలని, గెల వేసిన తర్వాత మొక్కకు మనం ఎంత ఎరు వులు వేసిన తక్కువ గ తీసుకుంటుందని ఆయన తెలిపారు. అరటి లో మొక్కలు నాటిన తర్వాత రోజుకు 10లీటర్ నీరు ఒక మొక్కకు, పెరుగుదళ దశలో 15-20 లీటర్ల నీరు, గెల వేసిన తర్వాత వేసవి కాలం లో చెట్టుకు 25-30 లీటర్లు నీరు అవసరం అవుతుందని తెలియజేశారు. అరటి లో కాయల మీద తామర పురుగుల ఉధృతుని తగ్గించడానికి మొగ్గ మొక్క మీద నిటారుగా ఉన్న దశలో ఇమిడాక్లోప్రిడ్ 0.6 ఎంఎల్ లీటర్లు నీటికి కలుపుకొని ఒక్కొక్క మొగ్గకు 50-100 మిల్లి లీటర్లు మందు ద్రావణం వెళ్లేలా సూది తో ఇంజక్షన్ వేసుకోవాలని, గెల నాణ్యత పెరిగే దానికి 0:0:50 5 గ్రాములు గెలకు పిచికారి చేసుకోవాలని, గెలలకు తోడుగులు వేసుకోవాలని తెలియజేసారు. సిగటోక ఆకుమచ్చ తెగులు వ్యాపించిన తోటల్లో ఆకులు తక్కువై కాయలు మాగే అవకాశం ఉందని తక్కువ తీక్షణత కలిగిన మందుల నుండి ఎక్కువ తీక్షణత కల మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అరటి ఆకులపై మచ్చలు కనిపిం చక ముందు క్లోరోతలోనిల్ 2 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని, ఆకుల పై మచ్చలు కనిపించిన తర్వాత ప్రొపెకోనాజోలు 1 ఎంఎల్ లీటర్ నీటికి,మినరల్ ఆయిల్ 10 మిల్లి లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. గెల వేసిన తర్వాత ట్రైఫ్లోక్సి స్ట్రోబిన్, టేబుకోనాజోలు 1.4 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలియ జేశారు.ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబు మాట్లాడు తూ అరటి గెలలకు మొగ్గ ఇంజక్షన్లు ,గెలలకు తొడుగులు వేసుకున్నట్లయితే ఉద్యాన శాఖ వారు 50 శాతం రాయితీ 25500 ఇస్తారని, కాయ నాణ్యతను పెంపొందించుకునే దానికి గెలవేసిన వెంటనే తామర పురుగులను నివారించేందుకు తగిన మందులను పిచికారి చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతు ఇటీవల కురిసిన వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని, ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా, పోటాష్ లను డ్రిప్ లో పంపించాలని వారు రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలు

## పేదలకు ఆమె చేసే సేవలు వెలకట్టలేనివి : జన్మదిన కేక్ కట్ చేసిన వైఎస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని జగన్ క్యాంపు కార్యాల యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలను వైకాపా నాయకుడు పద్మనాభరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ రుక్మిణి దేవి, మాజీ చైర్మన్ రసూల్, సాంబశివారెడ్డి, దేరంగుల చంద్ర మౌళి ల ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి కార్యకర్తల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ భారతి రెడ్డి నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు ఆకాంక్షించారు. వైయస్ భారతి రెడ్డి పేద పిల్లలు చదువుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రత్యేక పాఠశాలలు నిర్మించడం జరిగిందన్నారు. ఆ పాఠశాలలో వందల మంది పిల్లలు చదువుకోవడం జరుగుతుందన్నారు. బుద్ధి మాంద్యం పిల్లల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పా టు చేసి వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం జరుగుతుందన్నారు.ఇటు ప్రింట్ మీడియా, ఎల క్ట్రానిక్ మీడియాను, వందల మందికి ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. భారతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించి వేల మందికి జీవనోపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అలాంటి గొప్ప మనిషి వైఎస్ భారతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, సోపాల వీర, చెన్నూరు కార్తీక్, గంగిరెడ్డి, సంపత్, కోళ్ల భాస్కర్, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు, కార్యక రలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని ప్రజల డిమాండ్

## సమస్య పరిష్కారం వరకు శాంతియుత నిరసనలు,ర్యాలీలు కొనసాగుతాయని సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలు భౌగోళికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా కడప జిల్లాతో ముడిపడి ఉన్న ప్రముఖ మండలాలైనా, వాటిని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటికి క్లబ్ చేయడం మండల వాసులు జీర్ణించుకోలేని నిర్ణయమని రాష్ట్ర మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక హరిత హోటల్లో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల ప్రజలు, నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం మానవహారం గా నిలబడి శాంతియుత నిరసన తెలిపారు. ప్రజల సమస్యలను వివరించిన నాయకులు మాట్లాడుతూఈ రెండు మండలాలు కడప జిల్లాకు అత్యంత సమీపంలో ఉండటమే కాక, ప్రజల రాకపోకలు, పాలనాపరమైన వ్యవహారాలు, ప్రభుత్వ కార్యాలయాలపై ఆధారపడే విధానం అన్నీ కడపకే అనుబంధంగా ఉన్నాయని పేర్కొన్నారు కేవలం పరిపాలనా పునర్వ్యవస్థీకరణ పేరిట ఈ మండలాలను అన్నమయ్య జిల్లాలో కలపడం స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని, పూర్వవిధంగానే కడప జిల్లాలో ఉంచాలని సామరస్యపూర్వకంగా, కానీ ధృఢంగా డిమాండ్ చేస్తున్నామని నాయకులు స్పష్టం చేశారు ఈ సమస్యను తక్షణమే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను నేరుగా కలిసి ప్రజల ఆవేదనను వివరించి పరిష్కారానికి విన్నవించేందుకు సిద్ధంగా ఉన్నామని కొమర వెంకట నరసయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో డా.శివకుమార్, మోహన్ రెడ్డి, ఉన్నం కిరణ్ స్వామి, ఈశ్వరయ్య, పాముర సుబ్రహ్మణ్యం, రఘురామకృష్ణ నాయుడు, సి.చంద్ర, గంజి సుబ్బరాయుడు, డా.కృష్ణ, శ్రీకాంత్, అవ్వారు రవి, హోటల్ సత్తార్, మౌలాలి, పసుపులేటి మల్లికార్జున, షేక్ అమానుల్లా, సయ్యద్ చాంద్ బాషా, గుర్రంకొండ శీను తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట కోసం పోరాటం ఉధృతం"కడపలో ఉంచాలి.. లేదంటే రాజంపేటనే జిల్లా కేంద్రం చేయండి"

## నాలుగో రోజు దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి



ప్రజాభూమి ఒంటిమిట్ట :

ఒంటిమిట్ట జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాలుగో రోజుకు చేరుకుంది. మండల భవిష్యత్తు కోసం ప్రజలలో నెలకొన్న ఆవేదన, ఐక్యత, సంకల్పం శిబిరం మొత్తం గట్టిగా వినిపించింది. ఈ రోజు దీక్షలో ఎంపిటిసి భాష, మామిడి మురళీమోహన్, కొత్తపల్లి పిరయ్య, కల్లూరు బాబు సాహెబ్, కల్లూరు చిన్నబాబు, మాడా వెంకటసుబ్బయ్య, వేంపల్లి మహమ్మద్ హుస్సేన్, మోడే శీతల నాయక్ పాల్గొని మండల హక్కుల కోసం తమ ధృఢనిశ్చయాన్ని వ్యక్తం చేశారు. నాలుగో రోజు దీక్ష శిబిరాన్ని ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల భావాలని ప్రభుత్వం గౌరవించాలని, ఒంటిమిట్ట ప్రజల స్పష్టమైన అభిప్రాయం రెండు మాత్రమే అని చెప్పారు – "మేము కడప జిల్లాలోనే ఉంటాం. అంతే కానీ మార్చాలని చూస్తే రాజంపేటను జిల్లా కేంద్రం చేయండి. రాయచోటి వద్దు" అని కఠినంగా స్పష్టం చేశారు.ప్రారంభ కార్యక్రమానికి లాయర్ రామదాసు, పాటూరు గంగిరెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, కట్టా యానాదయ్య, రఘురాం రెడ్డి, చల్లా రోశయ్యతో పాటు జేఏసీ సభ్యులు హాజరయ్యారు. శిబిరంలో రోజు రోజుకు పెరుగుతున్న పాల్గొనేవారి సంఖ్య, ప్రజాస్పందన చూస్తే ఒంటిమిట్టను కడపలోనే కొనసాగించాలని ప్రజలు గట్టిగా నిలబడుతున్నారన్న సంకేతాన్ని మరింత బలపరిచింది.

# "కడప ముద్దు - రాయచోటి వద్దు" నినాదాలతో ఉధృతమవుతున్న పోరాటం : ఒంటిమిట్ట జడ్పిటిసి



ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటి మిట్ట, సిద్ధవటం మండలాలను పూర్వంలాగే కడప జిల్లాలో కొనసాగించాలని జేఏసీ నేతల పాటూరి గంగిరెడ్డి,లాయర్ రామదాసు, కట్టా యామాలయ, ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు జోరుగా సాగుతున్నాయి. ప్రజల ఆందోళన మరింత ఉధృతమవుతున్న నేపథ్యంలో, దీక్ష చేస్తున్న వారికి సంఘీభావంగా జెడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎంపీటీసీ సుంకేస్తుల భాష, సాలా బాదు బుజ్జి ,తదితర జేఏసీ నాయకులు ముందుకు వచ్చారు బుధవారం భారీ ర్యాలీతో పాటు రిలే నిరాహార దీక్షను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. కడప-చెన్నై జాతీయ రహదారి పక్కన రామాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించే ఏర్పాట్లు పూర్తిస్థాయి పరిశీలనతో కొనసాగుతున్నాయి మండల ప్రజల భావోద్వేగాలకు దారితీసిన ఈ పోరాటంలో "కడప ముద్దు- రాయచోటి వద్దు" అనే నినాదాలు మారుమోగుతున్నాయి. స్థానికుల జీవన విధానం, పాలనాపరమైన అవసరాలన్నీ కడపతోనే ముడిపడి ఉన్నాయని, జిల్లాల పునర్విభజన పేరు చెప్పి తమను రాయచోటికి కలపడం ప్రజలు ఏ మాత్రం అంగీకరించబోవట్లేదని నాయకులు స్పష్టం చేస్తున్నారు ప్రజల సంకల్పం స్పష్టమైందన్నట్లుగా, జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ప్రభుత్వం పునరాలోచించాలని, ఒంటిమిట్ట-సిద్ధవటం మండలాలను కడప జిల్లాలోనే ఉంచాలని పెద్ద ఎత్తున డిమాండ్ వ్యక్తమవుతోంది.

# కాంగ్రెస్ పార్టీ లక్కిరెడ్డిపల్లి ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీ

## లక్కిరెడ్డిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తా



ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

లక్కిరెడ్డి పల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొగల్ ఇర్షాద్ అలీ రాయచోటి లో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నుండి నియామక పత్రం అందుకున్నట్లు మొగల్ ఇర్షాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డి పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని లక్కిరెడ్డిపల్లి మండల మరియు పరిసర ప్రాంత గ్రామాలన్నిటిని సమానమైన అభివృద్ధి కోసం అడుగులు వేస్తానని ఆలాగే పేద ప్రజల సామాన్య ప్రజల హక్కులపై పోరాడుతానని,రాబోవు రోజులలో కార్యాచరణ రూపొందించుకొని ప్రజల సమస్యలపై పోరాడతానని జిల్లా నాయకత్వం ఆదేశాలను పాటిస్తూ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకుని ప్రజాధరణ చూరగొనేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతారని తెలిపారు జిల్లా నాయకత్వం నాపై నమ్మకం ఉంది నన్ను లక్కిరెడ్డిపల్లి మండల ఉపాధ్యక్షులుగా నియమించినందుకు నా శక్తివంచన లేకుండా పనిచేస్తామని జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీసీసీ గాజుల భాస్కర్ గారు రాయచోటి పట్టణ అధ్యక్షులు షేక్ బాబా సర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# మానవ హక్కులు.. మాటల్లో మాత్రమేనా?




ప్రజా భూమి తొండూరు:

ప్రతి సంవత్సరం డిసెంబర్ 10 వస్తే వేదికలు సిద్ధమవుతాయి. నినాదాలు, పోస్టర్లు, ప్రసంగాలుఅన్నీ గొప్పగా వినిపిస్తాయి. కానీ అదే రోజునుఒక చిన్నారి కూలీగా పనిచేస్తున్న వీడియో వైరల్ అవుతుంది. ఒక మహిళపై హింస జరిగినా విచారణలో ముందుగా ఆమెనే ప్రశ్నిస్తారు.ఆసుపత్రి గడప వద్ద చికిత్స దొరకక ఒక రోగి ప్రాణం కోల్పోతాడు. న్యాయం కోసం కోర్టు చుట్టూ తిరిగే పేదవాడికి తీర్పు మాత్రం సంవత్సరాల తర్వాతే వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో "మానవ హక్కులు" పుస్తకాలలో ఉన్న పదాల్లా మిగిలిపోతున్నాయి. హక్కుల గురించి మాట్లాడేవారు వేల మంది. అమలు చేసే వారు మాత్రం కొంతమంది.చట్టాలు ఉన్నాయికాని చట్టాలు కాపాడే చేతులు చాలాచోట్ల బలహీనంగా ఉన్నాయి. మానవ హక్కులు అంటే ఒకరోజు జరుపుకునే దినోత్సవం కాదు. "మనిషిని మనిషిగా గౌరవించడం" అనే సాధారణ విలువ. అది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదుప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం.మానవత్వం నిలిస్తేనే హక్కులు నిలుస్తాయి.మనం మౌనం వహిస్తే హక్కులు ఎప్పటికీ శబ్దం చేయవు. అభ్యుదయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కుప్పం వాసుదేవాచారి.

# ఘనంగా వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలు

## కేకు స్వీట్లు పంపిణీ చేసిన మాజీ చైర్మన్




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో మాజీ చైర్మన్ ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె జన్మ దిన కేకును మాజీ చైర్మన్ చిన్నప్ప,పట్టణ అధ్యక్షు డు హాల్ గంగాధర్ రెడ్డి, చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ నాగరాజు, ఎస్టి నాయకుడు అంజనప్ప, నూరుల్లా, కనక, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళిలు కట్ చేసి పంపిణీ చేశారు, అనంతరం తోపుడుబండ్ల వ్యాపారస్తులకు రసూల్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ భారతి రెడ్డి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు, ఆపదలో ఉన్నవారికి అండ గా నిలుస్తున్నారని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. మంగళ వారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలోని 34 మంది లబ్ధిదా రులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 14,76, 912 (పద్నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు) విలువైన చెక్కుల ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు సహకారంతో, బిటెక్ రవి కృషితో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందుతోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఓబుల్ రెడ్డి, సంజీవ్, కూటమి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

## హాకీ పోటీలను ప్రారంభించిన జడ్పిటిసి లతారెడ్డి



ప్రజాభూమి,పులివెందుల టౌన్

విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవి ష్యత్ సాధించవచ్చు అని జెడ్పిటిసి లతారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ధ్యాన్చంద్ క్రీడా మైదానంలో అండర్ 17 రాష్ట్రస్థాయి హాకీ పోటీల ప్రారంభోత్సవానికి హాజరైన మారెడ్డి లతారెడ్డి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారం భించారు.?అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులకు స్ఫూర్తినింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి హాకి పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి మంచి స్పందన లభించిందని 13 టీములు రావడం విశేషం అన్నా రు. విద్యార్థులకు క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన క్రీడాకారులను ఆమె అభినందించారు. అలాగే క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు తన వంతు సహకారంగా రూ 10,000 నగదు బహుమతిని ఆమె ప్రకటించారు. రెండో బహుమతిగా రిటైర్డ్ పి ఈ టి విజయ ప్రసాద్ రెడ్డి 5,000,హాకీ అసోసి యేషన్ మూడో బహుమతిగా 3000,బెస్ట్ ప్లేయర్స్ కి 6000 మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ప్రకటించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులకు మారెడ్డి లతా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషన్ రెడ్డి, పుష్పగిరి స్కూల్ కస్పాండెంట్ ,టీడీపీ నాయకుడు ఓబుల్ రెడ్డి ,అధికారులు, హాకీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకల ను పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి ,పులివెందుల మహిళా అధ్యక్షురాలు బుసిపాటి విజయ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ఆమె జన్మదిన కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో దృడసంకల్పం, ధైర్యవంతమైన నాయకత్వం, ప్రజల పట్ల నిర్విరా మ సేవకు ప్రతీకగా నిలిచిన గొప్ప వ్యక్తి సోనియా గాంధీ అన్నారు. కేంద్రంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం బాగుపడుతుంది అన్నా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర బాబు , రాయపాటి రాజా, డివి నాగరాజు , డివి విజయేంద్ర ,డివి విఘ్నేష్ , బాషా , జగంరెడ్డి, బి.రాజా, తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాకు పర్యటనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు



ప్రజా భూమి, కడప సిటీ :

మంగళవారం నాడు కడపజి ల్లా పర్యటనకు ఆంధ్రప్రదేశ్ శా సనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విచ్చేయగా ఆయన కు విమానాశ్రయంలో టి డీపీ పొలిట్ బ్యూరో సభ్యులు,జి ల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం వారు జ మ్మలమడుగు నియోజకవర్గం పొట్లదుర్తి గ్రామంలో అనకాప ల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృ మూర్తి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల లర్పించారు.సీఎం రమేష్ కు టుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు,రాష్ట్ర టీడీపీ నాయకు లు,జిల్లా నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 10 డిసెంబర్ 2025

# తుఫాన్లతో రోడ్లు నాశనం అధికారుల నిర్లక్ష్యం

**ప్రమాదాల పంటగా సేకరిస్తున్న రహదారి -పిల్లల పాఠశాలకు వెళ్లే మార్గం మరణ మార్గంగా మారింది**

ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు





తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలో రహదారి దుస్థితి ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోంది.వరుసగా మూడు తుఫాన్లు దాటినా కనీసం ఒకసారి కూడా మరమ్మత్తులు జరగలేదు.అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.కోట-సూళ్లూరుపేట ప్రధాన రహదారి మార్గం పూర్తిగా గుంటలతో నిండిపోయింది.కొత్తగుంట నుంచి పూలతోట వరకు ప్రయాణం నరకయాతనగా మారింది.సింగనాల్తూరు, కల్లుర్తిపాడు, నార్త్ వత్తూరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాఘువారిపాలెం, ఆరూరు, తాడిమేడు ప్రాంతాల్లో రహదారి చెరువులా మారింది.వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.రైతులు వ్యవసాయ అవసరాల కోసం పురుగుమందులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పిల్లలు పాఠశాలలకు వెళ్లే మార్గం మరణ మార్గంగా మారింది.దిత్వ తుఫాన్ తర్వాత రహదారి పూర్తిగా ధ్వంసమైంది.గుంతల్లో నీరు నిల్వవడంతో రహదారి కనిపించకుండా పోయింది.వాహనదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.అధికారులు మాత్రం స్పందించకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. కనీసం అత్యవసర మరమ్మత్తులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.రహదారి పునర్నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థులు, రైతులు, వాహనదారుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. కనీసం అత్యవసర మరమత్తులు చేయాలని రహదారి పునర్నిర్మాణానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లిబి

# కళత్తూరు ముంపు బాధితులకు పరిహారం పెంచాలి- సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం




కేవీబీపురం మండలంలో గత నెల నవంబర్ 6వతేదీన రాయల చెరువు కట్ట తెగి వరద ముంపుకు గురైన కళత్తూరు దళితులకు ప్రభుత్వం ఇచ్చే 10 వేలు పరిహారం చాలదని , కనీసం 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు %ఀ% సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . ఈరోజు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వం తరఫున పరిహారాన్ని రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి పదివేల రూపాయలు వంతున పరిహారం ప్రకటించారని , ప్రతి ఇంటిలో కనీసం లక్ష రూపాయలకు తక్కువ కాకుండా ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీలు, ఫ్రిజ్ లు,వాషింగ్ మిషన్ లు ఇతర నిత్యావసర వస్తువులు సర్వస్వం కొట్టుకుపోయి నిరాశ్రయులైన పేదలకు ప్రభుత్వం 10వేలు ప్రకటించడం దారుణమని తక్షణమే కనీసం 50 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. ఆవులు గేదెలు గొర్రెలు మేకలు 900 పైగాచనిపోతే అధికారులు కేవలం 625 మాత్రమే చనిపోయినట్టు వాటికి మాత్రమే పరిహారం ప్రకటించడం, మరియు వ్యవసాయ భూములు ఇసుకమేట వేసినవి 1050 ఎకరాలు, నీటి ప్రవాహానికి కోతకు గురైనవి కేవలం 287 ఎకరాలని అధికారులు లెక్కలు తేల్చారని ఇది కరెక్ట్ కాదని జనార్ధన్ తెలిపారు. పాతపాలెం ,ఎస్ ఎల్ పురం, ఓళ్లూరు , కళత్తూరు గ్రామాలలోని రైతులు కు చెందిన సుమారు 2000 ఎకరాలకు పైగా ఇసుక మేటలు వేసి, వరద ప్రవాహానికి కోతకు గురైనటివి ఉన్నాయని జనార్ధన్ తెలిపారు. మరియు సాగునీటి బావులు, సాగునీటి బోర్లు ,విద్యుత్తు స్టార్ట్ లు ,మోటర్లు, పైపులు, డ్రిప్ ఇరిగేషన్ పైపులు లాంటివి కొట్టుకుపోయి రైతులకు తీవ్ర నష్టం జరిగిందని జనార్ధన్ వాపోయారు. దళితులకు శాశ్వత నివాస సాగుభూమి సౌకర్యాలు కల్పించడం కొరకు కలెక్టర్ గారు చొరవ తీసుకొని వారు కోరిన దగ్గర మెట్ట ప్రాంతంలో ప్రత్యామ్నాయం భూమి ఏర్పాటు చేసి రైతు కుటుంబానికి రెండు ఎకరాలు సాగు భూమి ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం నాయకులు చొరవ తీసుకొని బాధితులకు బాసటగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్దశ

- ఎన్డీఏ సర్కార్ సహకారంతో చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎన్.హెచ్.ఏ.ఐ కనెక్టివిటీ
- ప్రాంతీయ అభివృద్ధికి దోహద పడనున్న రోడ్ల అనుసంధానం
- త్వరలో పనులకు శ్రీకారం చుట్టనున్న జాతీయ రహదారుల సంస్థ
- భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు బ్యూరో

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్దశ పట్టనుంది.కుప్పం%-%హోసూర్%-%బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ %-% ఎన్ హెచ్ -140లకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.. ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ అంశాన్ని లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగా.స్పందించిన భారత ప్రభుత్వం రహదారుల అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.జాతీయ రహదారుల అనుసంధానంపై స్పందించారు,ఆంధ్రప్రదేశ్, చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని కొనియాడారు. ఏపీకి బాసటగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా రహదారుల అనుసంధానానికి సంబంధించి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మరిన్ని వివరాలు మీడియాకు వెల్లడించారు. భారతదేశంలోని జాతీయ రహదారులను మెరుగుపరచడం , అనుసంధానం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలను, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా రవాణా సమయాన్ని, ప్రమాదాలను తగ్గించేందుకు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ తోడ్పడుతుందని చెప్పారాయన. అదేసమయంలో ప్రాంతాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సాహించడం ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ లక్ష్యమన్నారు. ఈ నేపథ్యంలోనే తాను కుప్పం–హోసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే– కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ –ఎన్ హెచ్–140 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి ఫలితాన్ని రాబట్టినట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా కుప్పం–హోసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే( 56 కి.మీ) ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ ద్వారా రాష్ట్రాల మధ్య స్నేహ పూరిత బంధాలను బలోపేతం చేస్తుందని, పారిశ్రామిక వృద్ధికి మద్దతు ఇస్తుందని, వ్యవసాయ-పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధిని పెంపొందిస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు.అలాగే బికాపేకాకం టెంపుల్ లింక్ రోడ్ – ఎన్ హెచ్–140 స్పూర్ 0.75 కి.మీ పొడవును మెరుగుపరచడం వల్ల కాణిపాకం ఆలయానికి రాకపోకలు సాగించేందుకు యాత్రికులకు సౌలభ్యంగా ఉంటుందని, ప్రాంతీయ అందుబాటును పెంచుతుందని తెలియజేశారు.ఈ ప్రాజెక్టులను వరుణ్ అగర్వాల్, సీజీఎం (టెక్నికల్), ఎన్‌హెచ్ఏఐ, న్యూ ఢిల్లీవారు స్వీకరించారని, వారి మద్దతుతో, డి పి ఆర్ ల తయారీ కోసం టెండర్లని 2025 సెప్టెంబర్‌లో పిలవబడిందన్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన బిడ్లు 2025 అక్టోబర్ 1న అందాయని , అంచనా ప్రక్రియ సమావేశంలో బిడ్డర్లు పాల్గొని, ఓ నిర్ణయానికి వచ్చారని, టెండర్ కేటాయింపులు 2025 డిసెంబర్15.న జరగనుందని ఆయన తెలిపారు.జాతీయ రహదారుల సంస్థ త్వరలో పనులకు శ్రీకారం చుట్టనుందని, దీంతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదారులకు మహర్దశ పట్టనుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీకి సంబంధించిన వివరాలను వివరించారు.

## స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ఆందోళన పడద్దు- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ వ్యాధి నివారణ, చికిత్స చర్యలపై ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం ఉదయం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్క్రబ్ టైఫస్ అనేది "చిగ్గర్ మైట్" అనే చిన్న పురుగు కాటు వల్ల కలిగే ఇన్ఫెక్షన్ అని తెలిపారు. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి ప్రాంతాలు, పశువుల కొట్టిలు వంటి చోట్ల ఎక్కువగా వ్యాపిస్తుందని, కాటు వేసిన చోట నల్ల మచ్చ ఏర్పడడంతో పాటు తీవ్రమైన జ్వరం వస్తుందని వివరించారు. ఐదు రోజులకు మించి జ్వరం, తలనొప్పి, శరీరంపై నల్ల మచ్చ లేదా స్కార్, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనుమానిత కేసులు నమోదు అయిన వెంటనే రాపిడ్ రెస్పాన్స్ టీమ్ స్పందించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ టెస్ట్‌ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని, అనుమానిత కేసుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి నిశ్చిత నిర్ధారణ పరీక్షల కోసం సిమ్స్ లేదా రుయా ఆసుపత్రులకు పంపించాలని ఆదేశించారు. అలాగే సిమ్స్, రుయా ఆసుపత్రుల మైక్రో బయాలజీ విభాగాలు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించుకొని పరీక్షలను వేగవంతం చేసి జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యాప్తి నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, జిల్లా సర్వైలెన్స్ అధికారి డాక్టర్ జితేంద్ర, మైక్రో బయాలజీ ల్యాబ్ హెచ్ఓడీలు, రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, జిల్లా, ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 13 న ఏపీ ఎన్జీజీవో జిల్లా అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు బ్యూరో

ఈ నెల 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ( ఏపీ ఎన్జీవో ) చిత్తూరు జిల్లా అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని ఏపీ ఎన్జీవో చిత్తూరు జిల్లా అధ్యక్షులు కే రాఘవులు వెల్లడించారు. స్థానిక ఏపీ ఎన్జీవో జిల్లా కార్యాలయ భవనంలో నిర్వహించే ఎన్నికలకు ఏపీ ఎన్జీవో గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగాను, గుంటూరు జిల్లా కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్ సహాయ ఎన్నికల అధికారిగాను, అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జగదీశ్వరరావును ఎన్నికల పరిశీలకులుగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నియమించినట్లు పేర్కొన్నారు. పై ఎన్నికల నిర్వహణకు అసోసియేషన్ కు సంబంధించి జిల్లాలోని 6 తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆయా తాలూకాల కార్యవర్గ ప్రతినిధులు తప్పక హాజరుకావాలని కోరారు ఈ మేరకు మంగళవారం సాయంత్రం రాఘవులు ఒక ప్రకటన విడుదల చేశారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయానికి నూతన పాలకమండలి ఎంపిక



ప్రజా భూమి ప్రతినిధి – నగరి

పట్టణ పరిధిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయానికి నూతన మండలిని మం గళవారం ఆర్యవైశ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ పరిధిలోని ఆర్యవైశ్య సమక్షంలో పాలక మండలి ఎంపిక జరుగగా గౌరవ అధ్యక్షులుగా రొక్కంబాబు, అధ్యక్షులుగా బ్రహ్మానందం, ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా మాదాలం శ్రీరామ్‌బాబు, ఉపకార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా కోటేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యులుగా చంద్రశేఖర్‌గుప్తా, డిల్లిబాబు, సత్యనారాయణ, అరుణ్‌కుమార్, డిల్లిఅజయ్, భాస్కర్ లీగల్ అడ్వైజర్‌గా చిరంజీవులు, వరదరాజులుబాబు, సలహాదారులుగా శ్రీనివాసులు, చంద్రబాబు, విజయ్‌కుమార్ నియమితులయ్యారు. నూతన కమిటీ సభ్యులను ఆర్యవైశ్యులు దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తోడ్పటంతో పాటు, ఆలయం తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రధాన పాత్ర వహిస్తామన్నారు.

## ఎట్టకేలకు సైదాపురం - డేగపూడి రోడ్డు కు మోక్షం



ప్రజాభూమి ప్రతినిధి- సైదాపురం:

స్థానిక సొసైటీ కార్యాలయం నందు టీడీపీ శ్రేణులు మం గళవారం మీడియా సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా టిడిపి మండల అధ్యక్షుడు కొండూరు సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ సైదాపురం నుండి డేగపూడి వరకు ఎనిమిది కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులతో రోడ్డు పనులు జరగనున్నాయని.అలాగే ఊటుకూరు నుంచి పెరుమాళ్ళపాడు వరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు తో రోడ్డు పనులు అతి తొందరలోనే ప్రారంభించబోతున్నందుకు సంతోషిస్తున్నామన్నారు.ఈ రోడ్డు పనుల నిమిత్తం ఇందుకు కృషిచేసిన వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ధన్యవాదములు తెలియజేశారు.అతి తొందరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు,ఏం సి డైరెక్టర్ రాఘవరెడ్డి, రమణయ్య నాయుడు,విజయ్ రెడ్డి, సురేంద్ర,కేపీ రాజు,వెంకటకృష్ణ రాజు వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు రెడ్డి,వెంకటేశ్వర్లు,ఆవుల చిట్టిబాబు,బోయిన రమేష్ బాబు,అమ్మినేని రమేష్ నాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్రీడోత్సవానికి శుభారంభం, ఉత్సాహంగా పాల్గొన్న గురువులు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ





తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయుల ఆటల ప్రారంభ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో వెంకట రత్నమ్మల, చేతుల మీదుగా క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ.. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆరోగ్యానికి, టీమ్ స్పిరిట్‌కి ప్రతీక అని అన్నారు. ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం విద్యార్థులకు కూడా స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మం డలంలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తు న్న ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయి



నీలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని ప్రాంగణాన్ని సందడిమయం చేశారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి అని తెలిపారు. రోజంతా కొనసాగనున్న ఈ ఉపాధ్యాయుల క్రీడోత్సవం ద్వారా గురువుల మధ్య సాన్నిహిత్యం, స్నేహభావం పెంపొందడమే కాకుండా..విద్యా రంగంలో క్రీడల ప్రాధాన్యతను మరింతగా చాటిచెప్పేందుకు అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు...

## అన్నదాన కార్యక్రమానికితుడా చైర్మన్‌ని ఆహ్వానించిన గ్రామస్తులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం వద్ద వెలసిన ఉన్న శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో ఈ నెల 12 వ తేదీన అన్నదాన నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసా మంగాపురం గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని పాల్గొనవలసినదిగా శ్రీనివాసా మంగాపురం గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచిత వేరుసెనగ విత్తనాల పంపిణీ

**సూళ్లూరుపేట ఫెడ్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర పథకం అమలు**



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరువతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విత్తనోత్పత్తి పథకం కింద రైతులకు ఉచిత వేరుసెనగ విత్తనాల పంపిణీ నిర్వహించారు. సూళ్లూరుపేట ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో చైర్మన్ బి.కన్నయ్య నాయుడు, ఫీల్డ్ సూపర్వైజర్ టి.గోపీకృష్ణ, అకౌంటెంట్ యు.చైతన్య, డైరెక్టర్ మణెమ్మ తదితరులు పాల్గొని రైతులకు విత్తనాలను అందజేశారు. రైతు సంఘం వినియోగదారుల కన్వీనర్లు కూడా పాల్గొని ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు లభిస్తున్న ప్రయోజనాలను వివరించారు. ఉచిత విత్తనాల పంపిణీతో రైతులు రాబోయే సాగు సీజన్ పట్ల నమ్మకంగా ఉన్నారని నిర్వాహకులు తెలిపారు...

## నగరి చిత్తూరుకు బస్సులు నడపండి



ప్రజాభూమి ప్రతినిధి – నగరి

నగరి, నిండ్ర, విజయపురం మండలం ప్రజలకు అనుకూలంగా నగరి నుంచి చిత్తూరుకు బస్సులు నడపాలని పుత్తూరు డిపో మేనేజర్ మహేంద్రకు నగరి అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం పుత్తూరుకు ఆర్టీసీ డిపోకు వెళ్లిన వారు నగరి నుంచి చిత్తూరుకు బస్సులు ఎక్కువగా లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇక్కట్లను డిపోమేనేజర్‌కు వివరించారు. గతంలో నగరి వేలూరు-నగరి, చిత్తూరు- నగరి, బలిజ కండ్రిగ – సత్యవేడు బస్సులు, మదనపల్లి బస్సులు నగరి మీదుగా వెళ్లేవన్నారు. ప్రస్తుతం సత్యవేడు బెంగళూరు బస్సు మినహా చిత్తూరుకు నగరి మీదుగా ఇతర ఆర్టీసీ బస్సులు లేవన్నారు. ప్రజలు అనేమార్లు విన్నవించుకున్నా చిత్తూరుకు బస్సులు నడపడం లేదన్నారు. ముందున్న బస్సులను పునరుద్ధరించాలన్నారు. అనంతరం ఆర్టీసీ పుత్తూరు డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రయాణీకులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కోదండయ్య, నిజాం, వేలన్, గోపీ, రవి, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలోడివిజనల్ స్థాయి టెక్టూల్ కార్యక్రమం పూర్తి..!



ప్రజాభూమిప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి శ్రీవిద్యావతి ఉన్నత పాఠశాలలో టెక్టూల్ కార్యక్రమం లోభాగంగా డివిజనల్ స్థాయి పరిశీలనకు డిసెంబర్ 8, 9 తేదీలలో రెండు రోజుల శిక్షణ అభ్యాసం సాఫీగా పూర్తి అయింది. ఈ శిక్షణలో ఎర్రవారి పాలెం, పాకాల, చిన్న గొట్టిగలం, మరియు చంద్రగిరి మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కోర్స్ డైరెక్టర్ గా కె. భాస్కర్ బాబు శిక్షణ కార్యాచరణను విజయవంతంగా నిర్వహించారు. చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. లలిత కుమారి,మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు పాఠశాల యొక్క ఆన్లైన్ విధి విధానాలు పై సూచనలు అందించడం జరిగింది. ఈ శిక్షణ లో ఉపాధ్యాయులకు ఉత్తమమైన విద్యను అందించడానికి విలువైన అవగాహన కల్పించారు.

## ప్రపంచ మానవ హక్కుల కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన కృష్ణమూర్తి రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చెందిన కృష్ణమూర్తి రెడ్డి ప్రపంచ మానవ హక్కుల జనరల్ సెక్రటరీగా మరియు యాంటీ క్రైమ్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభాగానికి నియమించబడ్డారు. ఈయన మండలంలో చిలమత్తూరుగా ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ గా గుర్తింపు పొందారు. ఈ సం దర్భంగా కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ. తన పై నమ్మకంతో పై రెండు పదవులు నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తనకిచ్చిన పదవులకు సరైన న్యాయం చేకూరుస్తానని, ప్రజలకు సేవచేస్తానని, ప్రజా సేవకునిగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు...

ప్రజాభూమి



# హత్య కేసు ఛేదించిన వరదయ్యపాలెం పోలీసులు

## -నలుగురు నిందితులు అరెస్టు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లక్ష్మీపురంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేధించారు. ఈ సందర్భంగా వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యవేడు సీఐ మురళి కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 30వ తేదీన వరదయ్యపాలెం మండలం సీఎల్ఎన్ పల్లె మిట్ట హరిజనవాడకు చెందిన వంట మాస్టర్.హరి అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు హత్య చేసి సమీపంలోని పాడుబడిన ఇంటిలో మృతదేహాన్ని పడేసి వెళ్లిన ఘటన కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న ఎస్సై మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. తమిళనాడు రాష్ట్రం చెన్నై నుంచి గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్న గౌతమ్, ప్రేమ్ కుమార్ అనే అన్నదమ్ములు ఇద్దరు హరితో స్నేహంగా ఉండేవారు. గౌతమ్ స్థానికంగా ఏసీ పరిశ్రమలో పనిచేస్తుండగా..ప్రేమ్ కుమార్ పని లేక తిరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. వీరు ముగ్గురు కలిసి మద్యం సేవిస్తూ గడిపేవారని విచారణలో తేలింది. ఈ క్రమంలో మద్యం మత్తులో జరిగిన ఓ చిన్న గొడవలో గౌతమ్, ప్రేమ్ కుమార్ కలిసి హరిపై దాడి చేశారు. విషయం తెలిసిన హరి బంధువులు, గ్రామస్తులు వారిని గట్టిగా మందలించి గ్రామం నుంచి వెళ్లగొట్టారు. దీంతో అవమానంగా భావించిన గౌతమ్, ప్రేమ్ కుమార్ హరిని ఎలాగైనా హత్య చేయాలని పథకం రచించారు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ హరితో స్నేహం చేసినట్లు నటిస్తూ అతనికి రోజూ మద్యం తాగించసాగారు. గత నెల 30వ తేదీన హరి భార్య దేవసేన ఊరెళ్లిన సమయాన్ని అదనుగా తీసుకుని హరిని తమ ఇంటికి తీసుకెళ్లి మద్యం తాగించారు. అప్పటికే చెన్నై నుంచి పిలిపించుకున్న మరో ఇద్దరు స్నేహితుల సహకారంతో మద్యం మత్తులో ఉన్న హరిని ఐరన్ రాడ్, బండరాయితో దాడి చేసి హత్య చేశారు. హత్య అనంతరం ఆధారాలు మాయం చేయడానికి హత్య స్థలంలో రక్తపు మరకలను నీటితో శుభ్రం చేసి మృతదేహాన్ని సమీపంలోని పాడుబడిన ఇంటిలో పడేసి వెళ్లిపోయారు. హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్‌ను నిందితుల దుస్తులను కాల్చి ఉప్పలమడుగు సమీపంలోని కాలువలో పడేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య దేవసేన ఫిర్యాదు మేరకు దర్యాప్తు కొనసాగించిన పోలీసులు, ఉప్పలమడుగు క్రాస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరాన్ని ఒప్పుకున్నట్లు సీఐ మురళి తెలిపారు. ఈ కేసులో గౌతమ్ ప్రేమ్ కుమార్ చెన్నై థౌసండ్ లైట్స్ ప్రాంతానికి చెందిన జాన్ పాల్ అలియాస్ జాన్, తమిళనాడు లౌడేల్‌కు చెందిన పెల్సిటియన్ అలియాస్ బెంజిన్, అనే నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్, బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు...

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి- ముగ్గురికి తీవ్రగాయం

## మృతుల్లో ఇద్దరు తిరుచానూరు అమ్మవారి ఆలయ పోటు కార్మికులు







ప్రజాభూమి ప్రతినిధి - నగరి

చిత్తూరు జిల్లా, నగరి మండలం వీకేఆర్‌పురం సమీపం జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం (39), శంకర్ సుబ్రమణి (50), చెన్నై వేడంబాక్కంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) మృతిచెందారు. తమిళ్‌సెల్వి (36), మదన్ (40), యశ్వంత్ (11) అనేవారికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు తిరుచానూరు ఎస్‌వీపీ కాలనీలో నివాసమున్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. ప్రతి మంగళ వారం ఇద్దరూ కలిసి కారులో తిరుత్తణికి వెళ్లి సుబ్రమణ్య స్వామిని దర్శించుకొని వస్తుంటారు. ఇలా వారు తిరుత్తణికి కారులో బయలు దేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండుకార్లు వీకేఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్, సీఐ మల్లికార్జునరావు కారులో చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీయడంతో పాటు, తీవ్రగాయాలపాలైన వారిని నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయాల పాలైన వారికి మల్టిపుల్ ఫ్రాక్చర్ ఉండటంతో ప్రథమ చికిత్స అందించి చెన్నై ప్రైవేటు ఆస్పత్రికి తరలించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంతానంకు భార్య, యూకేజీ చదివే బాబు, ఎనిమిది నెలల పాప ఉన్నారు. శంకర సుబ్రమణ్యంకు భార్య, యుక్తవయసుకు వచ్చిన ఇద్దరుకుమారులుఉన్నారు. ఇతను దయాలసిస్ వ్యాధిలో బాధపడుతూ ట్రీట్‌మెంట్ చేసుకుంటున్నారు. అరుణ్‌కుమార్‌కుఇద్దరు పిల్లలు ఉన్నారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ**

రోడ్డు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఎస్పీ తుషార్ డూడీ మంగళవారం పరిశీలించారు. డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్. సీఐ మల్లికార్జున రావులను ప్రమాదం జరిగిన తీరుపై ఆరాతీశారు. ప్రయాణించినవారు సీటు బెల్టు వేసుకున్నారా అని అడుగగా డీఎస్పీ వారు సీటు బెల్టు వేసుకోలేదని సమాధానమిచ్చారు. పూర్తి విచారణ చేపట్టి ప్రమాదానికి గల కారణాలను తనకు నివేదిక రూపంలో అందించాలని డీఎస్పీకి ఆయన సూచించారు.

**బారికేడ్లు ఏర్పాటుచేస్తాం**

రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వీకేఆర్ పురం వద్ద బారికేడ్లు ఏర్పాటుచేస్తామని డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు. తిరుత్తణికి వెళ్లే వాహనాలు ఒకవైపు, తిరుపతివైపుగా వచ్చే వాహానాలు ఒకవైపు వెళ్లేలా ఏర్పాటు చేస్తామన్నారు.

# గ్రామ అభివృద్ధి దిశగా కొత్త అడుగు - మండల సమాఖ్యలకు శిక్షణారంభం- ఏపీయం - మునెయ్య





ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం ఉదయం ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఎలా ఉండాలి అనే అంశం పై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రాజెక్టు మేనేజర్ ఏ.పీ.యం మునెయ్య మాట్లాడుతూ..గత 25 సంవత్సరాలుగా వెలుగు కార్యక్రమం చేపట్టిన తర్వాత మహిళలు సాధించిన ఎన్నో విజయాలను గుర్తు చేశారు. ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. ప్రతి వ్యక్తికి కల ఉండాలి, కుటుంబానికి కల ఉండాలి గ్రామానికి కల ఉండాలి, ఆ కలను నెరవేర్చుకునే ప్రయాణంలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిగమించాలో తెలుసుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది అని చెప్పారు. ఆదర్శ గ్రామం ఏర్పాటుకు అవసరమైన అంశాలు అమలు విధానాలు గ్రామాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు వంటి అంశాల పై శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ రోజు ఏర్పాటు చేసిన తరగతుల్లో పేదరికానికి గల కారణాలు వాటిని అధిగమించడానికి చేయవలసిన చర్యలు, గ్రామ కలలో ఉండవలసిన అంశాల పై సభ్యులను గుంపులుగా విభజించి చర్చలు నిర్వహించారు. అనంతరం ప్రతి గుంపు తమ అభిప్రాయాలను సమష్టిగా తెలియజేసే విధంగా ప్రదర్శనలు చేశాయి. మండలంలోని ప్రతి గ్రామం ఉజ్వల మందార వృందావన గ్రామాలుగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి నామకరణం చేయడం జరిగింది. జెండర్ కార్యక్రమాల మూడో వారం భాగంగా సభ్యులంతా సామాజిక సమానత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సమన్వయకర్తలు వెంకటరత్నం, జీవ, వీరజిన్న, కైంకర్యకర్తలు హిమగిరిజ, శిరీష, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు...

# గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు తక్షణమే ఇళ్ల స్థలాలు చూపించాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు పేదలకు ఇల్లు స్థలాలు చూపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద ఇళ్ల లేని నిరుపేదలతో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ..తిరుపతి రూరల్ ప్రాంతంలో గత ప్రభుత్వం 14 వేలకు పైగా ఇంటి పట్టాలు మంజూరు చేశారని కొంతమందికి మాత్రమే ఇళ్ల స్థలాలు చూపించి సిందేపల్లి ప్రాంతంలో 9 వేల పట్టాల మంజూరు చేసి ఇళ్ల స్థలాలు మాత్రం చూపించడం లేదని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం పేదలకు నివాసానికి ఉపయోగం లేని ఇళ్ల స్థలాలు ఇచ్చారు అని వాటిని రద్దు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా పట్టణ ప్రాంత వాసులకి రెండు సెంట్లు, రూరల్ ప్రాంతం వారికి మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం కొరకు ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరపతి అర్బన్, రూరల్ ప్రాంతంలో మాత్రం గత ప్రభుత్వం గానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గానీ ఒక ఇల్లు కూడా నిర్మాణం చేసి పేదలకు ఇవ్వలేదని వాపోయారు. తిరపతి రూరల్ వాసులందరూ గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలతో ప్రభుత్వం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారే తప్ప వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంలో వైపల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రజాప్రతినిధులు రోజు ప్రజా సమస్యల పరిష్కారం చేస్తున్నామని చెప్తున్నారు తప్ప తిరపతి రూరల్ ప్రాంతంలో 9,000 మంది ఇల్లు పట్టాల ఉన్న వారికి ఇళ్ల స్థలాలు చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు, పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తే గత ప్రభుత్వం పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. తక్షణమే ఆర్డీవో జోక్యం చేసుకొని గత ప్రభుత్వం తిరుపతికి 30 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉండడానికి ఉపయోగం లేని ఇళ్ల స్థలాలు చూపించారని కొంత మందికి ఇళ్ల స్థలాలు చూపించడం లేదని తక్షణమే ప్రభుత్వ అధికారులతో చర్చించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూరల్ ప్రాంతంలో నివాసం ఉన్నవారికి మూడు సెంట్లు, పట్టణ ప్రాంతం వారికి రెండు సెంట్లు తక్షణమే మంజూరు చేసి ఇల్లు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం. లేనియెడల ఇల్లు లేని నిరుపేదలతో పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయం ముట్టడించి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అనంతరం ఇల్లు లేని నిరుపేదలతో ఆర్డీవో గారికి వినత పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్డీవో గారు వెంటనే స్పందిస్తూ తిరుపతి రూరల్ మండలంలోని ప్రభుత్వం భూమిని గుర్తించి ఇళ్ల నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.నదియా, కార్యవర్గ సభ్యులు ఎన్.శివా, కే.పద్మనాభరెడ్డి, ఆర్.బలరాం, ఎన్.మంజుల, సి.రత్నమ్మ, సి.కాలయ్య, వేదాంతపురం శాఖా కార్యదర్శి రామమూర్తి, ప్రమీల, విజయ, రాజమ్మ, రమ్య, మన్నెమ్మ, శకుంతలమ్మ , ఇల్లులేని నిరుపేదలు పాల్గొన్నారు...

# రాపూరు పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించిన డిఐజి



ప్రజాభూమి ప్రతినిధి-రాపూరు:

స్థానిక పోలీస్ స్టేషన్ ను గుంటూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఐ.పి.ఎస్ మంగళవారం పరిశీలించడం జరిగింది.ఇందులో భాగంగా మండలంలో నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులపై ఆరా తీశారు.ఎఫ్.ఐ.ర్ నమోదు స్థితిగతులతో పాటు పలు అంశాల పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి డాక్టర్ అజిత్ వేజండ్ల ఐ.పి.ఎస్,ఆత్మకూరు డి.ఎస్.పి వేణుగోపాల్,నెల్లూరు (రూరల్ )డి.ఎస్.పి శ్రీనివాసులు,సీఐ సత్యనారాయణ,కలువాయి ఎస్.ఐ కోటయ్య,రాపూరు ఎస్.ఐ వెంకట రాజేష్,ఏ.ఎస్.ఐ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక సమాఖ్యలు ఆదర్శ సమాఖ్యలు గా రూపొందాలి - డిఆర్డిఏ పిడి టి ఎన్ శోభన్ బాబు





ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండల వెలుగు కార్యాలయం నందు మంగళవారం ఆదర్శ గ్రామం, మండల సమాఖ్య లు ఏవిధంగా ఉండాలి అనే దాని పై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కు 4 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వెలుగు కార్యక్రమం ప్రారంభించిన తర్వాత మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలు సాధించారని వాటిని వారి ద్వారా చూపించడం జరిగింది. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది ప్రతి వ్యక్తికి కల, కుటుంబం కల, గ్రామం కల ఉండాలి, గమ్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కల సాకారం చేసుకోవడానికి ఎలాంటి చిక్కుముడులు వస్తాయి, వాటిని ఎలా అధికమించాలి, ఆదర్శ గ్రామం ఏర్పాటు కావాలంటే ఏవిధంగా ముందుకు సాగాలి అనే విషయాలపై శిక్షణ కొనసాగుతుందని తెలియజేశారు, ఇందులో భాగంగా ఈ రోజు పేదరికానికి గల కారణాలు ఏమిటి, వాటిని అధికమించాలి అంటే ఏమి చేయాలి, గ్రామం కల లో ఏమి ఉండాలి అనేది సభ్యులు ను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి ద్వారా చర్చించి అందరి భాగస్వామ్యంతో ప్రెజెంటేషన్ చేశారు, అంతకు ముందు జెండర్ కార్యక్రమాలులో మూడవ వారంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుమూర్తి సీసీలు పార్వతమ్మ, సుధాకర్, అరుణ, అకౌంటెంట్ స్వర్ణలత మరియు అకౌంటెంట్ మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

# చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుంది

## హెల్మెట్ లేకపోతే పెట్రోల్ లేదు -ఎస్ఐ భక్తవత్సలం





ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రాపురం


ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రామచంద్రపురం మండల ఎస్సై భక్తవత్సలం తెలిపారు. హెల్మెట్ ధరించకపోతే పెట్రోల్ లేదని పెట్రోల్ బంకల్లో మండల పోలీసుల బ్యానర్లను ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ లేని వారికి పెట్రోల్ లేదని పెట్రోల్ బంకల్లో బ్యానర్లను ఏర్పాటు చేశారు. ముందుగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భక్తవత్సలం మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి వ్యక్తి అలాగే వెనక కూర్చున్న వ్యక్తి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు, రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. రోడ్డు ప్రమాదం తగ్గించి విలువైన ప్రాణాలను రక్షించడంలో ప్రతి పౌరుడు హెల్మెట్ ను అలవాటుగా మార్చుకుని ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను ఎమ్మెల్యే ఆఖస్మిక తనిఖీ

- గత వైసీపీ పాలనలో సరైన వైద్యం అందక రోగులు అవస్థలు
- ఇప్పుడు ఆ పరిస్థితి లేదు
- ఆసుపత్రుల తనిఖీ లు చేస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు
- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరి

వెంకటగిరి పట్టణంలోని బంగారుపేట పీహెచ్‌సీ సెంటర్ ను మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ, మందుల గది, రక్తపరీక్షల విభాగం తోపాటు మహిళల ప్రసూతి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత వైద్యులకు పలుసూచనలు జారీ చేశారు. తరువాత చికిత్సకు వచ్చిన రోగులతో మాట్లాడి ఆసుపత్రి వసతులు, అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ హయాంలో రోగులకు సరైన వైద్యం అందకపోవడం, అవసరమైన మందులు కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఎమ్మెల్యే రామకృష్ణ మండిపడ్డారు. తరువాత ఆయన బాలాయపల్లి మండలంలో ఉన్న పీహెచ్‌సీని కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## కీచక ప్రొఫెసర్ అరెస్ట్

**- ఒడిశా రాష్ట్రానికి చెందిన 27 ఏళ్ల యువతి పై లైంగిక దాడి**

**- మహిళల భద్రతకు పోలీస్ వ్యవస్థ కట్టుబడి ఉంది ఎస్పీ సుబ్బారాయుడు**

ప్రజాభూమిప్రతినిధి - తిరపతినెరవిభాగం



తిరుపతి నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో 2025-2026 విద్యా సంవత్సరంలో బీఎడ్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 27 ఏళ్ల యువతి పై జరిగిన అత్యంత ఘోర సంఘటనపై తిరుపతి పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలిసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఇన్స్పెక్టర్ వి. మురలీమోహన్ రావు ఆధ్వర్యంలోని బృందం బాధితురాలి స్వగ్రామానికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. ఘటనా స్థలం పరిశీలన, సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మేరకు బాధితురాలి వివరణ ఆధారంగా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మణ్ కుమార్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ, విద్యార్థినిని ప్రలోభపెట్టి, ఆమె ఇష్టానికి విరుద్ధంగా తన ఆఫీస్ గదిలో బలవంతంగా లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఘటన సమయంలో, అదే విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ ఏ. శేఖర్ రెడ్డి,డాక్టర్ లక్ష్మణ్ కుమార్ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తీసినట్లు తెలిసింది. అనంతరం ఈ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో విడుదల చేస్తామని బెదిరిస్తూ బాధితురాలిని శారీరకంగా, మానసికంగా వేధించి బ్లాక్‌మెయిల్ చేసినట్లు తేలింది. వెంటనే సంబంధిత ముద్దాయినా ప్రొఫెసర్లులను పోలీసులు అదుపులో తీసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. అనంతరం వీడియో వార్తలుపై స్పందించిన ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ మహిళల భద్రతకు కట్టుబడి ఉంది, ప్రతి ఫిర్యాదును అత్యంత నిబద్ధతతో పరిశీలించి, అవసరమైన ప్రతిచర్యను తక్షణం తీసుకుంటామని ప్రజలకు తెలిపారు.

## తూపిలిపాలెం ను పంచాయతీ చేయాలి

### జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి,పట్టపు కాపులు తహసిల్దార్ కు విన్నపం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న పంచాయతీల పునర్విభజనలో భాగంగా తూపిలిపాలెం గ్రామమును పంచాయతీగా చేయాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,జెమిని కొత్తపాలెం గ్రామ మాజీ సర్పంచి ఆర్ కే టి మహేంద్ర,పట్టుపు కాపులు కలిసి మంగళవారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ కు వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ మహేంద్ర,పట్టపు కాపులు తాసిల్దార్ తో మాట్లాడుతూ జెమిని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న తూపిలిపాలెం ను పంచాయతీ చేయాలని సూచించారు,తూపిలి పాలెం సుమారు 1400 ఓటర్లుగా ఉన్న గ్రామమని,ఎనిమిది వందలు గృహాలు ఉన్నాయని,పట్టపు కాపురస్తులే జీవిస్తున్నారని తెలిపారు,పంచాయితీ పునర్విభజన లో కార్యక్రమంలో భాగంగా తూపిలిపాలెం గ్రామంమును పంచాయతీగా ప్రకటిస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్ని తాసిల్దార్ కు సూచించారు,బంగాళాఖాతంసముద్రం ఆనుకొని ఉన్న గ్రామాలు నుండి కెనాల్ దాటుకొని గ్రామానికి వెళ్లాలని, వర్షాలు,తుఫానులు వచ్చిన బస్సు సౌకర్యం లేదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామనితక్షణం జెమిని కొత్తపాలెం పంచాయతీ నుండి కొత్తగా తూపిలిపాలెం పంచాయితీని ప్రకటిస్తే అన్నివిధాల సౌకర్యంగా ఉంటుందన్ని తెలియజేశారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ స్పందించి మాట్లాడుతూ విన్నపం మేరకు ఉన్నతాధికారుల దృష్టికి నివేదికను పంపిస్తానని చెప్పారు.ఆయన వెంట కాపులు, మత్స్యకారులు తదితరులు ఉన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 8ఎర్రచందనం దుంగలు

### ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు - కారు స్వాధీనం






ప్రజాభూమి ప్రతినిధి - రేణిగుంట:

మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను పట్టుబడగా, వాటిని రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి, కారును టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలోఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్, ఎఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వరరెడ్డి టీమ్ సోమవారం నుంచి మామండూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు-రేణిగుంట రోడ్డులో ప్రకృతి బాట వద్దవాహనాల తనిఖీ చేపట్టారు.ఉదయం 7గంటల సమయంలో వేగంగా వచ్చిన ఒక కారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి కొద్ది దూరంలో ఆపేశారు. అనుమానం వచ్చిన టాస్క్ ఫోర్సు సిబ్బంది కారునుసమీపించారు. దీంతో కారులోని ఇద్దరు వ్యక్తులు పారిపోడానికి ప్రయత్నించారు. వెంబడించిన సిబ్బంది వారిని పట్టుకోగలిగారు. కారులో తనిఖీ చేయగా అందులో 8ఎర్రచందనం దుంగలు కనిపించాయి. స్మగ్లర్లను అరెస్టు చేసి, దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఎసిఎఫ్ జె.శ్రీనివాస్ వారిని విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన

### - మార్పు సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమం





ప్రజాభూమిప్రతినిధి - వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం లో క్రాస్ రోడ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నందు మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ ఆధ్వర్యంలో ప్రపంచ అవినీతి వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుపాటి పవన్ మాట్లాడుతూ.అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడం మరియు ప్రభుత్వ, ప్రైవేట్ మరియు ప్రభుత్వేతర సంస్థలతో సహా పౌర సమాజాన్ని అవినీతిని నిర్మూలించడానికి ఉమ్మడి చర్య తీసుకునేలా ప్రేరేపించడం అని తెలిపారు. అవినీతి మొత్తం దేశాల సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. ఈ నేరం ప్రభుత్వాలను కూల్చివేసి వ్యాపారాలను నాశనం చేస్తుంది. అయితే, అత్యంత పేద మరియు అత్యంత దుర్బల వర్గాలలో అత్యధికులు బాధితులుగా ఉన్నారు తెలిపారు .ఈ కార్యక్రమంలో చింతమాకులు పుణ్యమూర్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,కల్లూరు జాన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏఐటీయూసీ మార్పు సంస్థ సభ్యులు శంకర్, ఉదయ్ భాస్కర్, తుపాకుల శ్రీనివాసులు, పెద్దయ్య, వెంకటయ్య, చందు, నరసింహ, వంశీకృష్ణ, నారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

- వర్చువల్ గా జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న
- కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి







ప్రజాభూమి బ్యూరో - తిరుపతి:


తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్ గా కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న జెండా ఊపి ప్రారంభించారు. భారత ప్రభుత్వంలోని రైల్వే మరియు జలశక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న మంగళవారం ఉదయం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా తిరుపతి మరియు సాయినగర్ షిర్డీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును పార్లమెంటు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు ఎం. రఘునాథ్ రెడ్డి మరియు తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తితో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ, తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల భక్తులకు ఒక చారిత్రాత్మక దినమని అన్నారు. తిరుపతి, షిర్డీలు ఇప్పుడు నెల్లూరు, గుంటూరు, సికింద్రాబాద్, బీదర్, మన్మాడ్ వంటి ముఖ్యమైన ప్రదేశాలలో 31 స్టాపులతో ప్రత్యక్ష రైలు ద్వారా అనుసంధానించబడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సేవ తీర్థయాత్ర పర్యాటకం, కనెక్టివిటీని పెంచుతుందని మరియు ఈ మార్గంలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో ఆర్థిక కార్యకలాపాలను ప్రేరేపిస్తుందన్నారు. ఈ కొత్త రైలు మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మరియు సికింద్రాబాద్ నుండి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుందని, దాని మార్గంలో ఇది ఒక ముఖ్యమైన శివాలయం అయిన పర్లి వైజ్‌నాథ్‌ను కూడా కలుపుతుందని ఆయన అన్నారు. 2014 నుండి ఆంధ్రప్రదేశ్ రైలు మౌలిక సదుపాయాలలో గణనీయమైన వృద్ధిని సాధించిందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. 2014 నుండి ఆంధ్రప్రదేశ్ 100% విద్యుదీకరణతో 1,580 కి.మీ కొత్త ట్రాక్‌ను జోడించిందని, రాష్ట్రంలో ఇప్పుడు 73 అమృత్ స్టేషన్లు (23,125 కోట్లు) ఉన్నాయన్నారు. 800 ఫ్లైఓవర్లు మరియు వంతెనల నిర్మాణం, 110 లిఫ్టులు, 40 ఎస్కలేటర్ల ఏర్పాటు, అలాగే 16 వందే భారత్ (8 జతలు) మరియు 6 అమృత్ భారత్ (3 జతలు) రైలు సేవలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తిరుపతిలో, భారత రైల్వేలు రూ. 312 కోట్ల విలువైన తిరుపతి అమృత్ స్టేషన్‌తో సహా ప్రాజెక్టులను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తిరుపతి పాకాల-కాట్పాడి డబ్లింగ్, గూడూరు-రేణిగుంట 3డి లైన్, నడికుడి శ్రీకాళహస్తి కొత్త లైన్, విజయవాడ-గూడూరు 3డి లైన్ మరియు యేర్పేడు-పూడి బైపాస్ లైన్ వంటి ప్రధాన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ఈ ప్రాంతంలో ఆలయ పర్యాటకాన్ని పెంచుతుందని మరియు యాత్రికుల ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కొత్త లైన్లు, డబ్లింగ్, బై-పాస్ లైన్, రైల్ ఓవర్ బ్రిడ్జిలు వంటి రాష్ట్రంలో చేపట్టిన వివిధ రైలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారని, టాస్క్ ఫోర్సు ను కూడా ఏర్పాటు చేసి రైల్వే సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మీడియాతో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన తిరుపతి మరియు సాయి నగర్ షిరిడి మధ్య నూతన వీక్లీ రైలును ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండే కాకుండా ఉత్తర ,దక్షిణ భారతదేశం నుండి కూడా చాలామంది ప్రయాణీకులు షిరిడీకి వచ్చి తిరుపతి పుణ్యక్షేత్రానికి రావడం జరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత నెలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ కు తిరుపతి నుండి షిరిడికి వారానికి ఒకే రైలు తిరగడం వలన రద్దీ ఎక్కువగా ఉందని రెండవ రైలును కూడా మంజూరు చేయాలని లేఖ రాయడం జరిగిందన్నారు. ఆ లేఖ మేరకు వెంటనే రెండవ రైలును కూడా మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ కు, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకు, గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో కూడా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడి కి రైలును నడుపుతామని రైల్వే శాఖ జీఎం చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే 36 వేల కోట్ల రూపాయలతో అనేకమైనటువంటి రైల్వే పనులు జరుగుతున్నాయన్నారు. ఆ పనులన్నింటినీ వేగవంతం చేస్తున్నామన్నారు. అంతే కాకుండా 6700 కోట్ల రూపాయలతో తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలలో రైల్వే డబుల్ లైన్ పనులు కూడా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారన్నారు. ముఖ్యంగా వందే భారత్ రైలు భారతదేశంలో ప్రవేశపెట్టాక ప్రయాణికులకు చాలా సౌకర్యవంతంగా ఉందన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్లో ఉన్న రైల్వే స్టేషన్ నిర్మాణాలు గానీ, ఇతర రైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన పనులన్నింటికీ తమ ప్రభుత్వం పూర్తిగా సహకరించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ముందుగా, దక్షిణ మధ్యప్రదేశ్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, తిరుపతి నుంచి సాయి నగర్ షిరిడి మధ్య నూతన రైలు ప్రవేశ పెట్టడం ఆనందకరమన్నారు. తిరుపతి నుండి షిరిడి కి వెళ్లే వేలాదిమంది భక్తులకు ఈ రైలు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తిరుపతి నుండి షిరిడికి వెళ్లి అనంతరం 8 గంటల పాటు రైలు షిరిడి లోనే ఉంటుందని, అంతలోపు భక్తులు షిర్డీ సాయి దర్శనం చేసుకొని తిరిగి తిరుపతికి చేరుకోవచ్చన్నారు. తిరుపతి రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి రైల్వే స్టేషన్ ను ఆధునికీకరించడం జరుగుతోందన్నారు. అలాగే తిరుపతి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను కూడా 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని అయిన తిరుపతికి వేలాది మంది భక్తులు వస్తుంటారని వారి సౌకర్యార్థం రైల్వే శాఖ 300 కోట్ల రూపాయలతో ఆధునికీకరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. షిరిడి కి ప్రత్యేక రైలుగా ఉన్న దానిని రెగ్యులర్ రైలుగా వేయడం జరిగిందన్నారు. మరెన్నో అదనపు రైలు తిరుపతికి కనెక్ట్ అయ్యేలా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 2027 నాటికి తిరుపతికి బుల్లెట్ ట్రైన్ వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలను కలుపుకుంటూ ప్రత్యక్ష అనుసంధాన రైలును ప్రారంభించినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు 311 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. అనేక రకాలుగా పర్యాటక అభివృద్ధికి అవకాశం ఉన్న నగరమని, తిరుపతి అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రుద్రకోటి , తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ , యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ సి రాజా నాయక్, విజయవాడ ఆర్ అండ్ బి ఈ.ఎన్.సి ఎం వి ఆర్ వివేకానంద రెడ్డి, రైల్వే శాఖ సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలత్తూరు విపత్తు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- విపత్తులో ప్రాణనష్టం జరిగిన పశువులకు ఆర్థిక సహాయం కింద రూ.1,20,65,600 మెగా చెక్కుఅందజేత
- 420 కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం రూ.10,000 చొప్పున 42 లక్షలు వారి బ్యాంకు ఖాతాలకు జమ
- రూ.4 కోట్లతో చెరువుకట్ట మరమ్మత్తులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఇండ్లు నష్టపోయిన వారికి ఇంటి స్థలం కేటాయిస్తాం
- విపత్తులో పోగుట్టుకున్న లేదా పాడైన గ్యాస్ సిలిండర్లు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్స్, పుట్టిన ధ్రువపత్రాలు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు (కె వి బి పురం) : నవంబర్ 6న కలత్తూరు గ్రామంలో చెరువు కట్ట తెగిపోవడంతో ఏర్పడిన ఘోర విపత్తులో నష్టపోయిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.4 కోట్లకు పైగా నిధులతో విస్తృత స్థాయిలో సహాయ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కేవిబీపురం మండలం కలత్తూరు గ్రామంలో వరద విపత్తుకు గురి అయిన ప్రజలతో సమావేశం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 6న విపత్తు సంభవించిన వెంటనే పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో వేగంగా స్పందించి గ్రామాన్ని కేవలం రెండు రోజుల్లో సాధారణ స్థితికి తీసుకువచ్చినట్లు తెలిపారు. విపత్తు జరిగిన తొలి రోజునుంచే దాదాపు 500మంది అధికార యంత్రాంగం నిరంతరం గ్రామంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించినట్టు పేర్కొన్నారు. తక్షణ సహాయంగా మౌలిక వసతులతో పాటు ప్రతి కుటుంబానికి రూ.1,000 చొప్పున సుమారు రూ.18 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అదనంగా ఈ రోజు 420 కుటుంబాలకు రూ.10,000 చొప్పున మొత్తం రూ.42 లక్షలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపారు. విపత్తులో మృతి చెందిన పశువులకు గాను రూ.1.20 కోట్ల నష్టపరిహారం మంజూరు చేసినట్లు, అలాగే 770 మంది రైతులకు 1,065 ఎకరాల సాగు భూమి నష్టానికి సంబంధించి సుమారు రూ.1.10 కోట్ల పరిహారం త్వరలో అందజేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. వరదల్లో ఇండ్లు పూర్తిగా నష్టపోయిన వారికి ఇంటి స్థలం కేటాయిస్తామని తెలిపారు. బురద తొలగింపు, రోడ్ల మరమ్మత్తులు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, బాధితులకు భోజన ఏర్పాట్లు వంటి అత్యవసర చర్యల కోసం ప్రభుత్వం సుమారు రూ.52 లక్షలకుపైగా ఖర్చు చేశామన్నారు. చెరువు కట్ట పునర్నిర్మాణానికి రూ.4 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, ఆమోదం లభించగానే పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే విపత్తులో పోయిన లేదా పాడైన గ్యాస్ సిలిండర్లు, ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్స్, పుట్టిన ధ్రువపత్రాలు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బాధితులలో చాలామంది రైతులు, కుటుంబాలు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రుణాలు తీసుకున్న వారి కోసం సంబంధిత బ్యాంకు అధికారులతో చర్చించి రుణాల గడువును పొడిగించే (మోరేటోరియం) అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకున్న వేగవంతమైన చర్యల వల్ల ప్రాణనష్టం జరగకుండా నివారించగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సహాయక చర్యల్లో ముఖ్యపాత్ర పోషించిన పోలీస్ శాఖ, వివిధ శాఖల అధికారులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరియు కలత్తూరు గ్రామ ప్రజల ధైర్యసాహసాలను అభినందించారు. ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ, నవంబర్ 6న జరిగిన విపత్తుకు నేటితో 33 రోజులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. తొమ్మిది అడుగుల మేర నీరు గ్రామంలోకి ప్రవేశించి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారని తెలిపారు. తొలుత అధికారులకు కూడా విపత్తు తీవ్రత అర్థం కాలేదని, గ్రామాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన తరువాతే పరిస్థితి స్పష్టమైందన్నారు. విపత్తు జరిగిన రోజునే జిల్లా కలెక్టర్, ఆర్డీఓ సహా అధికారులు గ్రామానికి చేరుకుని తక్షణ సహాయ చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇళ్లలో పేరుకుపోయిన బురదను తొలగించేందుకు తిరుపతి నుంచి సిబ్బందిని పంపి వారం రోజులపాటు శుభ్రపరిచే పనులు నిర్వహించినట్టు తెలిపారు. నష్టాన్ని కులమత భేదాలు లేకుండా సమానంగా అంచనా వేసి సహాయం అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. వ్యవసాయం, పశువులు, గృహోపకరణాలకు ప్రత్యేక నష్టపరిహారం అందించనుందని తెలిపారు. గ్రామాన్ని జిల్లా కలెక్టర్ దత్తత తీసుకుని ఇళ్ల నిర్మాణం, రోడ్లు, కాల్వల అభివృద్ధి తదితర శాశ్వత రక్షణ చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. జీవనోపాధి పునరుద్ధరణకు రూ.20 వేలు నుంచి రూ.1 లక్ష వరకు ఆర్థిక సహాయం అందించుటకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, అధికారుల సేవలను, గ్రామస్థుల సహాయాన్ని ఆయన ప్రశంసించారు. అనంతరం కలత్తూరు గ్రామ ప్రజలకు ఆర్థిక సహాయం కింద రూ.1,62,65,600 మెగా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రవికుమార్, తహసీల్దార్. ఎమ్ పి డి ఓ, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు - టిటిడి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుమల:



తిరుమల శ్రీ వారి వైకుంఠ ఏకాదశి పర్వదిన ప్రత్యేక దర్శన ఏర్పాట్లను పురస్కరించుకుని, తిరుమలలో భక్తుల రద్దీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రత మరియు సేవా ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షిస్తూ ఈ రోజు తిరుమల అన్నమయ్య భవన్‌లో ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మరియు టిటిడి విజిలెన్స్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ మురళీకృష్ణ, ఐపీఎస్., గారు సంయుక్తంగా నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో భక్తుల రద్దీ భారీగా ఉండే ప్రాంతాలను ముందుగానే మ్యాప్ చేసి,



అవసరమైన పర్యవేక్షణ సిబ్బంది, క్యూలైన్ నిర్వహణ బృందాలు, ట్రాఫిక్ మానిటరింగ్ టీములు తదితర అన్ని విభాగాలు సమన్వయంతో పనిచే యాలని ఆదేశించారు. కేంద్రాల్లో రద్దీ భద్రతా చర్యలపై చించారు. అలాగే అలిపిరి, లగేజ్ అడ్రస్ సిస్టమ్ ద్వారా చాలని సంబం ధిత



ప్రత్యేకంగా లడ్డూ ప్రసాదం పంపిణీ నియంత్రణ, క్రమశిక్షణ పాటింపు, అదనపు శ్రద్ధ వహించాలని నూ బస్టాండ్, రైల్వే స్టేషన్, శ్రీనివాసం, కౌంటర్ వంటి ముఖ్య ప్రదేశాలలో పబ్లిక్ భక్తులకు నిరంతర అవగాహన కల్పిం శాఖలకు సూచించారు. భద్రతా పరంగా యాక్సెస్ కంట్రోల్ పాయింట్లు, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించగా, అవసరమైనచోట మరింత బలోపేతం చేయాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. భక్తులను తప్పుదారి పట్టిస్తూ టోకెన్లు ఇప్పిస్తాం అని అనధికారికంగా వివిధ ప్రదేశాల్లో తిరుగుతున్న జీప్ డ్రైవర్లు, దళారులు, భక్తులను మోసగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల భక్తుల రద్దీపై నిరంతర పర్యవేక్షణ కోసం క్యూలైన్ ప్రాంతాలలో నిబంధనలప్రకారం డ్రోన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు లింక్ చేసి, టిటిడి మరియు పోలీసు సంయుక్త బృందాలు క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. – ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు శ్రీ రామకృష్ణ (తిరుమల), శ్రీ రామకృష్ణ చారి (శాంతిభద్రత), శ్రీ శ్రీనివాసులు (అడ్మిన్), శ్రీ కులశేఖర్ (రెడ్ సాండల్), శ్రీ శ్రీనివాసరావు (సాయుధ దళం),అలాగే డీఎస్పీలు వెంకటనారాయణ (ఎస్‌బీ), ప్రసాద్ (చంద్రగిరి), విజయ్ శేఖర్ (తిరుమల),చంద్రశేఖర్ (ఏఆర్) సి.ఐలు, ఆర్.ఐలు, టిటిడి విజిలెన్స్ అధికారులు, ఆక్టోపస్ విభాగం, ఆర్టీఓ అధికారులు మరియు అనుబంధ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రగిరి మండలం లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాభూమిప్రత్యేక ప్రతినిధి – తిరుపతి.



తిరుపతి జిల్లా ఎస్పీ. ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి మండలంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున, వాటి నివారణ నిమిత్తం చంద్రగిరి పోలీసులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. చంద్రగిరి డిఎస్పి బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో రోడ్డు ప్రమాదాల కట్టడిలో భాగంగా మండలంలో ఒక నెల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని చెప్పారు. అందులో భాగంగా చంద్రగిరి సీ.ఐ. సురేష్ కుమార్ వాహన చోదకులు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, మరియు మైనర్లు వాహనాలు నడపడం వంటి అనేక అంశాలను గుర్తించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు నెల రోజుల పాటు వాహనాలను తనిఖీ స్పెషల్ డ్రైవ్ చేయనున్నారు. మద్యం సేవించి వాహనాన్ని నడుపు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడును అని మైనర్లకు వాహనాలిస్తే, వాహన యాజమానులపై మరియు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయి అని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని సీ.ఐ. హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు కాపాడటం పోలీసుల బాధ్యత అని, కాబట్టి వాహన చోదకులు పోలీసులకు సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను సందర్శించి, అక్కడ చేపట్టవలసిన ఇంజినీరింగ్ పనులను గుర్తించారు. వంటి వాటిని ఏర్పాటు చేయడం గురించి ప్రత్యేక నివేదిక రూపొందించి, ఉన్నత అధికారులకు, నేషనల్ హైవే సేఫ్టీ అథారిటీ. వారికి పంపనున్నారు అని వారు తెలియజేశారు.

# దోపిడీ దొంగలను అరెస్టు చేసిన ఎంఆర్ పల్లి పోలీసులు

### 24 గంటలలోనే దొంగలను అరెస్టు చేసిన పోలీసులు - పోలీసులను అభినందించిన ఎస్పీ

ప్రజాభూమిప్రతినిధి – తిరపతినెరవిభాగం



తిరుపతి రూరల్ పరిధిలో ఇటీవల జరిగిన దోపిడీ కేసులో ముగ్గురు ముద్దాయిలను పోలీసులు అరెస్టు చేసి వారి నుండి బంగారు చైన్‌ను నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి ఎస్పి ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ డి.ఎస్.పి బేతపూడి ప్రసాదరావు సూచనలు మేరకు వారి మార్గదర్శకత్వంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసినారు. ఈ ఘటనను తీవ్ర పరిణామంగా పరిగణించిన పోలీసు వారు చాకచక్యంగా 24 గంటలు గడవకముందే ఈ కేసును చేదించారు. అందులో భాగంగా 8 వ తారీఖున సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో, తిరుపతి రూరల్ మండలం చర్లపల్లి జంక్షన్, అయాన్ డిజిటల్ సమీపంలో ముద్దాయిలను అరెస్టు చేశారు. విచారణలో వారి వద్ద నుండి బంగారు చైన్ – నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కస్తూరి కృష్ణ (36), మచ్చినేని శిరీష (46), లింగు టక్క వినీల (26) వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన పోలీసు సిఐటి చిన్న గోవిందు, ఎస్ఐలు రామకృష్ణ, షేక్షావలి, శ్రీరాముల శ్రీరాములు వారి బృందానికి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభినందిస్తూ వారికి రివార్డులు ప్రకటించారు.

# బూత్ స్థాయిలో టిడిపిని బలోపేతం చేద్దాం : మిన్నల్ రవి

ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో స్వర్గీయ యన్టీఆర్ చేతులమీదుగా ప్రజల ముందుకు వచ్చి గత నాలుగు దశాబ్దాల కాలంలో ప్రజల సేవలో ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో ఉండే నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, నారా లోకేష్ దిశానిర్దేశంలో బూత్ స్థాయి నుండి టిడిపిని బలోపేతం చేద్దాం అని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశించినట్లు మంగళవారం తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, నాగలాపురం మండలంలోని బూత్ నెంబర్ 197, 199, 201, 203, 211, 229 ల పరిధిలో తెలుగుదేశం పార్టీ యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి పార్టీ పరిశీలకుడిగా తాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్ళడం జరిగిందని తెలిపారు. పైన పేర్కొన్న బూతులకు సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు/కార్యకర్తలతో పాటు కొంతమంది తటస్థులను కలిసి వివరాలు సేకరించడం జరిగింది. తమ పరిశీలనలో తెలిసిన లోటుపాట్లను, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సవివరంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి పార్థీపన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.కుమార్, యూనిట్ ఇన్‌ఛార్జి రుద్రయ్య, మండల నాయకులు చాంద్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షేల..?

### తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ధర్నా

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

డీఎస్సీ ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలని భావించడం సబబు కాదనీ దీని పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలంటూ నిరసన తెలిపారు. సుప్రీమ్ తీర్పు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీస్ ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని జిల్లా కోశాధికారికే మోహన్ బాబు విచారం వ్యక్తం చేశారు. సర్వీసు ఉపాధ్యాయులుగా ఎంతో అనుభవం, శిక్షణ పొందిన వారికి టెట్ నిర్వహించాలని చెప్పడం అవివేకమని అభిప్రాయపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శులు వై విజయశ్రీ, హేమాంబరధరరావు, వెంకట కృష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివ కుమార్, దీపిక, మునయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు...



# శ్రీ ఏడు గంగమ్మలకు దేవస్థానం సారె

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున శ్రీ ఏడు గంగమ్మల జాతర సందర్భంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ ఏడు గంగమ్మలకు సారె సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం నుండి సాంప్రదాయ ఊరేగింపుగా గంగమ్మగుడికి చేరుకుని సారెను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ



శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్ దంపతులు, దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి టీ. బాపిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అలాగే ధర్మకర్తల మండలి సభ్యులు కౌసల్యమ్మ, గుర్రప్ప శెట్టి, గోపీనాథ్, లక్ష్మీనారాయణ మురళి, కోలా వైశాలి, కోలా ఆనంద్, డీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు హాజర య్యారు. ఆలయ పర్యవేక్షకులు నాగభూ షణం, అనుబంధ ఆలయాల పర్యవేక్ష కులు రవి, అనుబంధ ఆలయాల గుమాస్తా లక్ష్మయ్య, మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొని జాతర కార్యక్రమాలను మరింత శోభాయమానంగా చేశారు.

# చెర్లోపల్లి మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి



రుపతి అభివృద్ధి లో భాగంగా నాయుడుపేట బెంగళూరు జాతీయ రహదారి వకుళమాత ఆలయం నుంచి చెర్లోపల్లి జంక్షన్ మీదుగా నూతనంగా నిర్మిస్తున్న 200 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూముల కోల్పోయిన స్థానికులతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి చర్చించారు. భూములు కోల్పోయిన యజమానులకు టిడిఆర్ బాండ్స్ ద్వారా నష్టం పరిహారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు పరిశీలనకు వచ్చిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి అధికారులు రోడ్డు నిర్మాణ పనులలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. రోడ్డుకు ఇరువైపుల సుందరీకరణ పనులు,సెంట్రల్ లైటింగ్, పుత్ పాత్,వాకింగ్ ట్రాక్ వంటివి చేపట్టి స్థానిక ప్రజల అవసరానికి అనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులను,నిర్మాణ సంస్థ ప్రతినిధులను తుడా చైర్మన్ ఆదేశించారు.భవిషత్తు అవసరాలకు అనుకూలంగా ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు మారుతుందని,తిరుమలకు విచ్చేసే భక్తులకు ఉపయోగకరంగాఉంటుందని, ఈ సందర్భంగా అయనకుని స్థానికులు,కూటమి నాయకులుదుశ్శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నిర్మాణ సంస్థ ప్రతినిధులు,స్థానిక కూటమి నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి ఖాతాకు విరాళం

ప్రజాభూమి ప్రతినిధి – నగరి



పదేళ్ల లోపు ఆడపిల్లల భవిషత్తుకు తపాలా శాఖ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజక ఖాతాల ప్రారంభానికి రిటైర్డ్ పోస్టుమాస్టర్ గీత భర్త రిటైర్డ్ వీఆర్వో రాఘవన్ రూ. 5 వేలను విరాళంగా అందజేశారు. ఆయన నగదును తపాలా సిబ్బంది కిషోర్, శ్రీనివాసులు, షర్మిల, పెరుమాళ్‌లకు అందజేశారు. పుత్తూరు తపాలా ఇన్‌స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ బేటీ పడావ్%-%బేటీ బచావ్ నినాధంలో భాగంగా పేదింటి ఆడపిల్లల భవిషత్తుకు ఆర్థిక భరోస కల్పించడానికి సుకన్య సమృద్ధి ఖాతాల ప్రారంభానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ఖాతాల ప్రారంభానికి సాయం అందివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి శ్రీసిటీ డిఎస్పి బీవీ శ్రీనివాసులు



ప్రజాభూమిప్రతినిధి – శ్రీసిటీ(వరదయ్యపాలెం)

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని శ్రీసిటీ డీఎస్పీ బీవీ శ్రీనివాసులు సూచించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ప్రాణాలను రక్షించే కవచమని, దానిని ఒక అభిరుచి కాకుండా బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనం నడపడం ఒక హక్కు అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఒక బాధ్యత అని చెప్పారు.దీనికి తోడు వాహనదారులు లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,పియూసి పత్రాలు కలిగి ఉండటం, ఎక్కువ మంది ద్విచక్రవాహనంపై ప్రయాణించకపోవడం వంటి నియమాల్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న చర్యలను అందరూ అర్థం చేసుకుని సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో,ఎస్సైలు ప్రియాంక,అరుణ్ కుమార్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన పెంచేలా పిలుపునిచ్చారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు, సోనియా గాంధీ 79వ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం, రేణిగుంట మండలం గురవరాజు పల్లి ఎస్టీ కాలనీ నందు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని పిల్లలు నడుమ ఘనంగా సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..పేదల కోసం ప్రాణాలు అర్పించి ప్రజల కోసమే జీవిస్తూ ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడుతున్న ఏకైక కుటుంబం గాంధీల కుటుంబమని భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఏర్పేడు మండల నాయకులు గోపాలరావు, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు..

# హర్షవర్ధన్ కు స్వాగతం పలికి సన్మానించిన ఎమ్మెల్యే బొజ్జల

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వాసి అయినందుకు గర్వాంగా ఉందన్న ఎమ్మెల్యే 20,000/- రూపాయలు అందించిన ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి మంత్రి లోకేష్ తో కల్పించి గవర్నమెంట్ ద్వారా ప్రోత్సహకం అందిస్తామన్నా ఎమ్మెల్యే. ఏర్పేడుకు చెందిన 10 సంవత్సరాల అంధ బాలుడు హర్షవర్ధన్ 220 కిలో మీటర్లు నంగిలి నుంచి శ్రీకాళహస్తికి స్కేటింగ్ ప్రారంభించి శ్రీకాళహస్తికి చేరుకున్న సందర్భంగా..ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డీ, హర్షవర్ధన్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనుకున్నది సాదించాలంటే ఏది అడ్డు కాదు అని హర్షవర్ధన్ నిరూపించాడని తెలిపారు...

## ఇండియా జట్టులో రాచవీటి తేజేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా వేంపల్లి కు చెందిన రాచవీటి తేజేంద్ర స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం చేస్తున్నారు. ఇటీవల పంజాబ్ రాష్ట్రంలో గత నవంబర్ లో జరిగిన గోల్ షాట్ బాల్ ఇండియా జట్టు ఎంపికలకు హాజరై ప్రతిభ కనబరిచి ఇండియా జట్టులో స్థానం సంపాదించారు. తేజేంద్ర డిసెంబర్ నెలలో 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఇండియా జట్టులో ప్రాక్టీస్ క్యాంప్ లో హర్యానా రాష్ట్రం లో పాల్గొ ని డిసెంబర్ 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న సౌత్ ఎషి యాన్ అంతర్జాతీయ ఛాంపియన్షిప్ పోటీలు నేపాల్ దేశం ఖాట్మండు లో పాల్గొననున్నారని గోల్ షాట్ బాల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేం ద్ర, కార్యదర్శి మనోహర్ రెడ్డి లు తెలిపారు. తేజేంద్ర క్రీడాప్రస్థానం తన చిన్ననాటి నుండి మొదలు 2009 నుండి 2025 వరకు కబడ్డీ, హ్యాండ్ బాల్, తైక్వాండో, షూటింగ్ బాల్ క్రీడల్లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించిన మొట్టమొదట సారిగా ఇండియా జట్టులో స్థానం సాధించడం క్రీడాకా రుణి జీవిత కలలో ఒకటైన ఇండియా జట్టు లో ఆడడం నా ఆశయం అంటూ నేడు నెరవేరబోతుందని తేజేంద్ర హర్షం వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు మరియు క్రీడాకారులు తేజేంద్ర ఇండియా జట్టుకు ఎంపిక కావడం పట్ల అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ముగిసిన పీఎం ఉషా వర్క్ షాప్



ప్రజాభూమి, వేంపల్లె

మహిళా స్వావలంబన కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రైమ్ మినిస్టర్ ఉషా పథకం మంగళవారం స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న మహిళా జనాభాను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వారి ఆర్థిక మరియు సామాజిక స్వావలంబన కొరకు డిగ్రీ కళాశాలలో అనేక కార్యక్రమాలను ప్రారంభిం చింది. అందులో భాగంగా తమ కళాశాలను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా గతంలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేయడం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వము నియమించిన ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఉదయం మరియు మధ్యాహ్నం రెండు ప్రత్యేకమైన అంశాల మీద విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉదయం యాక్సిస్ పాయింట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ పల్లా యశస్వి కంటిన్యూస్ లెర్నింగ్ త్రు ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్స్ మీద మాట్లాడారు, సాయంత్రం యాక్సిస్ పాయింట్ సాఫ్ట్వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ లీడర్ రాపర్తి శ్రావని ప్రతి ఎమ్ఎన్ సి కంపెనీలో బాగా దోహదపడే రెస్యూమ్ ల ప్రిపరేషన్ గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన బిఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు దాదాపు 120 మంది మహిళ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర పర్యవేక్షించగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు పీఎం ఉషా కోఆర్డినేటర్ డాక్టర్ కొండా సతీష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. చివరగా రరిసోర్స్ పర్సన్స్ ఇద్దర్నీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పీఎం ఉషా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తమ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఎన్నుకోవడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమం విజయవంతం జరగడానికి కారణం అయినటువంటి కన్వీనర్ కొండ సతీష్ ను ప్రత్యేకించి అభినందించారు.

## వైసీపీ గ్రామ కమిటీలు ఏర్పాటు

### - జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల జడ్పిటిసి మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి లు తెలిపారు. ఈ మేరకు వారు ముత్తుకూరు గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మునీర్, ఎల్లారెడ్డి, వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలి

### -సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) సర్వేను బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యే చూడాలని సూపర్ వైజార్లకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. సర్వేపై మంగళవారం కమిషనర్ తన చాంబర్ లో సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఎల వారీగా ఇప్పటి వరకు సర్వే శాతం ఎంత వరకు చేశారన్న విషయాలపై బూత్ ల వారీగ సమీక్షించారు. అనంతరం సర్వేలో వెనుకబడిన వారిని నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత సూపర్వైజర్లు తీసుకోవాలన్నారు. ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సమావేశంలో సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ప్రతి జిల్లాలో

# మాక్ అసెంబ్లీకి చర్యలు

ప్రభుత్వంతో చర్చించి నిర్ణయిస్తామని వెల్లడి
బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపు
నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని సూచన
ఆటపాటలతో కూడిన విద్యా విధానంతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్
విజయవాడ సిద్దార్థ కాలేజీలో జరిగిన అమరావతి బాలోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి



ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన "అమరావతి బాలోత్సవం"లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాఠవాలను వెలికి తీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహద పడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

కేవలం చదువొక్కటే కాదు ఆటపా టల్లో సైతం విద్యార్థులు పాల్గొ నాలని, అప్పుడే తమలో నిగూఢం గా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచిం చారు. పిల్లల్లోని ఆసక్తిని తల్లిదం డ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్ర మాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహిం చడం, బృంద చర్చలు నిర్వహిం చడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత స్తహించాల న్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, విలువలతో కూడిన విద్యే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈ క్రమంలో విద్యాశాఖ వినూత్న ఆలోచనలు, విప్లవాత్మక మార్పులతో ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుత ఆలోచనల నుండి పుట్టిన మాక్ అసెంబ్లీ ఎలా జరిగిందో అందరూ చూశారని, విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియలు, శాసనసభ పనితీరుపై ప్రత్యక్ష అనుభవాన్ని కల్పించడం, రాజ్యాంగ విలువలు, ప్రభుత్వ కార్యకలాపాలపై అవగాహన పెంచడం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ నిర్వహించి విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. మూడంచెల నాణ్యత తనిఖీతో విద్యార్థినీ విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో కిట్లను పంపిణీ చేసిందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంతమందికి తల్లికి వందనం క్రింద ఏటా రూ.15000 ఆర్థిక సాయం అ ందిస్తున్నామ న్నారు. విద్యార్థుల్లో పోటీతత్వా న్ని పెంపొందించేందుకు పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ పేరుతో సత్కరిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ద్వారా ప్రభుత్వం విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తుండటం గొప్ప పరిణామమన్నారు. తద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుస్తాయని, . దాని వల్ల వారిని మంచి మార్గంలో నడిపించేందుకు వీలవుతుందన్నారు.. అంతేకాదు బడి పరిస్థితులు, సమస్యలు అర్థమవుతాయని, వాటిని ఆధునికీకరించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు.. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతేకాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా విద్యాశాఖకు వన్నె తెచ్చే విధంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం మంచి నిర్ణయమని, ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. తరగతి గదిలోనే అది నిర్మితమవుతుందని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్ తో ముందుకు వెళ్తేనే అద్భుతాలు సృష్టించగలమని, ఈ క్రమంలో విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటపాటలతో, ప్రయోగాలతో కూడిన విద్యా విధానం మంచిదని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత బయట పడుతుందన్నారు.





## అటల్ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పర్యటన నేపథ్యంలో ధర్మవరం ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

అటల్–మోడీ సుపరిపాలన యాత్ర" ప్రారంభానికి భారీ ఏర్పాట్లు

– అధికారులు పర్యవేక్షణ.ప్రముఖుల రాకపోకలు, భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఎస్పీ సతీష్ కుమార్ సూచనలు

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మరియు ధర్మవరంలో ప్రారంభం కానున్న "అటల్–మోడీ సుపరిపాలన యాత్ర"కు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ విచ్చేయనున్న సందర్భంలో, కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన ఏర్పాట్లను శ్రద్ధగా పరిశీలించారు.



ఈ నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎస్పీలు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, పట్టణ మరియు రూరల్ మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులతో కలిసి సభాస్థలి మరియు పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించారు. పరిశీలన సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు అవసరమైన నిర్మాణ సంబంధిత ఏర్పాట్లు, ముఖ్య అతిథుల రాకపోకలు సాఫీగా సాగేందుకు హెలీప్యాడ్ పనుల పురోగతి, కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేయనున్న ప్రజల రద్దీ నిర్వహణ, వాహనాల పార్కింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, స్టేజ్ రూపకల్పన, పబ్లిక్ చెయర్స్ అమరిక, రూట్ మ్యాప్ & సెక్యూరిటీ కారిడార్ వంటి అన్ని ముఖ్య అంశాలను సంబంధిత విభాగాల అధికారులతో కలిసి సమీక్షించి, అవసరమైన సూచనలు అందించారు. ప్రతి అంశంలో సమన్వయం బలోపేతం చేయాలని, కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం కల్పించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సతీష్ కుమార్ గారు అధికారులకు మరియు సమన్వయ బృందాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మహోత్సవ కార్యక్రమం ధర్మవరం పట్టణ ప్రతిష్ఠను మరింతగా ఎత్తిచూపేలా ఉండాలని, అటల్ బిహారీ వాజ్‌పేయి గారి సేవలకు అంకితమైన ఈ చారిత్రాత్మక వేడుక ప్రజల సానుకూల పాల్గొననకు ఘనవిజయం సాధిస్తుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



## శ్రీ మల్లెలమ్మ తల్లి 14వ వార్షికోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కేవ్యాలిలో వెలసిన శ్రీ మల్లేలమ్మ తల్లి దేవ స్థానంలో ఆలయ 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ చతుర్దశ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో భాగంగా అర్చకులు శాకల్య గురుమూర్తి నేతృత్వంలో ఉదయం అమ్మవారికి విశేష సుగంధ ద్రవ్యాలతో, పంచామృతములతో అభిషేకం, కుంకు మార్చన, నివేదన, మహా మంగలహారతి నిర్వహించారు. అనంతరం అమ్మవారిని తోమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రధాన కలశారాధన, నవగ్రహ పూజ, శాంతి హోమం దుర్గాసూక్త హోమాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో అమ్మవారికి ట్రిపుల్ డైరెక్టర్ ఏవిఎస్ఎస్ కుమార స్వామి గుప్తా, మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు



అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఊంజల సేవ నిర్వహించారు. అలాగే మంగలవాయిద్యాల నడుమ శ్రీ మల్లేలమ్మ తల్లి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించామన్నారు. ఏర్పాటు చేసిన కోలాటం, మల్లేలమ్మ భజన తదితర సంస్కృతి కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## నివేశక్ దిది" పై అవగాహన సదస్సు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం ప్రధాన తపాలా కార్యాలయంలో మంగళవారం 'నివేశక్ దిది'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐపిపిబి మేనేజర్ మురళి, హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ ఆధ్వర్యంలో వినియోగదారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పెట్టుబడిదారుల విద్యా, ఆర్థిక అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు. నివేశక్ దిదిపై గత వారం రోజులుగా పట్టణవ్యాప్తంగా మైకు ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా కార్యాలయానికి వచ్చిన వినియోగదారులకు సైతం అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పెట్టుబడుల భద్రత, ఆర్థిక జాగృతి, మోసపూరిత పథకాలపై జాగ్రత్తలు, డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించారు. 'నివేశక్ దిది' ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెట్టుబడి జ్ఞానాన్ని విస్తరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగి దివ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 10, డిసెంబర్ 2025

# గ్రామాల అభివృద్ధికై ఐక్యంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేద్దాం

- ప్రతి కుటుంబానికి సుపరిపాలన అందిద్దాం.
- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నివేదికలు సిద్ధం చేయండి.



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

పెదపాడు మండలం అప్పన్నవీడులో జరిగిన పెదపాడు మండల విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత ఇంటి స్థలం మంజూరు చేయటంతో పాటు సంక్షేమ పథకాల అమలులో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్కరించేలా స్థానిక కూటమి నాయకులు, సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ సమావేశంలో పెదపాడు మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలంటే సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా తల్లికి వందనం పథకం డబ్బులు ఇంకా జమ కాని తల్లుల వివరాలను ప్రత్యేక నివేదికలు సిద్ధం చేసి విద్యాశాఖ ఉన్నతాధికారులకు వెంటనే నివేదికను సమర్పించాలని, సత్వరమే ఆయా తల్లులకు కూడా తల్లికి వందనం డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు మాత్రమే కాకుండా స్మశానాల అభివృద్ధికి సైతం అవసరమైన చర్యలు చేపట్టాలని కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని స్మశానాల పై ప్రత్యేక నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. సొంత ఇల్లు లేని పేదలు ఎంతమంది ఉన్నారు వారికి కావలసిన అర్హత ప్రమాణాలను సిద్ధం చేసి ఏఏ గ్రామాల్లో ఎంతమందికి ఎన్ని ఇళ్లు అవసరం ఉందో గ్రామాల వారీగా నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను సూచించారు. అదేవిధంగా పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పనులు తీరును ఆయా శాఖల అధికారులతో స్థానిక కోటమి నాయకులతో చర్చించి సమీక్షించారు. కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకం పెట్టుకుని అధికారాన్ని అప్పగించిన ప్రజల సంక్షేమానికి క్షేత్రస్థాయిలోని మండల స్థాయి నాయకులు నుంచి బూత్ కన్వీనర్ల వరకు ప్రతి ఒక్కరు కూడా ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వరమే చోరవ చూపాలని, ఏదైనా అపరిష్కృత సమస్యలు ఉన్నప్పుడు నేరుగా తన దృష్టి తీసుకొస్తే పరిష్కరించి అండగా నిలుస్తానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్ రైస్ ఆసుపత్రిలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

స్థానిక సన్‌రైస్ ఆసుపత్రిలో డా అడ్డాల సత్యనారాయణ మరియు డా బొండ సూర్య రావు ఆధ్వర్యాన అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ బొండ సూర్య రావు మాట్లాడుతూ 2003 అక్టోబర్ 31న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 'అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం' ను ఆమోదిం చిందని, ఈ ఒప్పందం డిసెంబర్ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని ఈ సందర్భం గానే డిసెంబర్ 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. అవినీతి మన దేశ ఆర్థిక వ్యవస్థ మరియు ప్రజల జీవన ప్రమాణాల బాగుపడాలంటే అవినీతి రహిత సమా జ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నా రు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమా ణాలు మరింతగా దిగజారుతాయని ఇది మౌలిక వసతుల వైఫల్యానికి రాజ్య వైఫల్యానికి కూడా దారి తీస్తుందని మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యత లో క్షీణత లాంటివి జరుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని, అవినీతికి దూరంగా ఉండడంపై మరియు దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని అవినీతి నిర్మూలనలో ప్రభుత్వాలు ప్రయివేటు సంస్థలు ఎన్జీవోలు, మీడియా మరి యు పౌరులు అందరూ కలసికట్టుగా పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని, అవినీతి అనేది అధికారాన్ని దుర్వినియోగం చేసే, లంచాలు తీసుకునే, మోసానికి దారితీసే చర్య అని ,ఇది సమాజంలో నైతిక విలువల పతనానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో పదోన్నతుల జాతర

### మంత్రి పవన్ కళ్యాణ్ సంస్కరణల పట్ల హర్షం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో ఉద్యోగుల పదోన్నతులు జాతర మాదిరిగా ప్రహసనంలో సాగుతున్నాయి. గ్రామీణ పంచాయతీ రాజ్ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో చేపట్టిన సంస్కరణల భాగంగా క్లస్టర్ వ్యవస్థను రద్దుచేసి నాలుగు గ్రేడ్లుగా విభజించడం తో పాటు పంచాయతీ కార్యదర్శుల పేర్లను అభివృద్ధి అధికారులుగా పీడీవోలుగా మార్చిన తెలిసిందే. గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శులు పోస్టులను డిప్యూటీ ఎంపీడీవో కేడర్లో చేర్చడంతో పాటు ఏడాదికే ప్రమోషన్లు ఇవ్వాలని నిర్ణయించడంతో 3,082 మందికి డిప్యూటీ ఎంపీడీవో పోస్టులు లభించాయి. దీంతో పాటు తగిన వేతన పెంపు కూడా చేయడంతో మంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు రూర్బన్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్లు బిల్ కలెక్టర్లు 359 మందిని సీనియర్ అసిస్టెంట్లుగా అప్గ్రేట్ చేయడంతో ఆయా సిబ్బంది కూడా హార్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో రోడ్డు భద్రతపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాభూమిప్రతినిధి–పెదవేగి

పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ దెందులూరు ఎస్ఐ శివాజీ సిబ్బంది తో రోడ్డు భద్రతా పై ఏలూరు పోలీసుల ప్రత్యేక డ్రైవ్, నిర్వహించినారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, పెదవేగి సర్కిల్ పోలీసు యంత్రాంగం రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్‌ను కార్యక్రమం చేపట్టారు.



ఈ సందర్భంగా, తనిఖీలలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ నాణ్యత గల హెల్మెట్ హెల్మెట్ ను ధరించాలని వాహనదారులకు తెలియపరిచారు. నాలుగు చక్రాల వాహనదారులు ప్రయాణంలో కచ్చితంగా సీటు బెల్ట్‌ను ధరించాలన్నారు. వద్దు, ప్రాణం ముద్దు" అనే నినాదాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలని తెలియపరిచారు. ప్రపంచానికి నువ్వు ఒక్కడివే కాకపోయినా, నీ ఇంటికి నువ్వే పెద్ద దిక్కు" అనే భావనతో బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు. వాహన తనిఖీలలో భాగంగా, సరైన ధ్రువ పత్రాలు లేని వాహనదారులపై నిబంధనల ప్రకారం పెదవేగి ఇన్‌స్పెక్టర్ జరిమానాలు విధించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలియపరిచారు. మనమంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మన కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచేందుకు సహకరించాలి," అని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

## క్రైస్తవ స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన స్థల పరిశీలనపై దృష్టి సారించాం

ప్రజాభూమిప్రతినిధి–ఏలూరు



క్రైస్తవుల స్మశానవాటిక ఏర్పాటుకు అవసరమైన మేర స్థల పరిశీలనకు ప్రత్యేక దృష్టిసారించినట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను దృష్టిలో ఉంచుకుని, అందరి మనోభావాలను గౌరవిస్తూ ముందుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏలూరు పత్తేబాద మోజెస్ నగర్‌లోని తెలుగు బాప్టిస్టు సెంట్రల్ చర్చి ఆవరణలో మంగళవారం వివిధ క్రైస్తవ సంఘాలు, ఫాస్టర్‌లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రైస్తవుల స్మశానవాటిక స్థల సమస్య నిమిత్తం ఎంతో మంది నాయకులు పబ్బం గడుపుకునేలా వ్యవహరించారని, తానుమాత్రం అలా కాదని స్పష్టం చేశారు. క్రైస్తవ సంఘాలంతా సమిష్టిగా ఈ విషయంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

భేషజాలు పక్కనపెట్టాలని సూచించారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆర్థిక సహకారం అందిస్తే తాను తన తండ్రి బడేటి శ్రీహరిరావు ట్రస్ట్ ద్వారా ఆర్థికంగా చేయూతనందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్థలం విషయంలో ప్రభుత్వం నుండి 50శాతం సహకారం అందేలా చర్యలు చేపడతానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, ఫాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005పై పి.ఐ.పి.ఆర్.ఎం.సి.సర్కిల్

### –ఇంజనీర్లు,ఉద్యోగులు అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

సమాచార హక్కు చట్టం 2005 పై ఏలూరులో పి. ఐ.పి.ఆర్.ఎం.సి సర్కిల్ ఇంజనీర్లు. ఉద్యోగులు ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పర్యవేక్షణ ఇంజనీర్ వారి సూచనల మేరకు సమాచార హక్కు చట్టంపై భారీ ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించేందుకు జన వనరుల శాఖ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ సర్కిల్ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఇంజనీర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సమాచార హక్కు చట్టం తెలుసుకోవడం మీ హక్కు , చెప్పడం ప్రభుత్వం బాధ్యత అనే నినాదంతో అల్లూరి సీతారామరాజు స్టేడియం నుండి పాత బస్టాండ్ వరకు కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఏ.ఏ / పి.ఐ.ఓ / ఏ.పీ.ఐ.ఓ లు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించారు.

## ఆదర్శవంతమైన జీవితానికి క్రీస్తు సందేశాలు దోహదం

### –పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

ఆదర్శవంతమైన జీవితానికి క్రీస్తు సందేశాలు దోహదపడతాయని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్టమస్, ఫెలోషిప్ 20వ వార్షికోత్సవ వేడుకలు ఫెలోషిప్ సంయుక్త కార్యదర్శి పి కుమార్ పాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఫెలోషిప్ 20వ వార్షికోత్సవ, సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రేమ,త్యాగానికి నిదర్శనమన్నారు. ప్రత్యేక వాక్య సందేశకులు రెవ.డా. ఎంఈ దేవసహాయం మాట్లాడుతూ సన్మార్గంలో నడవడానికి క్రీస్తు బోధనలు, ఆయన జననం ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షుడు పి.దావీదు, గ్రామ సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ,కార్యదర్శి కొప్పుల దానియేలు,పోలోజు దావీదు, టి పాల్, కె జార్జిముల్లర్, జోసఫ్, అలెగ్జాండర్, బషీర్ పౌల్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు మండలంలో రహదారులకు మహర్దశ

### 5.50 కోట్ల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి– పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి ప్రతినిధి–వేలేరుపాడు



వేలేరుపాడు మండల పరిధిలో మొత్తం రూ. 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న శాశ్వత రహదారి నిర్మాణ పనులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మండలంలోని గ్రామాలకు సమగ్ర రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నాణ్యమైన రహదారి నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిస్తున్నాం అన్నారు . గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. ప్రతి రహదారి పనిని వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖకు ఆదేశించాం" అని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన రహదారి మార్గాలు వినాయకపురం – రెడ్డిగూడెం క్రాస్ రోడ్, రెడ్డిగూడెం క్రాస్ రోడ్ – కోయిదా రోడ్, వసంతవాడ – రుద్రం కోట రోడ్, రుద్రంకోట – వేలేరుపాడు రోడ్, కుక్కునూరు అశ్వరావుపేట – రెడ్డిగూడెం క్రాస్ రోడ్, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ , పోడియం తులసి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోడే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, అలాగే వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణని శాలువాతో సత్కరించిన మంత్రి నిమ్మల


ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పశ్చిమ గోదావరి జిల్లా కొమ్ముచిక్కాల గ్రామంలో మాజీమంత్రి, ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్య నారాయణ ని పుట్టినరోజు సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు కలిసి శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. జన్మ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు,ఇంటి శ్రీరాముడు, మామిడి శెట్టి పెద్దిరాజు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అందరం సహకరించాలి

### –ఎన్ఆర్ఐ తుమ్మల రాంబాబు



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

బాపులపాడు మండలం రంగన్నగూడెంలో శ్రీకృష్ణ దేవాలయం 4వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ., మినరల్ వాటర్ ప్లాంట్ దాత తుమ్మల రాంబాబు, వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణుని కళ్యాణం వేడుకను గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణం గ్రామాభివృద్ధికి, సంస్కృతి పరిరక్షణకు ప్రతీక అని, ప్రజల సహకారంతో రంగన్నగూడెం మండలంలో ఉత్తమ గ్రామంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ప్లాంట్ ద్వారా గ్రామానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తోందని, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## శ్రీ హంస చెస్ అకాడమీ విద్యార్థి ప్రతిభ

### అభినందించిన కోచ్ కన్నా సూర్య నాగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి–జంగారెడ్డిగూడెం

నవంబర్లో విజయవాడలో ఎకోరెన్ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ నందు కొయ్యలగూడెంనకు చెందిన కుకునూరి తష్విన్ ఆడి 4.5 పాయింట్లు సాధించి ఇంటర్నేషనల్ రేటింగ్ పదనలుగు వందల పనేడు సాధించాడు ఇతను జంగారెడ్డిగూడెం లోని సిల్వర్ ఓక్స్ స్కూల్ నందు 6ఆరు వ తరగతి చదువుతూ శ్రీ హంస చెస్ అకాడమీ నందు గత పదేమిది నెలలుగా కోచ్ కన్నా సూర్య నాగేశ్వరరావు దగ్గర చదరంగంలో మెలుకువలు నేర్చుకుంటూ తను ఆడిన తొలి రేటింగ్ టోర్నమెంట్ లోనే ఈ ఘనత సాధించడం చాలా సంతోషంగా ఉందని తష్విన్ భవిష్యతు లో ఇంకా మంచి విజయాలు సాధించాలని అకాడమీ డైరెక్టర్ సురేఖ తెలిపి యున్నారు ఈ సందర్భంగా అకాడమీలో తష్విన్ కు జరిపిన అభినందన సభలో అకాడమీ డైరెక్టర్ కోచ్ బాలుని తల్లిదండ్రులు ప్లేయర్స్ పాల్గొని బాలుడికి అభినందనలు తెలియున్నారు



## విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గాన్ని సన్మానించిన వై సి పి నేత బద్దిరెడ్డి గోవింద్

**ప్రజా భూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

ఏలేశ్వరం లో నూతనంగా ఎన్నిక కాబడిన శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యవర్గం సభ్యులలు వై సి పి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షుడు గెద్ద అప్పన్న, ఉపాధ్యక్షుడు ధనేడి చిన్న లను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ వైసిపి నాయకులు పేకాల జాన్ జువ్విన వీర్రాజు గొడుగు నాగేంద్ర, గుండిబెల్లి చక్రం ఆకుల అనంద్,దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సుభాష్‌ను కలిసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సత్యవతి



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. రామచంద్రపురం పట్టణంలోని 2,4 బూత్‌లకు సత్య వతిని పరిశీలకులుగా పార్టీ అధిష్టానం నియమించిన నేపథ్యంలో ఆయా బూత్‌లో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకొని అక్కడ సంగతులను, పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయమై చర్చించారు. అనంతరం మంత్రి సుభాష్‌ను మర్యాదపూర్వంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా, పార్టీను మరింత పటిష్టం చేసేలా కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, స్థానిక నాయకులు గడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లెవెల్ ఉపాధ్యాయ ఆటల పోటీలు

### మండల విద్యాశాఖ అధికారి వీర్రాఘవరెడ్డి



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ఈనెల 13 , 14వ తేదీల్లో రెండు రోజులపాటు రామచంద్రపురం డివిజన్లో ఉపాధ్యాయుల ఆటలు పోటీలు జరగనున్నట్లు రామచంద్రపురం ఎంఈఓ తాడి వీర రాఘవరెడ్డి పేర్కొన్నారు.రామచంద్రపురం ఉప విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు రామచంద్రపురం ఎంఈఓ తాడి వీర్రాఘవ రెడ్డి అధ్యక్షతన రామచంద్రపురం డివిజన్ లెవెల్ సమావేశం మంగళవారం రామచంద్రపురం గవర్నమెంట్ హైస్కూల్ నందు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 13, 14 వ తేదీల్లో డివిజన్ స్థాయి ఉపాధ్యాయ ఆటల పోటీలు పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ రామచంద్రపురం గవర్నమెంట్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరుగుతాయని తెలియజేశారు. రామచంద్రపురం,కే.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం మండలాల నుండి ఎంపికైన ఊధ్యాయులు ఇందులో పాల్గొంటారని డివిజన్ ఇంచార్జి ఆని శ్రీనివాస్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కె.గంగవరం, రాయవరం, మండపేట ఎంఈఓ లు, రామచంద్రపురం మండల ఇంచార్జ్ సిహెచ్.లక్ష్మి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ సెక్రటరీ ఎవివి సత్యనారాయణ, ఐదు మండలాల ఇంచార్జ్ లు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వి,ఆర్ పురం మండలం వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో వడ్డిగూడెం గ్రామంలో నివాసం ఉంటున్న వైసీపీ కార్యకర్త ముంజూపు శ్రీహరి కి ఇటీవల బ్రెన్ స్ట్రోక్ రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీహరికి. ముత్యాల గౌతమ్, వైస్ ఎంపీపీ భవాని లు శ్రీహరిని వాళ్ళ కుటుంబ సభ్యులని కలిసీ వాళ్ళకి నేనున్నాను అని మనోధైర్యం చెప్పి శ్రీహరికి వైద్య ఖర్చులకు 10000 ఆర్థిక సాయం అందించారు.

# పెండ్యాల పంపింగ్ స్కీం నీరు విడుదల చేసిన దుర్గేష్

**ప్రజా భూమి ప్రతినిధి - నిడదవోలు**

పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా రైతాంగానికి నీరు అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలు నియోజకవర్గంలోని విజ్జేశ్వరం గ్రామంలో పెండ్యాల పంపింగ్ స్కీమ్ ద్వారా సాగునీటి విడుదల కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోటారు స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పెండ్యాల పంపింగ్ స్కీం ద్వారా అన్నదాతలకు సాగునీటి అవసరాలకు నీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడం వల్ల, మోటార్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల నీటి విడుదల కార్యక్రమం ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు సాగునీటి సంఘం సహకారంతో నీరు విడుదల చేసి రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం సంతృప్తిగా ఉందని తెలిపారు. ఇప్పటికే మరమ్మత్తుల ఖర్చుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని కోరుతూ జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడుకు సాగునీటి సంఘం రాసిన లేఖను అందించానని గుర్తు చేశారు. ఇందుకు దాదాపు రూ. 7.5 లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా)తో మాట్లాడామని, అక్కడి నుండి అనుమతి రావాల్సి ఉందన్నారు. గతంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా పని చేసి ప్రస్తుతం రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ (ఆర్ అండ్ ఆర్) లో విధులు నిర్వర్తిస్తున్న ప్రశాంతితో ఈ అంశంపై మాట్లాడానని చెప్పారు. ఈ అంశాన్ని ఆమె ఫాలోఅప్ చేస్తున్నట్లుగా



### హర్షం వ్యక్తం చేసిన రైతాంగం

మంత్రి వివరించారు. త్వరలోనే శుభవార్త వింటామని అన్నారు. స్థానిక అధికారులు ఈ విషయంపై మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సామర్థ్యవంతమైన నీటి నియంత్రణతో కూడిన నీటిపారుదల వ్యవస్థ పునరుద్ధరణకు, నిరంతర పర్యవేక్షణ నిర్వహణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంత్రి కందుల దుర్గేష్, సాగునీటి సంఘాల చొరవతో సాగునీటి సౌకర్యం లభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## సన్ రైస్ ఆసుపత్రిలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం



**ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ**

స్థానిక సన్ రైస్ ఆసుపత్రిలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ డాక్టర్ బొండ సూర్య రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొండ సూర్యరావు మాట్లాడుతూ 2003 అక్టోబర్ 31 న ఐక్య రాజ్యసమితి సాధారణ సభ అవినీతికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం ను ఆమోదించిందనిదన్నారు. ఈ ఒప్పందం డిసెంబర్ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని ఈ సందర్భం గానే డిసెంబర్ 9వ తేదీని అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. అవినీతి మన భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రజల జీవన ప్రమాణాల బాగుపడాలంటే అవినీతి రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయని ఇది మౌలిక వసతుల వైఫల్యానికి రాజ్య వైఫల్యానికి కూడా దారి తీస్తుందన్నారు. ?దీని వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యతలో క్షీణత లాంటివి జరుగుతాయనివ్యాఖ్యణించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినో త్సవాన్ని జరుపుకుంటారని, అవినీతికి దూరంగా ఉండడంపై దాని వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. అవినీతి నిర్మూలనలో ప్రభుత్వాలు ప్రయివేటు సంస్థలు ఎన్జీవోలు, మీడియా పౌరులు అందరూ కలసికట్టుగా పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని, అవినీతి అనేది అధికారాన్ని దుర్వినియోగం చేసి , లంచాలు తీసుకునే, మోసానికి దారితీసే చర్యలని ,ఇది సమాజంలో నైతిక విలువల పతనానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.అనంతరం ప్రజలతో అవినీతికి వ్యతిరేకంగా వ్యవహారిస్తమని ప్రమాణం చేయిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకపోతే కఠిన చర్యలు తప్పవు

### రావులపాలెం రూరల్ విద్యాసాగర్, ఎస్సై నరేష్



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

ఆలమూరు - రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ లేకపోవడం వల్ల మరణించే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఇకపై హెల్మెట్ ఎవరు వాడకపోయినా కఠినచర్యలు తప్పవని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ హెచ్చరించారు. ఆలమూరు కొత్తూరు సెంటర్లో మంగళవారం ఆయన స్థానిక ఎస్సై జి.నరేష్ తో కలిసి హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలై మరణిస్తున్నారని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. అందువల్ల ఇకపై ఈ హెల్మెట్ వినియోగంపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మనం వాడే సెల్‌ఫోన్ భద్రతకే ఖరీదైన రక్షణ గార్డులు ఏర్పాటు చేస్తా మని అలాంటిది ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున తలకు ఖచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సిఐవిద్యాసాగర్ సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ భరత్

**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

ఖరీఫ్ సీజన్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌కుమార్‌తో సంయుక్తంగా పల్లిపాలెం ధాన్యంకొనుగోలు కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరత్ రైతులకు కనీస మద్ధతు ధర అందేలా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగుతున్నదని గుర్తించారు. పొలాల్లోకి తరలి వచ్చిన అధికారుల బృందం కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం యంత్రాల పనితీరు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షించింది. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భరత్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందనీ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే ప్రయత్నాలు ఏవి జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామనీ అన్ని కేంద్రాలను రోజువారీగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయడానికి అవసరమైన వాహనాల ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రైతులు మాత్రం తేమ శాతం పరీక్షలో సాంకేతిక సమస్యలు, కొనుగోలు వేగం మందగింపు, సంచుల కొరత



వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు సీజన్ కీలక దశలోకి ప్రవేశించడంతో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కేంద్రాలపై మంగళవారం జరిగిన పర్యవేక్షణ మరింత బలపరచనున్నట్లు తెలుస్తోంది .స్థానిక రైతులు జాయింట్ కలెక్టర్ భరత్ కు ధాన్యం కుచ్చు బహుమతిగా ఇవ్వగా జాయింట్ కలెక్టర్ భరత్ క్షుణ్ణంగా పరిశీలించి రైతులను అభినందించారు .కరప ఎండి బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ,ఎంపీడీవో జె.రాంబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు రాధాకృష్ణ ,సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు ,సహకార సంఘాల అధ్యక్షుడు నరసింహామూర్తి ,పంచాయతీ కార్యదర్శి చాందిని తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు ఏ ఎస్ డి ఎస్ కిట్ల పంపిణీ



**ప్రజాభూమి, ప్రతినిధి - వి.ఆర్.పురం.**

స్తానిక రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో గోదావరి వరదలు వలన పంట పొలాలు నష్టపోయిన రైతులకు, 480 కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. అకాల వర్షాలవల్ల పంటలు నష్టపోయిన రైతులకు 1000/ విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఏ ఎస్ డి ఎస్ పౌండర్ %డ% డైరెక్టర్ ఉండవల్లి గాంధీ బాబు కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చొప్పల్లి, తెల్లవారి గూడెం, గొల్లగూడెం, కొత్తపేట, కుంజవారిగూడెం, కుందులురూ, గుల్లేటివాడ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్.బి.ఎన్.ఎఫ్ సిబ్బంది, ఐ సి ఆర్ పి సిబ్బంది, ఏ ఎస్ డి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడలో భూకబ్జాలు, అక్రమ కట్టడాలు పట్టించుకోని విఆర్వోలు గ్రామ కార్యదర్శులు

- భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్
- అక్రమ కట్టడాలను భూకబ్జాలను అరికట్టండి

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

కాకినాడ రూరల్ పనసపాడు సామర్లకోట పరిధికి చెందిన ప్రాంతాల్లో భూకబ్జాలు, అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ స్థలాలనుమంగళవారం పరిశీలించడం జరిగింది. కాకినాడ రూరల్, పనసపాడు కు చెందిన సామర్లకోట పరిధిలో ఇరిగేషన్ కాలువ గార్డేరు కాలు గుండా సామర్లకోట నుండి రైతులకు నీరు ప్రవహించే కాలవ ఉందని, దాని చుట్టూ ఇరువైపులా గట్టు ఉందని, దేవి ఫిషరీస్ కంపెనీకి వెళ్లే మార్గంలో పనసపాడు దగ్గరలో సత్తెమ్మ తల్లి గుడి ప్రక్కన ఉన్న స్థలం యజమాని కాంపౌండ్ వాల్ నిర్మిస్తూ వెనక ఉన్న కాలువ గట్టు సైతం వదలకుండా కబ్జా చేస్తూ గట్టు మొత్తం తవ్వ తన స్థలంలో కలిపేసుకుంటున్నారని ఆయన



అన్నారు. కబ్జాదారిని అడిగితే సర్వే చేయించుకున్నామని సర్వే చేసి నా స్థలం అక్కడ వరకు ఉందని అధికారులు తెలియజేస్తే కడుతున్నానని చెబుతున్నారని ఆయన అన్నారు. వి.ఆర్.ఓని అడిగితే పంచాయతీ సెక్రెటరీ అడగ మని చెప్పారు.ఆ తరువాత సెక్రెటరీని అడిగితే వి.ఆర్.ఓ ను అడగమని తప్పించుకుంటున్నారని వాళ్లకి తెలిసిన చూసిచూన్నట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు గ్రామాల్లో ఏం జరుగుతుందో పట్టించుకోని అధికారులు ఉన్న లేకున్నా ఒకటే అని అలాంటి అధికారులను విధులను నిలుపుదల చేయాలని తోకల డిమాండ్ చేసారు. భూ అక్రమ భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారితో పాటు వారికీ సహకరిస్తున్న ప్రభుత్వ అధికారుల పై కూడా శాఖ పరమైన చర్యలు జిల్లా ఉన్నాదికారులు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అచ్చంపేట ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీ ఎదురుగా బైపాస్ రోడ్ లో అక్రమంగా దేవుడి పేరుతో రోడ్డు పై కాంక్రీట్ పిల్లర్లు వేస్తూ నిర్మాణాలు చేపడు తున్నారని, ఈ నిర్మాణాలకు పర్మిషన్ ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. సామాన్యుడి ఇల్లు కట్టుకుంటే ప్రొక్లెన్ లతో పగలకొట్టే అధికారులకు ఈ నిర్మాణాలు కనబడతా లేదా అని ఆయన విమర్శించారు . మనిషి నివసించడానికి ఇల్లు కడితే పడగొడతారు, దేవుడి పేరున గుడి కడితే నోరు విప్పరు ఎందుకని, మతాలకు మేము వ్యతిరేకం కాదని, అన్ని మతాల వారిని సమానంగా చూడాలని ఆయన అన్నారు. భూకబ్జాలు, అక్రమ కట్టడాలు జరుగుతుంటే అధికారులు తనిఖీలు నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేకుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను ఇంటికే పరిమితం చేయాలనితోకల ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో నమ్మి బాలకృష్ణ సునీల్, వీరబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు




**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

రావులపాలెం - మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ భవనంలో ఉమ్మడి జిల్లా సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాస్ విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు సేవలు అందిస్తున్న వారికి మెమొంటోస్, ప్రశంస పత్రాలుతో సత్కరించారు. కొత్తపేట నియోజకవర్గం నుండి బడుగు సుబ్బాయమ్మ 26 సంవత్సరాల నుండి అలుపెరగని సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రస్తుతం ఈమె ల్యాంప్ అద్వకేసి కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా 2008లో జరిగిన గౌతమి అగ్ని ప్రమాదంలో చనిపోయిన ముగ్గురు దివ్యాంగులకు నష్టపరిహారం వచ్చేంతవరకు పోరాటం చేశారని గుర్తు చేశారు.

# 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు రీసర్వే చేసి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి అని సిపిఎం మండల కార్య దర్శి పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జీడిగుప్ప గ్రామపంచాయతీ పరిధిలోని జీడి గుప్ప గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం గొల్లర చ్చిరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈసమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్



మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అవుతున్నది, నిర్వాసితులు సర్వం త్యాగం చేస్తున్నారని కానీ కొద్ది రోజులు తేడాతో ఆనాడు 2017 కట్ ఆఫ్ డేట్ ప్రభుత్వం ప్రకటించడం వలన యువతీ యువకులు తీవ్రంగా నష్టపోయారని, వారికి తక్షణమే రీసర్వ్ చేసి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు పంకు సత్తిబాబు, జోన్ బాధ్యులు కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పాలకొల్లు మండల స్థాయి సైన్స్ ఫెయిర్



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లంకలకోడేరు నందు నిర్వహించబడింది ఈ సైన్స్ ఫెయిర్ నందు మండల పరిధిలో గల అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు పాల్గొనడం జరిగింది, 17 పాఠశాల నుండి 32 మంది ఉపాధ్యాయులు, 111 మంది విద్యార్థిని విద్యార్థులు 7 థీమ్స్ సంబంధించిన ప్రదర్శనలతో హాజరైనారు, కార్యక్రమం జడ్పిహెచ్ స్కూల్ లంకల కోడేరు ప్రధానోపాధ్యాయులు కోరం రాజశేఖర్ కన్వీనర్ గా, మండల విద్యాశాఖ అధికారి ఆర్. యన్. వి. ఎస్. జి. శర్మ, గుమ్మల్ల వీరస్వామి పర్యవేక్షణలో నిర్వహించబడింది. విజేతలు గా.. వేస్ట్ మేనేజ్మెంట్ నందు బి.వి.ఆర్.ఎమ్ గరల్ సైస్కూల్, గ్రీన్ ఎనర్జీ యందు జడ్పిహెచ్ లంకలకోడేరు, ఎమర్జింగ్ టెక్నాలజీ నందు జడ్పిహెచ్ స్కూల్ లంకల కోడేరు, హెల్త్ అండ్ హైజిన్ నందు ఏవీఎస్ఎన్ఎం మున్సిపల్ హై స్కూల్, విజేతలగా ఎంపికై అయిరి వీరు త్వరలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను మండల విద్యాశాఖ అధికారి గారైన ఆర్. ఎన్. వి. ఎన్. జి .శర్మ అభినందించిరి. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటిలో ఉపాధ్యా యులు జగదీష్. జనార్ధన్ రావు సహాయ సహకారాలు అందించారు.

## వేంపాడు గ్రామంలో 10 మంది పేకాటరాయుల అరెస్టు

17,890 రూ" నగదు, 8 మోటార్ సైకిల్ స్వాధీనం



ప్రజా భూమి ప్రతినిధి - పెదపాడు

పెదపాడు మండలం పరిధిలో అనేక గ్రామాల్లో జోరుగా పేకాట కోడి పందాలు నిర్వహిస్తున్నారు. మండలంలో నిఘా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అవ్వడంతో పేకాట, కోడిపందాలు నిర్వహించేందుకు ఇటువంటి ఇబ్బందులు లేవు. తాజాగా మండలంలోని వేంపాడు గ్రామంలో పేకాట నిర్వహిస్తున్న, 10 మంది పేకాట రాయుళ్ల పై ఎస్ఐ కట్టా శారద సతీష్ కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి 17,890 రూ" నగదు, 8 ద్విచక్ర వాహనాలను పెదపాడు పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. గతంలో సంక్రాంతి పండుగ లోనే జరుపుకునే పేకాట కోడిపందాలు కాస్త గ్రామాల్లో ప్రతినిత్యం ఏదో ఒక మూల నిర్వహిస్తూనే ఉన్నారు.

## నియోజకవర్గంలో 60 వేల సంతకాలు సేకరణ

వైసీపీ కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్.



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

వైయస్సార్సీపి చేపట్టిన కోటి సంత కాల సేకరణ కార్యక్రమంలో భా గంగా రామచంద్రపురం నియోజక వర్గం నుండి 60, వేల సంతకాలు సేకరించినట్లు రామచంద్రపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఈవిషయాన్ని ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సంర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అబి, మానుల సహకారంతో విజయవంతంగా పూర్తి ఈ సంతకాల సేకరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు. సేకరించిన సంత కాల పత్రాలను జిల్లా కార్యాలయానికి బుధవారం ద్రాక్షారామం బోసు బొమ్మ సెంటర్ నుండి ప్రత్యేక వాహనంలో తరలించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, అనుబంధ విభాగ అధ్యక్షులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్ ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కాకినాడ మున్సిపాలిటీ పరిధిలో బ ట్రాన్స్ జెండర్స్ భిక్షాటన చేసే వారి వివరాలు సేకరించి వారికి

# పునరావాసం.. నైపుణ్యాభివృద్ధి జీవనోపాధ్యాయ దృష్టి పెట్టాలి

### మున్సిపల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



ప్రజా భూమి ప్రతినిధి - కాకినాడ

మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం, ట్రాంజెంటర్స్ తమ వృత్తులు నుంచి బయటకు తీసుకు వచ్చేం దుకు అవసరమైన పునరావసం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. భిక్షాటనం, ట్రాంజెండర్స్‌కు సమగ్ర పునరావాసం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన జీవనోపాధి, సంస్థ కోసం మార్జినలైజ్డ్ ఇండివిజువల్ సపోర్ట్ (ఎస్.ఎం.ఐ. ఎల్.ఈ) పథ కంపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ మున్సిపల్ కార్పొరే షన్, సాంఘిక సంక్షేమం, రోజవనం ట్రస్ట్ సీఈ వో ఎడ్విన్ ఆంటోనిలతో సమావేశం నిర్వహించి, మున్సిపాలిటీల పరిధిలో భిక్షాటనం చేసేవారు, ట్రాంజెండర్స్ వివరాల సేకరణ, పునరావాసం కల్పన, జీవనోపాధి, నైపుణ్య శిక్షణ అంశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపాలి టీల పరిధిలో భిక్షాటనం, ట్రాంజెండర్స్‌కు సమగ్ర పునరావాసం కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవనోపాధి, సంస్థ కోసం మార్జినలైజ్డ్ ఇండివిజువల్ సపోర్ట్ (ఎస్ఎం ఐఎల్ఈ) పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని కాకినాడ జిల్లాలో సమగ్రంగా అమలు చేసేందుకు మున్సి పాలిటీ పరిధిలో భిక్షాటనం చేసే వారు, ట్రాంజెం డర్స్ గుర్తించి వారికి సరైన పునరావసం, సుస్థిర జీవనోపాధికి అవసరమైన వివిధ అంశాలపై నైపు ణ్య శిక్షణ కల్పించడం ద్వారా సాధారణ పౌరు లుగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఇందుకు బిక్షాటనం, ట్రాంజెండర్స్ గుర్తింపుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎస్ఎంఐ ఎల్ఈ పథకం కింద బిక్షాటనం, ట్రాసజెండర్ వారికి పునరావాసం, విద్య, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి అవకాశాలను విస్తృత స్థాయిలో అం దించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఈ కార్యక్ర మాన్ని మరింత సమర్థవం తంగా అమలు చేసేం దుకు, లబ్ధిదారులు గరిష్టంగా ప్రయోజనం పొందేలా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదే శించారు. ఈ సమావేశానికి హాజరైన ఢిల్లీకి చెందిన రోజవనం ట్రస్ట్ సీఈవో ఎడ్విన్ ఆంటోనీ కార్యక్రమం అమలు, లబ్ధిదారుల శ్రేయస్సు, సేవల విస్తరణ, అవగాహన కార్యక్రమాల బలోపేతం వం టి అంశాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శోభా రాణి, కాకినాడ నగరపాలక సంస్థ ఎడీసీ కేటీ. సుధాకర్, మెప్మా పీడీ ఎం.ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ సెక్రటరీ లక్ష్మి, టీపీఆర్ఓ శైలజ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 51% కోరుకున్న ప్రాంతంలోనే ఇంటి స్థలం పిఓ..?



- ప్రభుత్వం వద్ద తాడువాయి మాత్రమే
- తరువాత ది ప్రభుత్వం ఆలోచిస్తుంది...?
- త్వరలో అక్కడ రెండు పరిశ్రమలు ప్రారంభం...
- ప్రతి ఒక్క ఇంటి విలువ సొమ్ము ఈ నెలాఖరులోగా తమ ఖాతాలో జమ

ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో పోలవరం నిర్వాసితుల సమస్యలను నివృత్తి చేయుటకు చింతూరు ఐటిడిఏ పిఓ శు భం నోక్వాల్ హాజరవటం జరిగింది అందులో వారు మాట్లాడుతూ ప్రస్తుతం కూనవరం పంచాయితీ పోలవరం నిర్వాసితులకు తాడువాయిలోనే అందరికీ సరిపోయేంత స్థలం ఉందని కావున ప్రతి ఒక్కరూ తాడువాయని మాత్రమే ఎంపిక చేసుకోవాలని అలాకాకుండా వేరే ప్రాంతం కావాలి అనుకునేవారు మీ సమస్యను ప్రభుత్వం దృష్టిలో తీసుకు వెళతాను వారు ఆమోదించే వరకు మీరు వేచి ఉండాలి ఏ గ్రామమైన యాభై ఒక్క శాతం ఎక్కడ కోరుకుంటే అక్కడ ఇచ్చే అవకాశం ఉంది కనుక మీరు ఎక్కడ కోరుకుంటారో ఒక దరఖాస్తు రూపంలో మకు అందజేయాలని అలాగే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమకు ప్రభుత్వం నుండి ఇల్లు కట్టి ఇచ్చి ఇవ్వాలా, ఇల్లు మీరే కట్టుకుంటారా, ఇంటి స్థలము నిర్మాణం డబ్బులు ఇవ్వాలా అనేది మాకు తెలియజేయాలి మా సిబ్బంది వద్ద వాటికి సంబంధించిన దస్త్రాలు మీద మీరు మీ అభిప్రాయాన్ని తెలియజేస్తే వారి ఇంటి నిర్మాణానికి సంబంధించిన సొమ్మును వారి ఖాతాలో వారం రోజుల్లో జమ చేయడం జరుగుతుందని అలాగే ప్రభుత్వం ఇల్లు కట్టించాలి అనే వారికి ఆరు నెలలలో ఇల్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అక్కడ ఇండస్ట్రియల్ కారిడార్ లో త్వరలో పరిశ్రమలు నిర్మాణం జరుగుతాయని నిర్వాసితులు వేరే జిల్లాలకు మారే వారికి ఎస్సీ ఎస్టీలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 25 శాతం కలిపి వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మిగతా వారిది ప్రభుత్వాన్ని అడిగి తెలుసుకున్న తర్వాత మీకు తెలియజేస్తామని వారు తెలియజేశారు అలాగే ఈనెల చివరి నాటికి స్ట్రక్చర్ వ్యాల్యూ సొమ్ములు తమ ఖాతాలో ప్రతి ఒక్కరికి జమవుతాయని ఎవరు అదే పడాల్సిన అవసరం లేదని వారు తెలియజేశారు,మీరు పై మూడిటిలో ఏది ఎన్నుకుంటారు త్వరగా తెలియజేస్తే తరువాత కార్యక్రమాన్ని ప్రారంభించడానికి బాగుంటుంది కనుక ముందు మీ అభిప్రాయాన్ని తెలియజేయండి తదుపరి నిర్వాసితులతో మాట్లాడటం జరిగింది వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి తెలియచేస్తాను అని వారు తెలియజేశారు..

## జిల్లా పరిషత్ ఉద్యోగులకు, డిజిటల్ నమోదు పూర్తయిన సందర్భంగా సమీక్ష సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యోగులకు సంబంధించిన సేవా వివరాలను డిజిటల్ రూపంలో సమగ్రంగా నమోదు చేయడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఉద్యోగులకు ప్రత్యేక సందేశం విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి తమ సేవా వివరాలను ఫారం నెంబర్ 3 గూగుల్ ఫారం లింక్ ద్వారా నమోదు చేయడం అత్యవసరమన్నారు. ముఖ్యముగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయములో రావల సిన అన్ని సదుపాయాలు పొందడానికి ఎంతగానో ఈ డేటా కేంద్రీకృత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో ఉండడం వల్ల మరింత సులభ తరం అవుతుందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ భవిష్యత్ పరిపాలన డిజిటలైజేషన్‌లో ఇది ఒక కీలక అడుగు అని తెలిపారు. ఉద్యోగులు ఖచ్చితమైన వివరాలను సమయానికి నమోదు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మానికిఅధికారులు, సంబంధితఏ.వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి ధన్యవాదాలు

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం



అసెంబ్లీలో రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యు రాలు మిరియాల శిరీష దేవి అసెంబ్లీలో ఆమెకు ఇచ్చిన ఐదు నిమిషాలు వ్యవధిలో పోలవరం నిర్వాసిత సమస్య లపై గళం విప్పి పోలవరం నిర్వాసితుల ఆడబిడ్డగా నిలిచిన ఆమెకు టీడీపీ మండల అధ్య క్షుడు బొర్రా నరేష్ కుమార్ ఒక ప్రకటనలో మంగళవారం ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మా అందరి ఆడపడుచు ఈరోజు పోలవరం ఇంటి విలువలు లబ్ధిదారులకు అకౌంట్లో డబ్బులు జమ అవుతున్న సందర్భంలో మిరియాల శిరీష దేవికి విఆర్ పురం మండల ప్రజల తరపున మండల తెలుగుదేశం పార్టీ తరపున మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## గర్భిణీలు తరచూ పరీక్షలు చేయించుకొని అదనపు పోషకాహారం తీసుకోవాలి

### రోటరీ అధ్యక్షులు డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనంద రాజు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు అన్ని రకముల పరీక్షలు చేసి సలహాలు సూచనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రతినెల రక్త శాతం పరీక్షలు. ఇతర పరీక్షలు చేయించుకుని. బిడ్డ ఎదుగుదలకు అదనపు పోషకాహారం తీసుకోవడం ఎంతైనా అవసరమని. రక్తహీనతకు గురికా కుండా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలు తరచూ పరీక్షలు చేయించుకుంటూ ప్రసవ సమయంలో ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలియజేశారు. 35 మంది గర్భిణీ స్త్రీలకు పోషకాహారం కిట్లు మరియు పెరుగు అన్నం బాక్సులు అందించారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, గర్భిణీ స్త్రీలు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు. మాతా శిశు సంరక్షణ కార్డు పైన అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి దినేష్. రోటరీ అధ్య క్షులు డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు. కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాస్. ఫాస్ట్ ప్రెసిడెంట్ చందక రాము.పి హెచ్ ఎన్. పి. ఎలిజిబెత్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు. ఫార్మసిస్ట్ పీ.వీ. స్వామి. స్టాఫ్ నర్సులు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక.సూపర్వైజర్ జి. ఉదయ్ చందర్. కే సత్తిబాబు. ఎల్టి లు కె.ప్రసాద్. సిహెచ్ ప్రసాద్. బి. లక్ష్మీనారాయణ. ఏఎన్ఎం లు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జె ఎన్ టీ యు కే లో ఘనంగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన 25 వసంతాల వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్వై) ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాకినాడ జేఎన్టీ యూ అల్లూమ్ని ఆల్టోరియంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జేఎన్టీ యూ సహకారంతో ఏర్పాటు చేసిన రెండు రోజుల సెమినార్ మంగళవారం ప్రారంభ మైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీర్ చీఫ్ బి.బాలునాయక్, జేఎన్టీయూ వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్, ప్రొఫెసర్ ప్రసాద్ రాజు, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఈ పీఎంజీ ఎస్వై స్కీం గ్రామీణ భారత్ ఉన్నతికి ఎంతో గానో ఉపయోగపడిందన్నారు. ఈ పథకాన్ని తాను చదువుకున్న రోజుల్లో చాలా కీలకమైన




పథకంగా భావించేవారుమని ఆయన తెలి పారు. 2000 సంవత్సరంలో ప్రారంభించిన రోడ్లను, ఇతర ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి పరిశీలించాలన్నారు. ప్రస్తుత జనాభా, ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని రీలైనింగ్, రోడ్లను వెడల్పు చేయడం, వంటి ఇతర అంశాల బలోపేతం చేయడంపై ప్రధానంగా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. డిసెంబర్ 9,10 తేదీల్లో రెండు రోజులు పాటు జరిగే ఈ వర్క్ షాప్‌ను పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ అధికారులు సద్వినియోగం చేసుకోవా లని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజ నీర్ ఇన్ చీఫ్ బాలు బి. నాయక్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో అప్పటి దేశ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి పుట్టినరోజు సంద ర్భంగా ఈ పీఎంజీఎస్వై పథకం ప్రారంభమైం దన్నారు. అప్పటి నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మంచి రహదారి సౌకర్యం కల్పిం చడం తమ పంచాయతీరాజ్ శాఖ అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలను అనుసంధా నం చేస్తూ వేల కిలోమీటర్ల రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించామని భవిష్యత్తులోను మరింత నాణ్య తతో సకాలంలో పనులు పూర్తి చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తమ వంతు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. జేఎన్టీయూ వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడు తూ తాను వరంగల్ ఆర్ఇసిగా ఉండగా రాష్ట్ర టెక్నికల్ ఏజెన్సీ ద్వారా వేల కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లకు సాంకేత సహకారం అందించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబం ధించి ప్రధానమంత్రి గ్రామీ సడక్ యోజన 25 సంవత్సరాలు వేడుకల్లో తాను తాను భాగం కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ఈ ఎవీఎస్. శ్రీనివాస్, అమలాపురం ఎస్ఈ పి.రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఎస్ఈ బాలకృష్ణ, పి పృధ్వి రాజ్ ఏపీపీఆర్డీ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలు మండలంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ మంగళవారం పర్యటించారు. సుమారుగా 2లక్షల 60 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామలలలో గల లబ్దిదారుల ఇంటికి వెళ్ళి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. కొడవలి గ్రామం నుండి దేవరపు మల్లేశ్వర రావు అను వారికీ 31 వేల 921 రూపాయలు షేక్ తలుపులమ్మ అను వారికీ 37 వేల 414 రూపాయలు చిన్న జగ్గంపేట గ్రామం నుండి చందక గోవింద్ అను వారికీ 30 వేల 786 రూపాయలు చేబ్రోలు రాజేశ్వరి అను వారికీ 20 వేల రూపాయలు గుర్రం అప్పయ్యమ్మ అను వారికీ 29,162 రూపాయలు , తంగెళ్ళ వర్షిత అను వారికీ 20 వేల రూ.లు మరియు తాటిపర్తి గ్రామం నుండి సుంకర రామాంజనేయులు అను వారికీ 45వేల రూపాయలు వన్నెపూడి గ్రామం నుండి కంద లక్ష్మి నారాయణ చక్రధర్ అను వారికీ 1,47,016 రూపాయలు చెక్కులను అందజేసారు. ఈ కార్యక్రమంలో మడికి ప్రసాద్, గింజాల నాగేశ్వర రావు, కుక్కా మురళీ , కుక్కా కృష్ణ , శీరం సత్తిబాబు, మొగలి సత్యనారాయణ, వన్నెపూడి సర్పంచ్ కందా సత్యనారాయణ, గ్రామ కమిటి ప్రెసిడెంట్ కందా వెంకటరమణ, మరియు మొగిలి బుజ్జి, కందా శివ, మరియు సుంకర నాగబాబు, గోకరకొండ నారాయణ, మునికేష్, బడిగండి రవి మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా కోసం సంతకాల సేకరణ, పోస్ట్ కార్డు ఉద్యమం

## -రామచంద్రపురం జేఏసీ




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

కాకినాడ జిల్లాతోనే రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం ఉనికి ఆధారపడి ఉందని ద్రాక్షా రామ స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద రామ చంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లా లో కలపాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ మంగళవారం సంతకాల సేకరణ, పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించింది. రామ చంద్రపురం నియోజకవర్గ ప్రజల న్యాయ బద్ధమైన, దీర్ఘకాలిక డిమాండ్‌ను కూటమి ప్రభుత్వం బహిరంగంగా నిర్లక్ష్యం చేస్తోందని జేఏసీ కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీ నర్ బత్తుల సిద్ధూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను ఆవిరి చేసిన గత ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇక నేటి మంత్రి, ఎమ్మెల్యే సహా అధికార కుర్చీల కోసం ప్రజల ప్రయోజనాలను బలిచేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.గత ఐదు నెలలుగా అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర ఉద్యమాలు, 52 గ్రామ పంచా యతీలు, రెండు మండల ప్రజా పరిషత్లు రామచంద్రపురం మున్సిపాలిటీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అవమానకరమని జేఏసీ నాయకులు ఈసంద ర్భంగా విమర్శించారు.ప్రత్యేకంగా, అధికారం లో ఉన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ కాకినాడ జిల్లా విషయంపై సుముఖత చూపకపోవడం దురదృష్టకరమని, ఇది ప్రజలంతా ఆలోచించ వలసిన విషయం అని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపకపోవడం వల్ల రామచంద్ర పురం, కే.గంగవరం మండలాలు దిక్కులేనివి గా మిగిలిపోతాయని జేఏసీ హెచ్చరించింది. రామచంద్రపురం ఆర్డీవో పరిధిలో ఈ రెండు మండలాలే ఉండ వున్నాయని దీంతో రెవెన్యూ డివిజన్ నిర్వహణ క్లిష్టమౌతోందని, క్రమంగా రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అదృశ్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రామచంద్రపురం, కాకినాడ జిల్లా విలీనం ప్రకటించాలని జేఏసీ డిమాండ్ చేసిం ది.అలా చేయకపోతే రాబోయే మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనతా తీర్పు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబు తుందని నాయకులు హెచ్చరించారు.రెవిన్యూ డివిజన్ కోసం పోరాటం చేయడం కన్నా, నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలన్న డిమాండ్ సరైంది కాక సమగ్ర ప్రయోజనకరమని జేఏసీ నేతలు అభిప్రాయప డ్డారు. ప్రభుత్వం రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలిపితే, జిల్లా కేంద్రమైన కాకినాడ ప్రజలకు మరింత చేరువవడమే కాక, రామ చంద్రపురం డివిజన్ కూడా స్థిరంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలంతా కాకినాడ జిల్లా కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు ముప్పనపల్లి గణేష్, ఆళ్ల సుబ్రహ్మణ్యం, ఆళ్ళ బుజ్జి, నల్లా బుచ్చిరాజు, వీరు బండి, దుళ్ళ కొండ, రామచంద్రపురం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారా యణ, టిడిపి సీనియర్ నాయకులు ఆకుల కొండ, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, కొత్తపల్లి రామారావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్త దొరబాబు, పీ.డీ.ఎస్.యు నాయకులు కరుపోతు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలగుప్తంలో ప్లాటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణం

## -కలెక్టర్ మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం నందు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ క్వాయర్ ఆధారిత ఎం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం ఏపీఐఐసీసీ జిల్లా పరిశ్రమల కేంద్రం ఉద్యాన శాఖ జిల్లాలోని వివిధ క్వాయ ర్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వ హించి ఉప్పలగుప్తం నందు ఏర్పాటు చేయ బోయే క్వాయర్ ఆధారిత ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఎం ఎస్ ఎం ఈ పార్క్ విధివిధా నాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉప్పలగుప్తం కొబ్బరి ఆదారిత క్వాయర్ పరిశ్రమల కేంద్రం జిల్లా వ్యాసులకు ఒక ఇంక్యు బేషన్ సెంటర్ మాదిరిగా టెస్టింగ్ ల్యాబ్ , ఎక్స్పోజర్ విజిట్ మాదిరిగా కూడా దోహదపడుతుందని ఈ కేంద్రాన్ని సందర్శించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ పరంగా నాబార్డు తదితర రుణాల కల్పన ద్వారా చిన్న తరహా యూనిట్లు రాయితీలతో స్థాపించు కొని సుస్థిర జీవనో పాదులు పొంద దానికి వీలుగా ఉంటుం దన్నారు, కేంద్ర క్వాయర్ బోర్డు ప్రామా ణికల ప్రకారం సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం చేపట్ట నున్నట్లు చెప్పారు. క్వా యర్ బోర్డు ద్వారా యంత్ర సామాగ్రిని సమకూర్చ నున్నట్లు వెల్లడించారు. డీటెయిల్ జనవరి మాసం నుండి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పను లు చేపట్టే దిశగా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలపై జిల్లాలో ఉన్న యూనిట్లపై సమీక్షిస్తూ కొబ్బరి కలప పర్యా వరణ అనుకూలమైనదనీ క్వాయరు నుండి బయో డిగ్రేడబుల్, కొబ్బరి పొట్టు నుండి సేకరించిన ఫైబర్ బలం మన్నికను కలిగి ఉంటుందన్నారు ,పొట్టుతో తయారుచేసిన చెక్క మన్నికైన ఈ ఉత్పత్తి సహజ కొబ్బరి ఫైబర్‌తో తయారు చేయబడిన కలప రహిత పదార్థం బ్యూరో ఆఫ్ ఇండి యన్ స్టాండర్డ్స్ ప్రకారం తయారు చేయబ డిందన్నారు.ప్రధానంగా అటవీ నిర్మూలన కారణం గా గ్లోబల్ వార్మింగ్ ఉత్పత్తులను అన్ని విధాల ప్రోత్సహిస్తే మరింత లాభదాయ కంగా ఉంటుందన్నారు కలపను ఎప్పటికీ పూర్తిగా భర్తీ చేయలేము కానీ ఉష్ణమం డల అడవులు కలప క్షీణతను పరిగణనలోకి తీసు కుంటే కొబ్బరి వంటి పునరుత్పాదక పదార్థాల ను ఉపయోగించడం పర్యా వరణ సమతు ల్యత ను కాపాడుతుంద న్నారు అధిక అగ్ని నిరోధక కలిగి ఉంటుందని,పెయింట్ పాలిష్ లామినేషన్ చేయవచ్చు, డ్రెస్సింగ్ టేబుల్స్, డెస్కులు రూపొందించవ చ్చునన్నారు, కొబ్బరి జియోటెక్స్టైల్స్ కాయిర్ జియోటెక్స్టైల్స్ భూమి ఉపరితలాన్ని రక్షిస్తాయనీ త్వరిత ప్రకృతి యొక్క అద్భుత మైన నిధి, పర్యావరణ అనుకూల మైనది మరియు పూర్తిగా జీవఅధోకరణం చెందగలది, కాయిర్ జియోటెక్స్టైల్స్ వివిధ వాలులలో నేల స్థిరీకరణకు రోడ్ల నిర్మాణాలలో లూజు సాయిల్ కిందికి జారిపో కుండా ఇవి దోహదపడతా యన్నారు వీటితో నిర్మిం చడం వల్ల రహదారులు నాణ్యత కనీసం నాలుగు సంవత్సరాలు పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఉద్యాన అధికారి వివి రమణ, ఏపీ ఐఐసీ జోనల్ ఆఫీసర్ రమణారెడ్డి, డీఎస్పీ జిఎం అరుణ, అంబటి సత్య మణికుమార్ రాణి శ్రీనివాస్ వర్మ పెద మల్లు నాగబాబు మట్టపర్తి జలంధర్ తదితరులు పాల్గొన్నారు ,


### గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పీ పర్యవేక్షణలో తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ అద్వర్యంలో ఆయన సూచనల మేరకు శక్తి టీమ్ అద్వర్యం లో తాళ్లపూడి మండలం పెద్దెవం జి.ఎస్.రావు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శక్తి యాప్, 112 ఏమర్జెన్సీ సేవలు, సైబర్ నేరా లు, ఫోక్సో చట్టం గురించి బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్ లు గురించి, సెల్ఫ్ డిఫెన్సె వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం లో శక్తి టీమ్ ఏ.ఎస్.ఐ గంగాధర్, మహిళ పోలీస్ పద్మావతి, వరలక్ష్మి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### నల్లల తమ్మయ్య చెరువు మరమత్తు పనులు చేపట్టాలని రైతులు ఆవేదన



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం లోగల నల్లల తమ్మయ్య చెరువు పల్లపు, మెరక, నీటి సరఫరా అయ్యే బోదులు శిధిలావస్థకు గురి అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 654 ఎకరాల వ్యవసాయ పంట పొలాలకు ఈ చెరువు ద్వారాసాగు నీరందేదని తెలిపారు.రాను రాను ఈ చెరువు పొర్లు, పల్లపు, మెరక కుంచాలు శిధిలం అవుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరమని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా రైతు మైరాల కనకారావు మాట్లాడుతూ పర్యవేక్షణ లోపంతో నల్లల తమ్మయ్య చెరువు ఆక్రమణలకు గురవుతుందని తెలిపారు. వర్షాకాలంలో పంటలు మునిగిపోవడం, నీటి ఎద్దడి సమయంలో చెరువులో నీళ్లు లేకపోవడం ఈ సమస్యల వల్లే జరుగుతున్నాయని ఆవేదన చెందారు.యర్రవరం నుండి పేరవరం గ్రామానికి రైతులు రాకపోకలు జరిపేందుకు ఈ చెరువు వద్ద చెక్ డాం కడితే రెండు గ్రామాలు రైతులకు వీలుగా ఉంటుందని సూచించారు.చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను తొలగించి మరమ్మతులు చేపట్టి రైతులకు నీరదించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగారైతులు కోరారు.

వాడపల్లి ఆలయం వద్ద ఆలయ నిర్మాత

# పినపోతు గజేంద్రుడు గారి విగ్రహం ఏర్పాటు చేస్తాం.

- నేటి యువతరానికి అగ్నికుల క్షత్రియ పెద్దల గొప్పదనం తెలియజేయాల్సిన అవసరం ఉంది.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - నేటి యువతరానికి అగ్నికుల క్షత్రియ పెద్దల గొప్పదనం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పినపోతు గజేంద్రుడు 17వ శతాబ్దంలో వాడపల్లి ఆలయాన్ని నిర్మిం చారని ఆయన నిర్మించిన ఈ ఆలయం ఈరో జు జగద్విఖ్యాతమైందని, గజేంద్రుడు కారణ జన్ముడని కొనియాడారు. రావులపాలెం శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో మంగళ వారం జరిగిన అగ్నికుల క్షత్రియ సమావేశం లో జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ తో కల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడి విగ్రహం ఏర్పాటు చేస్తామని అన్నారు. భక్తులందరికీ సెల్ఫీ పాయింట్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆయన చరిత్ర శాశ్వతంగా ఉండేలా చేస్తామన్నారు. ఒక వారం రోజుల్లో స్థలాన్ని ఏర్పాటు చేసి అగ్ని కుల క్షత్రియులు ఏదైతే కోరుకున్నారో ఆ విధంగా, వారు సంతృప్తి వ్యక్తం చేసే విధంగా విగ్రహం ఏర్పాటు జరుగుతుందన్నారు. కీ. శే పినపోతు గజేంద్రుడు నిర్మించిన ఆలయం తిరుమల తరువాత కోనసీమ తిరుమల వాడ పల్లి అభివృద్ధి చెందుతుందన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం అన్నారు. అగ్ని కుల క్షత్రియులు అంటే ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి బలమన్నారు. ప్రధాని మోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ పేద ప్రజలకు అండగా నిలుస్తుం దన్నారు. మత్స్యకార భృతి సాయాన్ని నూరు శాతం పెంచి రూ. 20వేలు అందించడం జరి గిందన్నారు. తుఫాను సాయంగా జిల్లాలో 28వేల మందికి 50కిలోల చొప్పున బియ్యం, ఆరు రకాల నిత్యావసర వస్తువులు, కూరగా యలు అందించడం జరిగిందన్నారు. గుజరా త్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్ పైప్ లైన్ వల్ల ఉప్పు నీరు వచ్చి మత్స్యకారులు వేట లేక ఉపాధి కోల్పోతున్నారని అంటే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావుతో కల్సి మీటింగ్ పెట్టి పరిహారం కోరడం జరిగిందన్నారు. బొబ్బర్లంక వరకూ ఉన్న మత్స్యకారులకు సైతం పరిహారం ఇవ్వా లని పోరాడుతున్నామని ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెచ్చి మిగిలినవారికి ఇచ్చే విధంగా కృషి చేస్తున్నామన్నారు. కాకినాడ విద్యా దాత మహాదాత మల్లాడి సత్యలింగం నాయకర్ గురించి, అంతర్వేది ఆలయాన్ని నిర్మించిన కొపనాతి కృష్ణమ్మ గురించి నేటి తరం తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలువూరి సతీష్ రాజు, కొప్పిశెట్టి ప్రసాద్, తోట స్వామి అగ్నికుల క్షత్రియ సంఘాల ప్రెసిడెంట్ లు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏడు నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ విజయవంతం

-కో ఆర్డినేటర్స్ విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయ వంతమైన అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అమలా పురం అసెంబ్లీ నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా మంగళవారం విలేక రుల సమావేశంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు రేపు బుధవారం జరగబోవు మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తు కోటి సంతకాల సేకరణ, 7 నియోజకవర్గాలు పూర్తిచేసుకొని జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో భట్నవిల్లీ విశ్వరూప్ ఇంటి వద్ద అప్పగించి మరియు సోమవారం నాడు సేకరించి ఉన్న సంతకాలను జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భట్నవిల్లీ విశ్వరూప్ ఇంటి వద్ద నుంచి విజయవాడ క్యాంప్ ఆఫీస్కు చేరుకొనే కార్యక్రమం ను విజయవంతం చేసి పెద్దయెత్తున కార్యకర్తలు, నాయకులు,అభిమానులు, పాల్గొ నాలని విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి పార్లిమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అమలాపురం నియోజక వర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ , చెల్లిబోయిన శ్రీనివాస్, సంసాని నాని, దంగేటి రాంబాబు , పందిరి శ్రీహరి ,ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

### మహిళల భద్రత ఆరోగ్యం ప్రసమానంతర సంరక్షణ కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-రౌతులపూడి

ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎం ఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్య భద్రత, సుఖ ప్రసవం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వైద్య బృందం ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు, హై రిస్క్ కేసుల గుర్తింపు, అవసరమైన వైద్య సలహాలు ఈ సందర్భంగా అందించారు.ఎమ్మెల్యే వరుపు ల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు, ఈ శిబిరానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అదనపు సౌకర్యంగా ఉచిత భోజన వసతి అందించేందుకు కత్తిపూడి గ్రామానికి చెందిన శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతమ్మ మహారాణి బహుదూర్ సత్రం వారు ముందుకు రావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ భోజన సౌకర్యాలు, ఆసుపత్రిలో చేసిన ఏర్పాట్లు, వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల భద్రత, ఆరోగ్యం, ప్రసవానంతర సంరక్షణ మా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరాలిచ్చే వాడపల్లి వెంకన్నకు పాలక మండలి నియామకం

**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నూతన పాలకమండలి నియామకం ప్రభుత్వం ప్రకటన.**

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - కొత్తపేట నియోజకవర్గం, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన, మరో తిరుమలగా దినదినాభివృద్ధి చెందుతున్న, స్వయంభుగా వెలసిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బా బు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యా ణ్, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలకమండలిని మంగ ళవారం అధికారికంగా ప్రకటించింది. మొత్తం 17 మంది సభ్యులతో కూడిన నూతన పాలక మండలిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది. కొత్త పాలకమండలిలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ముదునూరి వెంకటరాజు ని ప్రభుత్వం నియమించింది.



అలాగే డైరెక్టర్లుగా 1.చలుమూరి రాంబాబు, 2.గంగవరపు పద్మావతి, 3కాసా చాముండేశ్వరి, 4.కొల్లుబోయిన శ్రీనివాసరావు 5.పెం డెం కుమారి, 6.పెండ్యాల భవాని, 7.సలాది నాగేశ్వ రరావు, 8.సరెళ్ల సరిత, 9.ఏపుగంటి విజయ కుమారి, 10.చింతపల్లి సత్యనారాయణ, 11.త మ్మన సాయి ప్రసాద్, 12.యల్ల మిల్లి చంద్ర కుమారి, 13.కొం డపల్లి రామచంద్రరావు, 14.శి ష్టా సూర్య కుటుం బరావు, 15దాలిపర్తి శ్రీలక్ష్మి, 16.గోసాల అప్పల నరస ఈ నియామకాలను ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బండారు సత్యానంద రావు కొత్త పాలకమండలి సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలుపుతూ, స్వామివారి సేవలో ప్రతి సభ్యుడు కృతనిశ్చయంతో పనిచేసి, వాడపల్లి దేవస్థానం అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలని సూచించారు. దేవస్థానం సేవ కార్యక్రమాలు, సౌకర్యాల విస్తరణ, భక్తుల సంక్షేమంపై బోర్డు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. కోనసీమ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో దర్శించుకునే వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధికి కొత్త పాలకమండలి నియామకం మరింత తోడ్పడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.